సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 5 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 315

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం త్రయోదశి రా.1.37 వరకు, శ్రవణం రా.11.10 వరకు, వర్జ్యం తె.3.11 నుంచి 4.47 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.06 వరకు తిరిగి మ. 12.23 నుంచి 1.12 వరకు

## ప్రజలకు దసరా, దీపావళికి
# బంపర్ బొనాంజా

● జీఎస్టీ కౌన్సిల్ సంచలన నిర్ణయాలు ● జీఎస్టీ స్లాబ్స్‌ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి ● 22 నుంచి అమల్లోకి తీసుకురాబోతోంది కేంద్రం ● కొత్త శ్లాబులతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట ● వివరాలు మీడియాకు వివరించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

దసరా, దీపావళికి ముందు ప్రజలకు భారీ రిలీఫ్ ఉంటుందని ఎర్రకోట సాక్షిగా చెప్పిన ప్రధాని మాటలను నిజం చేస్తూ.. జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులు, సామాన్య-మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగేలా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకున్న జీఎస్టీ స్లాబ్స్ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి తీసుకొస్తూ జీఎస్టీ కౌన్సిల్ సంచలన నిర్ణయం తీసుకుంది



6 లో

## 8 ఏళ్ల తర్వాత జీఎస్టీపై
# కేంద్రం యూటర్న్



6 లో

కాంగ్రెస్ నేతలు చిదంబరం, జైరాం రమేష్ ఘాటు వ్యాఖ్యలు

## లాభాల్లో స్టాక్
# మార్కెట్‌లు



5 లో

● జీఎస్టీ సంస్కరణల ప్రకటనతో మార్కెట్లకు భారీ ఊపు ● ట్రేడింగ్ ఆరంభంలో 900 పాయింట్లకుపైగా ఎగబాకిన సెన్సెక్స్ ● ఆటో, ఆర్థిక రంగ షేర్లు లాభపడగా, ఐటీ షేర్లు నష్టం

## చెట్లు నరకడం వల్లే
# ఈ దుస్థితి



6 లో

వరదలపై కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు

ఈ ఏడాది ఉత్తర భారత్ అంతటా వరదలు బీభత్సం సృష్టించాయి. క్లౌడ్ బరస్టు జరగడం.. కొండచరియలు విరిగిపడడంతో ఆస్తి, ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది.



6 లో

## చావును
# జయిద్దాం

జిన్‌పింగ్-పుతిన్-కిమ్ మధ్య ఆసక్తికర ముచ్చట్లు

## జీఎస్టీ సంస్కరణలు
# చారిత్రాత్మకం

● వ్యాపార నిర్వహణ అందరికీ సులభతరం ● రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు ● నూతన జీఎస్టీ సంస్కరణలపై స్పందించిన విపక్షాలు ● ప్రజల జీవితాలను మెరుగుపరుస్తుందన్న ప్రధాని మోడీ

సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం దించుతూ జీఎస్టీ మండలి తీసుకున్న నిర్ణయంపై ప్రముఖులు స్పందిస్తున్నారు. ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అంటూ కొనియాడారు. ఈ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ సైతం దీనిని స్వాగతించింది.




6 లో

## ట్రంప్.. టారిఫ్ వార్ ముగించండి

క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని శశిథరూర్ ఆందోళన

6 లో

## అగ్రరాజ్యాన్ని భయపెడుతున్న చైనా సాల్ట్ టైఫూన్

80 దేశాల్లో 200 కంపెనీలే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తున్న వ్యవస్థ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



## ఘనంగా చైర్మన్ బర్త్‌డే వేడుకలు

సూర్య దినపత్రిక చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావు గారి జన్మదిన వేడుకలు సూర్య ప్రధాన కార్యాలయంలో జరిగాయి. గత 18 వసంతాలుగా దినపత్రికను విజయవంతంగా, వెనుక బడిన కులాలకు బాసటగా నిలచేలా నడిపిస్తున్న చైర్మన్‌గారిని డైరెక్టర్ రామచంద్రరావు, నెట్‌వర్క్ ఇన్‌చార్జి భాస్కర్, న్యూస్ ఎడిటర్ రామ్ గోపాల్, హెచ్.ఆర్ మేనేజర్ నాగభూషణం, ఆర్.ఎం శ్రీనివాస్, కూనిరెడ్డి శ్రీనివాస్, సీటీపీ ఇన్‌చార్జ్ యశోద కృష్ణ సబ్ ఎడిటర్లు ఆర్.వెంకట్రావు, అనిల్, సినీ జర్నలిస్టు పర్విన్ బాబీ, హర్షతో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియాచేసారు.

## చదువుకు పెద్ద పీట ఏది

● విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని ప్రకటించిన సీఎం రేవంత్ ఆ దిశగా చర్యలు ఏవి ● 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల పంపకాలు 6 వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండమే ● 14 బీసీ సంఘాలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి



3 లో

# నష్టపరిహారం అందిస్తాం

● వరద బాధితులను ఆదుకుంటాం ● ఈ ఏడాది వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ● వరదలకు దెబ్బతిన్న మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ● వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిన పోచారం ప్రాజెక్టు ● శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం ● కామారెడ్డిలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ● సీఎం వెంట జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి, షబ్బీర్ అలీ

వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ఉద్ఘాటించారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ ఉన్నారు.




2 లో

## అంతా ఇంతే!




ఈ మూడు రోజులు ఈ ట్రిప్పు! తర్వాత దసరా సెలవులకు ఆ ట్రిప్

## ఆర్థిక సహాయం
# అందించండి

● ప్రోగ్రామ్ గురించి కేంద్రమంత్రికి వివరించిన మంత్రులు ● కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి ఉత్తమ్ వినతి

తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ , దాని అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే ఎఫ్ఆర్‌బీఎం నిధుల విషయంలో మినహాయింపు కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ గురించి కేంద్రమంత్రికి వివరించారు.



2 లో

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని
# నిలబెట్టుకున్నాం

● గ్రామ స్థాయి వరకు రెవెన్యూ సేవలు ● ఐదువేల మంది జీపీవోల నియామకం ● ఈనెల 5న నియామక పత్రాలు అందజేయనున్న ముఖ్యమంత్రి ● రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల జీపీవో నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



2 లో

## కనిపించని
# దేవుడు వైద్యుడు

● గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారు ● ఆ పరిస్థితి మార్చేందుకే ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి ● రూ.186 కోట్లతో నిర్మించిన సంగారెడ్డి మెడికల్ కళాశాల, హాస్టల్ భవనాలు ప్రారంభించిన మంత్రి ● రూ.23.75 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ వార్డ్ ప్రారంభించిన మంత్రి



2 లో



"బలోపేతంతోనే స్వాతంత్ర్యం సాధ్యం."
- ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి



"కవిత్వమే సాంస్కృతిక పరిపక్వతకు సాక్ష్యం."
-తిరుపతి వెంకట కవులు



"మహిళలు కూడా దేశ నిర్మాణంలో సమాన భాగస్వాములు."
-జహానారా బేగమ్



# పంట నష్టపరిహారం అందిస్తాం

● వరద బాధితులను ఆదుకుంటాం ● ఈ ఏడాది వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద
● వరదలకు దెబ్బతిన్న మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ● వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడిన పోచారం ప్రాజెక్టు
● తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం ● ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం
● శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం ● పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం ● కామారెడ్డిలో పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
● సీఎం వెంట జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, మంత్రి పొంగులేటి, షబ్బీర్ అలీ






తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద ఈ ఏడాది వచ్చిందని.. తమ ప్రభుత్వం బాధితులను కచ్చితంగా ఆదుకుంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా కల్పించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ బాధితులకు అండగా నిలిచి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చూశారని చెప్పుకొచ్చారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నాయకులని తెలిపారు. బాధితులకు అండగా ఉండి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదుకున్నారని ఉద్ఘాటించారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట జిల్లా ఇంచార్జ్ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క, షబ్బీర్ అలీ ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి భారీ వర్షాలతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. బురుగిద్ద వద్ద ఇసుక మేటలు వేసిన పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో తమకు జరిగిన నష్టాన్ని రైతులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 'వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించడానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలి. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 'వరదలతో పేదలు, రైతులు, విద్యార్థులు నష్టపోయారు. విద్యార్థులందరికీ వెంటనే పుస్తకాలు అందజేయాలని ఆదేశించాం. వరదల్లో నష్టపోయిన బీడీ, ఇతర పరిశ్రమ కార్మికులను ఆదుకుంటాం. కొడంగల్ ఎలాగో.. నాకు కామారెడ్డి కూడా అలాగే. అధికారుల అప్రమత్తతతో ప్రాణనష్టం జరగలేదు. సహాయక చర్యల్లో నేతలు, అధికారులు పాల్గొన్నారు. శాఖలను సమన్వయం చేసుకుంటూ సహాయకచర్యలు. ముంపు ప్రాంత ప్రజలను కలుసుకునేందుకే వచ్చాం. శాశ్వత పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.




## ఘనంగా చైర్మన్ బర్త్‌డే వేడుకలు

హైదరాబాద్ః సూర్య దినపత్రిక చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావు గారి జన్మదిన వేడుకలు సూర్య ప్రధాన కార్యాలయంలో జరిగాయి. గత 18 వసంతాలుగా దినపత్రికను విజయవంతంగా, వెనుక బడిన కులాలకు బాసటగా నిలచేలా నడిపిస్తున్న చైర్మన్‌గారిని డైరెక్టర్ రామచంద్రరావు, నెట్ వర్క్ ఇన్‌చార్జి భాస్కర్, న్యూస్ ఎడిటర్ రామ్ గోపాల్, హెచ్ ఆర్ మేనేజర్ నాగభూషణం, ఆర్ ఎం శ్రీనివాస్, కునిరెడ్డి శ్రీనివాస్, న్యూస్ సబ్ ఎడిటర్లు ఆర్. వెంకట్రావు, కోరేష్, రవి, అనిల్, సినీ జర్నలిస్టు పర్విన్ బాబీ, హర్షతో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు అందచేసారు.



# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు ఆర్థిక సహాయం అందించండి

● కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ వినతి
● ప్రోగ్రామ్ గురించి కేంద్రమంత్రికి వివరించిన మంత్రులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ , దాని అనుబంధ పెట్టుబడులకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందజేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అలాగే ఎఫ్ఆర్‌బీఎం నిధుల విషయంలో మినహాయింపు కోరారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రామ్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి. .తెలంగాణ రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ అని ఈ ప్రోగ్రాంను పరిశీలించి.. మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. తెలంగాణ జనాభాలో ఎక్కువ మంది సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన సమూహాలకు చెందినవారున్నారు.

ఎస్ఈఈపీఈసీ డేటా ప్రకారం.. 56.33 శాతం మంది వెనుకబడిన తరగతుల నుంచి, 17.43 శాతం మంది షెడ్యూల్డ్ కులాల నుంచి, 10.45 శాతం మంది షెడ్యూల్డ్ తెగల నుంచి ఉన్నారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో తెలంగాణ ఒకటయినప్పటికీ విద్యా, పోషకాహార రంగాలలో ఫలితాలు తక్కువగా ఉన్నాయని ఈ అసమానతలు తరతరాలుగా పేదరికాన్ని రూపుమాపనివ్వడంలేదని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. . చాలా ఏళ్లుగా ప్రభుత్వాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద సంఖ్యలో రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశాయి. కానీ ఈ సంస్థలు చాలా వరకు అద్దె ప్రాంగణాల్లో లేదా చిన్న భవనాల్లో నడుస్తున్నాయి. సమగ్ర మౌలిక సదుపాయాలు, విద్యా వనరులు లేకుండా పనిచేస్తున్నాయని భట్టి కేంద్రమంత్రికి తెలియజేశారు. ఈ అంతరాలను పరిష్కరించడానికే.. తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని రూపొందించింది. దీంట్లో భాగంగా 105 అత్యాధునిక, సాంకేతికత-ఆధారిత రెసిడెన్షియల్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో స్కూల్‌లో 5నుంచి12 తరగతుల వరకు దాదాపు 2,560 మంది విద్యార్థులకు సేవలు అందించనున్నారు. ఈ పాఠశాలలు 2.7 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. అదే సమయంలో దాదాపు 5,250 పొరుగు ప్రభుత్వ పాఠశాలలకు మద్దతు ఇచ్చే కేంద్రాలుగా పనిచేస్తాయి. తద్వారా దాదాపు 4 లక్షల మంది విద్యార్థులకు పరోక్ష ప్రయోజనాలను అందిస్తాయని.. భట్టి విక్రమార్క వివరించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మోడల్ కేవలం కొత్త భవనాల గురించి కాదు.. ఇది బహుళ విభాగ అభ్యాసం, ఏఐ - ఆధారిత తరగతి గదులు, ప్రయోగశాలలు, బలమైన పోషకాహార సేవలు, క్రీడలు, కళలు, సురక్షితమైన సౌకర్యాలను అందివ్వనుంది. ప్రతి క్యాంపస్ సిబ్బంది నివాసాలు, ఆరోగ్య యూనిట్లు, కౌన్సెలింగ్ సేవలు, సౌర విద్యుత్తు, వాటర్ రీసైక్లింగ్, వ్యర్థాల నిర్వహణ వంటి వ్యవస్థలు ఈ స్కూళ్లలో ఉంటాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణలోని పేద పిల్లల కోసం ప్రపంచ స్థాయి అభ్యాస వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తుంది. భారతదేశ సమగ్ర, సమాన విద్యకు అనుగుణంగా ఉంటుందని.. కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌కు భట్టి విక్రమార్క వివరించారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం అంచనా వేసిన ఆర్థిక వ్యయం రూ.30,000 కోట్లు. ఇందులో 105 క్యాంపస్‌ల నిర్మాణానికి రూ.21,000 కోట్లు, విద్యా రంగంలో అనుబంధ పెట్టుబడులకు రూ.9,000 కోట్లు అంచనా వేశాం. ఈ అనుబంధ పెట్టుబడులలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక, వృత్తి విద్యా సంస్థలను బలోపేతం చేయడం, తెలంగాణ విద్యా వ్యవస్థను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడానికి డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటి అంశాలు ఉన్నాయని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈ వనరులను సమీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం, అనుబంధ పెట్టుబడుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రయోజన కార్పొరేషన్ ద్వారా రుణాలు సేకరించాలని ప్రతిపాదిస్తోంది. ఈ రుణాలను రాష్ట్ర ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయించాలని.. భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ఇది సాధారణ ఖర్చు వినియోగం కంటే.. మానవవనరుల అభివృద్ధిలో దీర్ఘకాలిక మూలధన పెట్టుబడి అని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ మినహాయింపు వెనుకబడిన వర్గాలకు నాణ్యత విద్య, పోషకాహారం అందించడానికి సహాయపడుతోందని భావిస్తున్నాం. ఈ పెట్టుబడి పెట్టడం వలన ప్రారంభ వ్యయం కంటే.. అనేక రెట్లు ఎక్కువ సామాజిక, ఆర్థిక రాబడి లభిస్తుందన్నారు. పిల్లలు, యువతను అభ్యాసం, నైపుణ్యాలు, ఆరోగ్యంలో బలమైన పునాదులతో సన్నద్ధం చేయడం ద్వారా.. సామాజికంగా సమగ్రమైన పౌరుల తరాన్ని సృష్టిస్తుంది. ఇది భారతదేశ జనాభా డివిడెండ్‌కు నేరుగా దోహదపడుతుందన్నారు.



ఈ కార్యక్రమం పిల్లలు, యువతలో ఇప్పటివరకు చేసిన అతిపెద్ద పెట్టుబడిగా తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రం మద్దతుతో ఈ పాఠశాలలు జాతీయ నమూనాగా మారుతాయని గట్టిగా విశ్వసిస్తున్నాము. ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయింపును ఇస్తే.. నిధుల సమీకరణకు మార్గం సగమం అవుతుంది. అలాగే కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా అందించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం.. తెలంగాణ దీర్ఘకాలిక అభివృద్ధి కోసం ఈ అంశాలను పరిశీలించి.. సానుకూల నిర్ణయం తీసుకోవాలని.. కేంద్రమంత్రి నిర్మాలా సీతారామన్‌ను కోరారు. అంతేకాకుండా రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా గత ప్రభుత్వం అధిక వడ్డీతో తీసుకున్న రుణాల పరిమితిని సడలించాలని లోన్ రిస్ట్రక్చరింగ్ చేయాలని,రాష్ట్రంలో విస్తరంగా పామాయిల్ సాగు ఎక్కువగా ఉన్నందునని పామ్ ఆయిల్ పై విధించే సుంకం తగ్గించడం వలన రైతులు నష్టపోతున్నారని సుంకాన్ని పెంచాలని మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

### నిమజ్జనానికి అమిత్ షా

# తొలిసారి కేంద్రమంత్రి రాక

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆహ్వానానికి సానుకూల స్పందన



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః దేశంలో గణేశ్ నిమజ్జనానికి మహారాష్ట్ర రాజధాని ముంబయికి ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆ తర్వాత ఇస్పెషల్ అంతా హైదరాబాద్ మహానగరంలోనే. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే గణేశ్ నిమజ్జన వేళ.. హైదరాబాద్ కు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విచ్చేయనున్న వైనం ఆసక్తికరంగా మారింది. నిమజ్జనానికి అమిత్ షా రానున్నట్లుగా వార్తలు వచ్చినప్పటికి పక్కా షెడ్యూల్ మాత్రం వెలువడలేదు. తాజాగా ఆయన షెడ్యూల్ బయటకు వచ్చింది. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నిర్వహించే కార్యక్రమానికి హాజరయ్యే ఆయన.. అక్కడకు వచ్చే ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని చెబుతున్నారు. నిజానికి హైదరాబాద్ లో నిర్వహించే గణేష్ నిమజ్జనానికి ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రముఖులు హాజరు కావటం మామూలే. అయితే.. ఈ ఏడాది కేంద్ర హెూంమంత్రే ఈ కార్యక్రమానికి హాజరు కావటం ఆసక్తికరంగా మారింది. బీజేపీ అధినాయకత్వం తెలంగాణ విషయంలో ఎంత ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది తాజా పరిణామం స్పష్టం చేస్తుందని చెబుతున్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన ఆయన.. హైదరాబాద్ వస్తున్నారు. తాజాగా అధికారికంగా కన్ఫర్మేషన్ ఇచ్చారు. ఈ నెల ఆరున (శనివారం) ఆయన హైదరాబాద్ రానున్నారు. శనివారం మధ్యాహ్నం వేళకు ఆయన హైదరాబాద్ కు రానున్నారు. మధ్యాహ్నం 1.10 గంటల వేళలో బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకునే అమిత్ షా.. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 4 గంటల వరకు ఐటీసీ కాకతీయ హెూటల్లో బస చేయనున్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 2-3 గంటల మధ్యలో రాష్ట్ర బీజేపీ నేతలతో షా ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అదే సమయంలో ఐటీసీ కాకతీయ హెూటల్ నుంచే ఎస్ఎస్ బీ బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ ను వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 3-4 గంటల ప్రాంతంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఫోటో ఎగ్జిబిషన్ ను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం సాయంత్రం 4.10 గంటల నుంచి 4.55 గంటల మధ్య కాలంలో మొజంజాహీ మార్కెట్ వద్ద గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తారని చెబుతున్నారు. అనంతరం 5.05 గంటల వేళలో బేగంపేట ఎయిర్ పోర్టుకు వెళ్లి అక్కడి నుంచి ఢిల్లీకి తిరుగుప్రయాణమవుతారు.



# కనిపించని దేవుడు వైద్యుడు

● గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారు ● ఆ పరిస్థితి మార్చేందుకే ప్రభుత్వ ఆసుపత్రులు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి ● రూ.186 కోట్లతో నిర్మించిన సంగారెడ్డి మెడికల్ కళాశాల, హాస్టల్ భవనాల ప్రారంభించిన మంత్రి ● రూ.23.75 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ వార్డ్ ప్రారంభించిన మంత్రి ● రూ.273.4 కోట్లతో 500 పడకల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన ● రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....కనిపించే దేవుడే వైద్యుడు అని మన పురాణ ఇతిహాసాలు చెబుతున్నాయని (వైద్యో నారాయణో హరి) రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ . 23. 75 కోట్లతో 50 బెడ్ల క్రిటికల్ కేర్ బ్లాక్ ను , రూ . 186 కోట్లతో మెడికల్ కాలేజీ , హాస్టల్స్ లను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. రూ . 273.4 కోట్ల వ్యయం తో నిర్మించనున్న 500 పడకల సామర్థ్యం గల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం , సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో కళాశాల ఆడిటోరియం లో ముఖాముఖీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు - వైద్య వృత్తికి ఎంతో పవిత్ర మైన వృత్తిగా ప్రజలు భావిస్తారని వైద్యుడిని దేవునితో సమానంగా చూస్తారని మంత్రి అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో గతంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అప్పుల పాలు అయ్యేవారని అలాంటి పరిస్థితిని మార్చేందుకు కోసం ప్రభుత్వ వైద్యశాలలను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో నాణ్యమైన వైద్య విద్యను విద్యార్థులకు అందజేయడం కోసం ప్రభుత్వం ఎన్ని కోట్లయినా ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని మంత్రి అన్నారు. సంగారెడ్డి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రభుత్వం అదునాతన వసతులతో కూడిన 50 పడకల క్రిటికల్ కేర్ వార్డును ప్రారంభించింది అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజల్లో గుర్తింపు పొందాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. జిల్లా నుండి ఒక్క రోగి కూడా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు వెళ్లకుండా స్థానికంగానే చికిత్స అందించేలా రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు సంగారెడ్డి వైద్య కళాశాల, ఆసుపత్రులలో అందేలా అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సిఎస్ఆర్ నిధులకు మౌలిక వసతుల మెరుగు కోసం ప్రత్యేక చర్య చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని వైద్య విద్యార్థులు మంచి నైపుణ్యం గల వైద్యులుగా రూపొంది ప్రజలకు సేవలు అందించాలని మంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగామెడికల్ కాలేజీ విద్యార్థుల ఉద్దేశించి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ... యువ డాక్టర్లు అందరు రాజకీయాలకు రావాలని, రాజకీయాలను ప్రక్షాళన చేయాలని, విద్యావంతులు రాజకీయాలకు వస్తే దేశం మరింత పురోగతి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమము లో హెల్త్ సెక్రటరి డా . క్రిస్టినా , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్ , డా . సంజీవ రెడ్డి , మాణిక్ రావు , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ప్రకాష్ రావు, వైద్య కళాశాల అధికారులు, వైద్యశాఖాధికారులు , విద్యార్థులు, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

● గ్రామ స్థాయి వరకు రెవెన్యూ సేవలు
● ఐదువేల మంది జీపీవోల నియామకం
● ఈనెల 5న నియామక పత్రాలు అందజేయనున్న ముఖ్యమంత్రి
● రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల ( జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని ఇందులోభాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈనెల 5వ తేదీ సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రిగారు మాట్లాడుతూ జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన విఆర్వో, వి.ఆర్.ఎ లకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని తెలిపారు. వీరి రాకతో గ్రామస్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు. ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో విఆర్వో , విఆర్ఎ వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిపాలనాధికారులను నియమిస్తున్నామని ప్రకటించారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామని దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వేవిభాగాన్ని బలోపేతం చేస్తున్నామని గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చేనెల మొదటివారం నాటికి అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటిం చారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7వేల మందికి శిక్షణ ఇవ్వడం అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయ్యాయని లో 40 రోజుల పాటు నిర్వహి స్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తిచేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారం భించడం జరిగిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ఆకాశమే సరిహద్దుగా అన్ని రంగాలలో మహిళలు ఎదగాలి

● ఇది మహిళా పక్షపాత ప్రభుత్వం ● మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది
● ఈ ప్రక్రియలో మహిళలు అగ్రభాగాన ఉండాలి ● నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆకాశమే సరిహద్దుగా అన్ని రంగాలలో మహిళలు ఎదగాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ మోహిదిపట్నం లోని సెయింట్ ఆన్స్ కళాశాల ప్రాంగణంలో ఆయన ఇన్క్యూబేసిన్ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని,మహిళా సాధికారతకు ఈ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఆయన చెప్పారు. మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఏదగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్న మహిళలు వేసే ప్రతి అడుగులోనూ రాష్ట్ర ప్రభుత్వం చేయూత నందిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ పాఠశాలలు,కళాశాలల అధ్యక్షురాలు మదర్ అంతోనమ్మ,హైదరాబాద్ ప్రావిన్స్ పాఠశాల విద్యాసంస్థలకు చెందిన డాక్టర్ సిస్టర్ ఏ.విజయ రాణి, ఎన్.ఐ-యం.ఎస్.యం.ఇ డైరెక్టర్ డాక్టర్ విజయ ఏరండి, టి.హబ్ సి.ఇ. ఓ సీత పల్లచోల్ల,ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గడ్డం నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇన్క్యు బేసిన్ కేంద్రాలు ఆర్థిక వ్యవస్థలకు వెన్నుముఖగా నిలబడతాయాన్నారు.ఇలాంటి కార్యక్రమాలు విద్యారంగం పరిశ్రమలతో కలసి ఏర్పాటు చేస్తే ప్రపంచ స్థాయిలో వారికి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు.ఈ ప్రక్రియలో మహిళలు అగ్రభాగాన ఉండాలని ఆయన చెప్పారు. జనాభాలో సగభాగంలో ఉన్న మహిళలు భాగస్వామ్యం లేకపోతే ఎంతో సామర్థ్యాన్నీ కొల్పయిన వారమౌతామన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు సెయింట్ ఆన్స్ ప్రారంభించిన ఇన్క్యూబేసిన్ ఫౌండేషన్ మార్గదర్శనంగా మారనుందన్నారు. కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా హెల్త్ కేర్,విద్య,గ్రామీణాభివృద్ధి డిజిటల్ రంగాల అభివృద్ధిలకు దోహదపడుతుందన్నారు. అందుకు తెలంగాణా ప్రభుత్వం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తోందని ఆయన చెప్పారు. టి-హబ్,వి-హబ్ స్టార్టప్ లతో సరి సమానంగా సెయింట్ ఆన్స్ లో ప్రారంభం అయిన ఇన్క్యు బేసిన్ ఫౌండేషన్ మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించేందుకు పునాదిగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను,పెట్టుబడిదారులను పూర్వ విద్యార్థులు కలుపుకుని ఈ ఇన్క్యూబేసిన్ ఫౌండేషన్ ను సామాజిక పారిశ్రామిక వేత్తలకు పరిశోధన కేంద్రంగా రూపొందించాలని ఆయన చెప్పారు. సెయింట్ ఆన్స్ విద్యా సంస్థలతో తన అనుబంధం ఇప్పటిది కాదని తన విద్య మొదలు అయ్యిందే బి.హెచ్.ఇ. ఎల్ సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల నుండి అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఇక్కడ నేర్చుకున్న క్రమశిక్షణ, నైతిక విలువలు,నడవడిక ఇప్పటికీ మరచిపోలేదన్నారు. కోదాడ నియోజకవర్గ పరిధిలోని సెయింట్ ఆన్స్ పాఠశాల తో నా అనుబంధం విడదియలేనిదని ఆ బంధమే నేడు నన్ను ఇక్కడికి రప్పించిందన్నారు. నాజీవితంలో నేను పని చేస్తున్న వృత్తులు ఎన్ని మలుపులు తిరిగినా ఇక్కడ నేర్చుకున్న క్రమశిక్షణ, నైతిక విలువలు నా జీవితంలో భాగస్వామ్యం అయ్యాయన్నారు.నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరి అటునుండి పైలెట్ గా జీవితం మొదలు పెట్టిన తాను చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం యుద్ద విమానాలు నడపడం వరకు పనిచేసిన అనుభూతి, రాష్ట్రపతులు ఆర్.వెంకట్




రామన్,శంకర్ దయాల్ శర్మల వద్ద పని చేసిన అనుభవం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆ తరువాత కాలక్రమంలో రాజకీయాలలో అడుగిడిగి వరుసగా ఆరు సార్లు శాసనసభ్యుడిగా, ఒక మారు లోకసభ సభ్యడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుత తెలంగాణా రాష్ట్రంలోను మంత్రి గా పిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించానన్నారు. కళాశాలలో ఎన్.సి.సి కేడెట్ల పరేడ్ ను చూసిన ఆయన ఎన్.సి.సి బలోపేతానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామ న్నారు. భారతదేశానికి యువత తరగని ఆస్తి అని అట్టి యువత అత్యున్నతులుగా ఎదగక పోతే నిష్ప్రయోజనంగా మారుతుందన్నారు. అటువంటి యువతను అత్యున్న తులుగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రాజధానిలో మొట్ట మొదటిసారిగా వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు.తద్వారా ప్రపంచం కూడలిలో ఎక్కడ నిలుచున్న ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వచ్చేలా తీర్చిదిద్దుతామన్నారు. ప్రపంచంలోని నగరాలలో హైదరాబాద్ నగరం విశిష్టమైనదని అటువంటి హైదరాబాద్ ను గ్లోబల్ నగరంగా రూపాంతరం చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
5 సెప్టెంబరు 2025





ఎరిగి మాట్లాడు,
తెలియని విషయముల్ని
మాట్లాడవద్దు.
-దేవులపల్లి వేమన



సాంకేతిక విజ్ఞానం మన
దేశానికి నూతన దిశను
చూపుతుంది.
-జి. మాధవన్ నాయర్



స్వాతంత్ర్యం సాధించడానికి
సత్యం మరియు ధైర్యం
కావాలి
-గరిమెల్ల సత్యనారాయణ

# చదువుకు పెద్ద పీట ఏది

● విద్యతోటే అభివృద్ధి సాధ్యం అని ప్రకటించిన సీఎం రేవంత్ ఆ దిశగా చర్యలు ఏవి ● 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల పంపకాలు 6వేల కోట్లు ఇవ్వకపోతే రాష్ట్రం అగ్నిగుండమే ● 14 బి.సి సంఘాలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే వారం రోజుల్లో చెల్లించకపోతే రాష్ట్రం అగ్నిగుండమేనని బీసీ సంఘాలు హెచ్చరించాయి. మంత్రులను, ఎమ్మెల్యేలను గెరావ్ చేస్తామని హెచ్చరిం చారు. ముఖ్యమంత్రికి 14 బీసీ సంఘాలు లేఖ రాస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య ప్రసంగిస్తూ- ఏంటో ముఖ్యమైన స్కాలర్ షిప్ , ఫీజు బకాయిలు, స్కీమును ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ స్కీము పెట్టిన తర్వాత గ్రామాల్లో వ్యవసాయ కూలీల పిల్లలు, మెడిసన్, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీలు చదువుతున్నారు, సమాజంలో గుణాత్మకమైన మార్పు ప్రారంభమైంది చైల్డ్ లేబర్, అరికట్టబడింది, ప్రతి ఒక్కరు ఉన్నత విద్యా చదువుకుంటున్నారు ఈ గుణాత్మకమైన మార్పును ఆహ్వానించేది పోయి చదువు కోకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. విద్య రాజ్యాంగబద్ధమైన హక్కులకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ స్కీమును ప్రభుత్వం ఉద్దేశాపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. అనేక స్కీములకు లక్షల కోట్ల అప్పు తెస్తున్న ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకంకు ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. పైగా ఈ పథకం కు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ 20 నెలల కాలంలో 20 రూపాయలు కూడా విడుదల చేయలేదని అన్నారు. ఈ పథకం అమలుకు ఏటా నాలుగు శాఖల ద్వారా బడ్జెట్లో 5000 కోట్ల బడ్జెట్ కేటాయించి కూడా ఒక్క రూపాయి విడుదల చేయకుండా ల్యాప్స్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ పథకం కింద వేల కోట్లు కేటాయిస్తుంది. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు కేటాయిస్తే వీటిని ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు దఫాలుగా 1500 కోట్లు విడుదల చేశారు. కానీ మన రాష్ట్రంలో ఫీజులు, స్కాలర్షిప్లు, విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. ఈ స్కీమును సక్రమంగా అమలు చేయకపోవడం వలన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టి వేయబడుతుంది. ఒకవైపు ఫీజు బకాయిలు చెల్లించకుండా ఇంకొక వైపు ఫీజుల స్కీములు ఎత్తివేయడానికి "ట్రస్ట్ బ్యాంకు" ఏర్పాటు చేసి దాని ద్వారా ఫీజులు చెల్లిస్తామని కొత్త నాటకం కు తెర లేపారని ఈ ప్రతిపాదన ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేది లేదని దీనిని గట్టిగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక శాఖ కమిషన్ల శాఖామారిందని 10% 15% కమిషన్లు తీసుకొని కాంట్రాక్టర్ల బిల్లును చెల్లిస్తుందని కానీ 14 లక్షల మంది పేద పిల్లల బిల్లులు చెల్లించడం లేదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు అవినీతిని వ్యతిరేకిందాలని పిలుపునిచ్చారు. కాలేజీ హాస్టల్లో గురుకుల పాటశాలలో సీట్లు రాక చాల మంది విద్యార్థులు చదువు మనుకుంటున్నారు ఈ అదనంగా హాస్టలు మంజూరు చేయాలనీ కోరారు. బీసీ విద్యార్థులు ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్య కోర్సులు చదువుతుంటే రేవంత్ ప్రభుత్వం ఓర్వలేకపోతుందని విమర్శించారు ఈ పథకాన్ని ఎత్తు వెయ్యాలనే కుట్రలో భాగంగా నీరుగారిస్తుందని విమర్శించారు పైగా బీసీల ను జపం చేస్తూ బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అలాగే ప్రస్తుతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ గురుకుల పాఠశాలలో సీట్లు లభించక తెలుగు సంక్షేమ భవన్ చుట్టూ రోజుల తరబడి ప్రజలు తిరుగుతున్నారు సంబంధిత అధికారులు పట్టించుకో లేకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. వసతి సౌకర్యం ఉన్నచోట అదనపు సెక్షన్లు ప్రారంభించాలని అలాగే ప్రతి క్లాసులో 20% సీట్లు అదనంగా పెంచాలని కోరారు. ఇక బీసీ కాలేజీ హాస్టల్ లో సీట్లు దొరకగా విద్యార్థులు రైల్వేస్టేషన్లో, బస్టాండ్లలో, స్నానాలు చేస్తూ రాత్రి పడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందుకుగాను కొత్తగా 100 బీసీ కాలేజీ హాస్టల్లు మంజూరు చేయాలని ప్రస్తుతం ఉన్న 20% సీట్లు పెంచాలని కోరారు, ఈ సమావేశంలో లాల్ కృష్ణ, నీల వెంకటేష్, రాజేందర్, రాజ్ కుమార్, మోడీ రాందేవ్, రేగుల మధుసూదన్ రావు, లింగయ్య యాదవ్, నిఖిల్ పటేల్, కౌశిక్ పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అన్యాయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ విద్యార్థులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రోజులు మారినా బీసీల రాతలు మారడం లేదన్నారు. కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా బీజేపీ ప్రభుత్వం ఉన్నా బీసీ విద్యార్థులు నష్టపోతున్నారు.
కంచే చేను మేసే విధంగా పాలకుల ప్రవర్తన ఉంది . జాతీయ న్యాయ కళాశాలల్లో బీసీ విద్యార్థులకు రిజర్వేషన్ అమలు కావడం లేదు.
ప్రతిష్టాత్మక న్యాయ విశ్వవిద్యాలయం నల్సార్ లో కూడా బీసీ లకు రిజర్వేషన్లు అమలు కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నల్సార్ నడుస్తోంది.
జస్టిస్ సుదర్శన్ రెడ్డి సహా అనేక మంది ఉద్దండులు నల్సార్ బోర్డు లో ఉన్నా బీసీ రిజర్వేషన్ అమలు కావడం లేదు అని దాసోజు శ్రవణ్ అన్నారు.

## సింగరేణి గనులకు జాతీయ స్థాయి అవార్డులు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పర్యావరణ హిత చర్యలు, సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 4 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. గురువారం ముంబయిలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఈ అవార్డులను అందుకున్నారు. ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో రామగుండం-3 ఏరియాకి చెందిన ఆర్ జి ఓ సి-1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాకి చెందిన జే కే-5 ఓసి, భూగర్భగనుల్లో శ్రీరాంపూర్ ఏరియాకి చెందిన ఆర్కే-6 గని , ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ను ఇస్తూ అత్యుత్తమ స్టార్ రేటు సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను అందిస్తూ ఉంటారు. ఈ ప్రక్రియను స్టార్ రేటింగ్ అంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, అక్కడ గల సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోనికి తీసుకుని మార్కులను కేటాయించడం జరుగుతుంది.
జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుండి వచ్చిన పరిశీలక బృందం వారు ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతారు. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటిస్తూ గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలియజేశారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-20, ఎస్ఎల్‌పి జోన్:GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.24/EE/CIR-20/SLPZ/GHMC/1-5/2025-26, తేది: 04-09-2025
**పని వర్గీకరణ:** సివిల్ వర్క్స్ మరియు ఇతర పనులు. **అంచనా వ్యయం రూ. లక్షలలో: 141.90 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 09-09-2025 మ॥ 3.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 19-09-2025 మ॥ 3.00 గం॥లకు. **అధికారి పేరు మరియు చిరునామా:** EE, సర్కిల్ - 20, ఎస్-ఎల్‌పి జోన్, GHMC, సెల్: 9000115410.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-20, GHMC
DIPR.RO.No.7647-PP/CL/Advt/1/2025-26 , Dt: 04-09-2025

**తెలంగాణ ప్రభుత్వం**
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 7/TS/TO/EE/R&B/SPL/2025-26/ తేది: 03.09.2025,
ఖమ్మం జిల్లాలోని 11 రోడ్డు పనులకు 'ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్' కింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) డివిజన్ సత్తుపల్లి ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి.
టెండర్ షెడ్యూల్‌లను ఈ-మార్కెట్ ప్లేస్ అనగా www.Tender.telangana.gov. in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 09-09-2025 ముందు మ॥ 2.30 గంటల వరకు ఉంటుంది. మరిన్ని వివరాలను 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ www.tender.telangana.gov.in లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి) డివిజన్, సత్తుపల్లి
DIPR.RO.No.7635-PP/CL/Advt/1/2025-26 , Dt: 04-09-2025

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సర్కిల్-17, KZ, GHMC, ఖైరతాబాద్, హైదరాబాద్
కొటేషన్‌లు ఆహ్వానిస్తూ ప్రకటన
NIQ నెం.05/EE/CIR-17/KZ/GHMC/2025-26, తేది: 04-09-2025
**పని పేరు:** 1) ఇంటర్‌లాకింగ్ ప్లాస్టిక్ పేవర్ బ్లాక్‌ల సరఫరా కోసం కోట్‌లు ఆహ్వానించబడ్డాయి a) మెటీరియల్ కంపోజిషన్- ..65% పోస్ట్-కన్స్యూమర్ రీసైకిల్ ప్లాస్టిక్, ఫ్లై యాష్, కాల్షియం ఆధారిత సంకలనాలు, b) కొలతలు (ప్రామాణిక యూనిట్)-పొడవు: 200 mm, వెడల్పు: 100 mm, మందం: 60 mm (80 mm వరకు అనుకూలీకరించదగినది), c) కొలతలు - 10.7 x 5.3 x 2.2 అంగుళాలు (LxWxH), d) తన్యత విభజన బలం - 3.85 MPa (మెగా పాస్కల్), e) బరువు - సుమారుగా. బ్లాక్‌కు 1.8 కిలోలు, f) స్థిరత్వం - 100% పునర్వినియోగపరచదగినది, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు 2016 (సవరించబడిన 2021) కు అనుగుణంగా ఉంటుంది.
2) స్మార్ట్ సోలార్ 3KW ట్రీ LED లైటింగ్ సరఫరా & ఫిక్సింగ్ a) అలంకార 20W LED లైటింగ్ స్ట్రిప్స్, b) సులభంగా రవాణా మరియు సంస్థాపన కోసం అనుమతించే పోర్టబుల్ డిజైన్ మాడ్యులర్ నిర్మాణం, సి) మెటీరియల్: మెటల్ స్టీల్, మన్నిక కోసం ముందుగా గాల్వనైజ్ చేయబడింది, d) ఎత్తు: 5 మీటర్లు, వెడల్పు: 5 మీటర్లు, ఇ) సామర్థ్యం: చెట్టుకు 3000-3200 వాట్స్ వరకు, ఎఫ్) లక్షణాలు: CCTV, Wi-Fi మరియు ఇతర కార్యాచరణలను సమగ్రపరచడానికి ఎంపికలు. **బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ/ముగింపు తేది మరియు సమయం:** 05-09-2025 ఉ॥ 10.00 గం॥ల నుండి 08-09-2025 ఎ॥ 10,30 గం॥ల వరకు మాత్రమే. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 17, KZ, మరిన్ని వివరాల కోసం, దయచేసి దిగువ సంతకందారు కార్యాలయాన్ని సందర్శించండి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, K.Z, GHMC
DIPR.RO.No.7685-PP/CL/Advt/1/2025-26 , Dt: 04-09-2025

## సింగరేణి కార్మికులకు దసరా సెలవు అదనంగా ఇవ్వండి

**సీఎండిని కోరిన కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అక్టోబర్ 2 గాంధీ జయంతి , దసరా పండుగ ఒకే తేదీకి రావడం వలన సింగరేణి ఉద్యోగులకు ఒక పెయిడ్ హాలిడే నష్టం జరుగు తోందని, ఈ క్రమంలో సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మరొక అనుకూలమైన తేదీని ప్రత్యామ్నాయ సెలవుగా ప్రకటించాలని సింగరేణి యాజ మాన్యాన్ని తెలంగాణ ప్రభుత్వ కనీస వేతన సలహా మండలి చైర్మన్ , ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. ఈ మేరకు సింగరేణి భవన్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అనంతరం సీఎండీకి వినతిపత్రం అందజేశారు. ఉద్యో గుల సంక్షేమం, భావోద్వేగాలు, అలాగే పరిశ్రమలో అమలులో ఉన్న సాంప్రదా యాలను పరిగణనలోకి తీసుకుని సింగరేణి యాజమాన్యం ప్రత్యామ్నాయ సెలవుకు సానుకూల నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు జనక్ ప్రసాద్ పేర్కొన్నారు.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY AND IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES UNDER THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (" SEBI ICDR REGULATIONS"). NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION DIRECTLY OR INDIRECTLY OUTSIDE INDIA.

INITIAL PUBLIC OFFERING OF EQUITY SHARES ON THE MAIN BOARD OF THE BSE LIMITED (**"BSE"**) AND "NATIONAL STOCK EXCHANGE OF INDIA LIMITED (**"NSE"**, AND TOGETHER WITH BSE, THE **"STOCK EXCHANGES"**) IN COMPLIANCE WITH CHAPTER II OF THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (**"SEBI ICDR REGULATIONS"**).

**PUBLIC ANNOUNCEMENT**

Srikar® Seeds

(Please scan this QR Code to view the Draft Red Herring Prospectus)

**ELDORADO AGRITECH LIMITED**

**ELDORADO AGRITECH LIMITED**

Our Company was originally incorporated as "*Eldorado Agritech Private Limited*", a private limited company under the Companies Act, 1956 pursuant to a certificate of incorporation dated June 16, 2009, issued by the Assistant Registrar of Companies, Andhra Pradesh. Consequently, upon conversion from a private limited company to a public limited company pursuant to a Board resolution dated May 29, 2025 and a special resolution passed in the extraordinary general meeting of the Shareholders held on June 5, 2025 the name of our Company was changed to "*Eldorado Agritech Limited*", and a fresh certificate of incorporation dated June 23, 2025, was issued by the Registrar of Companies, Central Processing Centre. For further details in relation to the changes in the name and registered office of our Company, please see "*History and Certain Corporate Matters – Brief History of our Company*" on page 247 of the draft red herring prospectus dated September 3, 2025 ("**DRHP**").
**Registered and Corporate Office:** Shed-2, Plot No. A11 & A12/1, IDA Nacharam, Medchal, Hyderabad – 500076, Telangana, India
**Contact Person:** Syed Wasim, Company Secretary, Compliance Officer and Legal Head; **Tel:** +91 40 22222227
**E-mail:** ipo@eldoradoagritech.com; **Website:** www.eldoradoagritech.com; **Corporate Identity Number:** U01400TG2009PLC063998

**OUR PROMOTERS: DR. SRINIVASA RAO LINGA AND USHA RANI PAPINENI**

**INITIAL PUBLIC OFFERING OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 2 EACH ("EQUITY SHARES") OF ELDORADO AGRITECH LIMITED ("OUR COMPANY" OR THE "ISSUER") FOR CASH AT A PRICE OF ₹ [●] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹ [●] PER EQUITY SHARE) ("OFFER PRICE") AGGREGATING UP TO ₹ 10,000.00 MILLION (THE "OFFER"). THE OFFER COMPRISES OF A FRESH ISSUE OF UPTO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 2 EACH BY OUR COMPANY AGGREGATING UPTO ₹ 3,400.00 MILLION (THE "FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 2 EACH (THE "OFFERED SHARES") AGGREGATING UP TO ₹ 6,600.00 MILLION (THE "OFFER FOR SALE"), COMPRISING UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 2 EACH AGGREGATING UP TO ₹ 5,000.00 MILLION BY DR. SRINIVASA RAO LINGA AND [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 2 EACH AGGREGATING UP TO ₹ 1,600.00 MILLION BY USHA RANI PAPINENI (TOGETHER THE "PROMOTER SELLING SHAREHOLDERS"). THE OFFER SHALL CONSTITUTE [●] % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

**THE OFFER INCLUDES A RESERVATION OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹ 2 EACH, AGGREGATING UP TO ₹ [●] MILLION (CONSTITUTING UP TO [●]% OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL), FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES (AS DEFINED HEREINAFTER) ("EMPLOYEE RESERVATION PORTION"). SUCH PORTION SHALL NOT EXCEED 5% OF THE POST-OFFER EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.THE OFFER LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET OFFER". OUR COMPANY IN CONSULTATION WITH THE BRLMS, MAY OFFER A DISCOUNT OF ₹ [●] TO THE OFFER PRICE (EQUIVALENT OF ₹ [●] PER EQUITY SHARE) TO ELIGIBLE EMPLOYEES BIDDING IN THE EMPLOYEE RESERVATION PORTION ("EMPLOYEE DISCOUNT"). THE OFFER AND THE NET OFFER SHALL CONSTITUTE [●]% AND [●]%, RESPECTIVELY, OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY.**

**OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS, MAY CONSIDER ISSUE OF SPECIFIED SECURITIES, AS MAY BE PERMITTED UNDER THE APPLICABLE LAW, AGGREGATING UP TO ₹ 650.00 MILLION, AT ITS DISCRETION, PRIOR TO FILING OF THE RED HERRING PROSPECTUS WITH THE ROC ("PRE-IPO PLACEMENT"). THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, WILL BE AT A PRICE TO BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS. IF THE PRE-IPO PLACEMENT IS COMPLETED, THE AMOUNT RAISED PURSUANT TO THE PRE-IPO PLACEMENT WILL BE REDUCED FROM THE FRESH ISSUE, SUBJECT TO COMPLIANCE WITH RULE 19(2)(B) OF THE SECURITIES CONTRACTS (REGULATION) RULES, 1957, AS AMENDED. THE PRE-IPO PLACEMENT, IF UNDERTAKEN, SHALL NOT EXCEED 20% OF THE SIZE OF THE FRESH ISSUE. PRIOR TO THE COMPLETION OF THE OFFER, OUR COMPANY SHALL APPROPRIATELY INTIMATE THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT, PRIOR TO ALLOTMENT PURSUANT TO THE PRE-IPO PLACEMENT, THAT THERE IS NO GUARANTEE THAT OUR COMPANY MAY PROCEED WITH THE OFFER OR THE OFFER MAY BE SUCCESSFUL AND WILL RESULT INTO LISTING OF THE EQUITY SHARES ON THE STOCK EXCHANGES. FURTHER, RELEVANT DISCLOSURES IN RELATION TO SUCH INTIMATION TO THE SUBSCRIBERS TO THE PRE-IPO PLACEMENT (IF UNDERTAKEN) SHALL BE APPROPRIATELY MADE IN THE RELEVANT SECTIONS OF THE RHP AND PROSPECTUS.**

**THE FACE VALUE OF THE EQUITY SHARES IS ₹ 2 EACH AND THE OFFER PRICE IS [●] TIMES THE FACE VALUE OF THE EQUITY SHARES. THE PRICE BAND AND THE MINIMUM BID LOT SIZE WILL BE DECIDED BY OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS AND WILL BE ADVERTISED IN ALL EDITIONS OF THE [●], AN ENGLISH NATIONAL DAILY NEWSPAPER, ALL EDITIONS OF [●], A HINDI NATIONAL DAILY NEWSPAPER, AND [●] EDITIONS OF [●], A TELUGU REGIONAL DAILY NEWSPAPER (TELUGU BEING THE REGIONAL LANGUAGE OF HYDERABAD, TELANGANA WHERE OUR REGISTERED AND CORPORATE OFFICE IS LOCATED), EACH WITH WIDE CIRCULATION, AT LEAST 2 WORKING DAYS PRIOR TO THE BID/OFFER OPENING DATE AND SHALL BE MADE AVAILABLE TO THE STOCK EXCHANGES FOR THE PURPOSE OF UPLOADING ON THEIR RESPECTIVE WEBSITES, IN ACCORDANCE WITH THE SECURITIES AND EXCHANGE BOARD OF INDIA (ISSUE OF CAPITAL AND DISCLOSURE REQUIREMENTS) REGULATIONS, 2018, AS AMENDED (THE "SEBI ICDR REGULATIONS").**

In case of any revision in the Price Band, the Bid/ Offer Period shall be extended for at least three additional Working Days after such revision of the Price Band, subject to the total Bid/Offer Period not exceeding 10 Working Days. In cases of *force majeure*, banking strike or similar unforeseen circumstances, our Company, in consultation with the BRLMs, for reasons to be recorded in writing, extend the Bid / Offer Period for a minimum of one Working Day, subject to the Bid/ Offer Period not exceeding 10 Working Days. Any revision in the Price Band, and the revised Bid/ Offer Period, if applicable, shall be widely disseminated by notification to the Stock Exchanges by issuing a public notice/ press release and also by indicating the change on the respective websites of the BRLMs and at the terminals of the members of the Syndicate and by intimation to Designated Intermediaries and Sponsor Bank(s), as applicable.

The Offer is being made in terms of Rule 19(2)(b) of the Securities Contracts (Regulation) Rules, 1957, as amended (the "**SCRR**"), read with Regulation 31 of the SEBI ICDR Regulations. The Offer is being made in accordance with Regulation 6(1) of the SEBI ICDR Regulations, through the Book Building Process wherein not more than 50% of the Net Offer shall be available for allocation on a proportionate basis to Qualified Institutional Buyers ("**QIBs**") (such portion referred to as "**QIB Portion**"), provided that our Company in consultation with the BRLMs, may allocate up to 60% of the Net QIB Portion to Anchor Investors on a discretionary basis in accordance with the SEBI ICDR Regulations (the "**Anchor Investor Portion**"), out of which one-third shall be reserved for domestic Mutual Funds only, subject to valid Bids being received from domestic Mutual Funds at or above the price at which allocation is made to Anchor Investors ("**Anchor Investor Allocation Price**"), in accordance with the SEBI ICDR Regulations. In the event of under-subscription or non-allocation in the Anchor Investor Portion, the balance Equity Shares shall be added to the QIB Portion (excluding the Anchor Investor Portion) (the "**Net QIB Portion**"). Further, 5% of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to Mutual Funds only, and the remainder of the Net QIB Portion shall be available for allocation on a proportionate basis to all QIB Bidders (other than Anchor Investors), including Mutual Funds, subject to valid Bids being received at or above the Offer Price. However, if the aggregate demand from Mutual Funds is less than 5% of the Net QIB Portion, the balance Equity Shares available for allocation in the Mutual Fund Portion will be added to the remaining Net QIB Portion for proportionate allocation to all QIBs. Further, not less than 15% of the Net Offer shall be available for allocation on a proportionate basis to Non-Institutional Investors out of which (a) one-third of such portion shall be reserved for applicants with application size of more than ₹ 0.20 million and up to ₹ 1.00 million; and (b) two-third of such portion shall be reserved for applicants with application size of more than ₹ 1.00 million, provided that the unsubscribed portion in either of such sub-categories may be allocated to applicants in the other sub-category of Non-Institutional Investors and not less than 35% of the Net Offer shall be available for allocation to Retail Individual Investors in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received at or above the Offer Price. Further, not less than 35% of the Net Offer shall be available for allocation to Retail Individual Investors ("**Retail Portion**"), in accordance with the SEBI ICDR Regulations, subject to valid Bids being received from them at or above the Offer Price. Further, [●] Equity Shares of face value of ₹ 2 each aggregating up to ₹ [●] million will be available for allocation on a proportionate basis to Eligible Employees applying under the Employee Reservation Portion, subject to valid Bids being received from them at or above the Offer Price. All potential Bidders (except Anchor Investors) are required to mandatorily use the Application Supported by Blocked Amount ("**ASBA**") process providing details of their respective ASBA accounts, and UPI ID in case of UPI Bidders, if applicable, in which the corresponding Bid Amounts will be blocked by the SCSBs or by the Sponsor Bank(s) under the UPI Mechanism, as applicable, to the extent of the respective Bid Amounts. Anchor Investors are not permitted to participate in the Offer through the ASBA process. For further details, see '*Offer Procedure*' on page 421 of the DRHP.

This public announcement is being made in compliance with the provisions of Regulation 26(2) of the SEBI ICDR Regulations to inform the public that our Company is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares pursuant to the Issue and has filed the DRHP with the SEBI and the Stock Exchanges on September 3, 2025. Pursuant to Regulation 26(1) of the SEBI ICDR Regulations, the DRHP filed with SEBI has been made available to the public for comments, if any, for a period of at least 21 days from the date of publication of public announcement by hosting it on the website of the Company at www.eldoradoagritech.com, website of the SEBI at www.sebi.gov.in, websites of the Stock Exchanges i.e., BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively and the websites of the BRLMs, i.e., Anand Rathi Advisors Limited and Equirus Capital Private Limited at www.anandrathiib.com and www.equirus.com, respectively. Our Company hereby invites the public to give comments on the DRHP filed with SEBI and the Stock Exchanges with respect to disclosures made in the DRHP. The public is requested to send a copy of their comments to SEBI, the Company Secretary, Compliance Officer and Legal Head of our Company and/or the BRLMs at their respective addresses mentioned below in relation to the Issue. All comments must be received by SEBI and/or our Company and/or the Company Secretary, Compliance Officer and Legal Head of our Company and/or the BRLMs in relation to the Issue at their respective addresses mentioned below on or before 5.00 p.m. on the 21st day from the date of publication of this public announcement.

Investments in equity and equity-related securities involve a degree of risk and investors should not invest any funds in this Offer unless they can afford to take the risk of losing their entire investment. Investors are advised to read the risk factors carefully before taking an investment decision in this Offer. For taking an investment decision, investors must rely on their own examination of our Company and the Offer, including the risks involved. The Equity Shares offered in the Offer have not been recommended or approved by the Securities and Exchange Board of India ("SEBI"), nor does SEBI guarantee the accuracy or adequacy of the contents of the Draft Red Herring Prospectus. Specific attention of the investors is invited to "*Risk Factors*" on page 33 of the DRHP.

Any decision to invest in the Equity Shares described in the DRHP may only be taken after the Red Herring Prospectus (**"RHP"**) has been filed with the RoC and must be made solely on the basis of such RHP as there may be material changes in the RHP from the DRHP. The Equity Shares, when offered through the RHP, are proposed to be listed on the mainboard of BSE and NSE.

For details of the share capital and capital structure of our Company, the names of the signatories to the Memorandum of Association and the number of shares of our Company subscribed by them, please see the section "*Capital Structure*" on page 90 of the DRHP. The liability of members of our Company is limited by shares. For details of the main objects of our Company as contained in the Memorandum of Association, please see the section "*History and Certain Corporate Matters*" on page 247 of the DRHP.

| BOOK RUNNING LEAD MANAGERS | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|
| ANANDRATHI INVESTMENT BANKING | equirus | |
| **ANAND RATHI ADVISORS LIMITED**<br>11th Floor, Times Tower, Kamala City, Senapati Bapat Marg, Lower Parel, Mumbai - 400013<br>**Tel:** +91 22 4047 7120<br>**E-mail:** ipo.eldorado@rathi.com<br>**Investor Grievance e-mail:** grievance.ecm@rathi.com<br>**Website:** www.anandrathiib.com<br>**Contact person:** P. Balraj/Arpan Tandon<br>**SEBI Registration No.:** INM000010478 | **Equirus Capital Private Limited**<br>12th Floor, C Wing, Marathon Futurex, N.M. Joshi Marg, Lower Parel, Mumbai - 400013, Maharashtra, India<br>**Tel.:** +91 22 4332 0736<br>**E-mail:** eldorado.ipo@equirus.com<br>**Website:** www.equirus.com<br>**Investor grievance e-mail:** investorsgrievance@equirus.com<br>**Contact person:** Malay Shah<br>**SEBI Registration Number:** INM000011286 | **Bigshare Services Private Limited**<br>S6-2, 6th Floor, Pinnacle Business Park, Mahakali Caves Road, next to Ahura Centre, Andheri East, Mumbai - 400093. Maharashtra, India.<br>**Tel. No.:** +91 22 6263 8200<br>**Email:** ipo@bigshareonline.com<br>**Website:** www.bigshareonline.com<br>**Investor Grievance E-Mail:** investor@bigshareonline.com<br>**Contact Person:** Jibu John<br>**SEBI Registration No.:** INR000001385 |

**COMPANY SECRETARY, COMPLIANCE OFFICER AND LEGAL HEAD**

**Syed Wasim**, Company Secretary, Compliance Officer and Legal Head; **Tel:** +91 40 22222227, **E-mail:** ipo@eldoradoagritech.com; **Website:** www.eldoradoagritech.com

*All capitalised terms used herein and not specifically defined shall have the same meaning as ascribed to them in the DRHP.*

For **Eldorado Agritech Limited**
On behalf of the Board of Directors
Sd/-
**Syed Wasim**
Company Secretary, Compliance Officer and Legal Head

Place: Hyderabad
Date: September 04, 2025

**Eldorado Agritech Limited** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares and has filed the Draft Red Herring Prospectus dated September 3, 2025 with the Securities and Exchange Board of India (**"SEBI"**) on September 3, 2025. The Draft Red Herring Prospectus shall be available on the websites of the Company i.e. www.eldoradoagritech.com and SEBI, BSE and NSE at www.sebi.gov.in, www.bseindia.com and www.nseindia.com, respectively, and on the websites of the Book Running Lead Managers i.e. Anand Rathi Advisors Limited and Equirus Capital Private Limited at www.anandrathiib.com and www.equirus.com, respectively. Potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see the section titled *"Risk Factors"* on page 33 of the DRHP. Potential investors should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges, and should rely on the RHP, for making any investment decisions.

The Equity Shares offered in the Offer have not been and will not be registered under the U.S. Securities Act of 1933, as amended ("Securities Act") or any other applicable laws in the United States, and unless so registered, may not be offered or sold within the United States, except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the Securities Act and in accordance with any applicable U.S. state securities laws. Accordingly, the Equity Shares are being offered and sold outside the United States in 'offshore transactions' as defined in and in compliance with Regulation S under the Securities Act and the applicable laws of the jurisdiction where such offers and sales are made. The Equity Shares have not been and will not be registered, listed or otherwise qualified in any other jurisdiction outside India and may not be offered or sold, and Bids may not be made by persons in any such jurisdiction, except in compliance with the applicable laws of such jurisdiction.

Adfactors 423/25

## జి ఎస్ టి సంస్కరణలు-మధ్యతరగతికి బంపర్ ఆఫర్ !

భారతదేశ ఆర్థిక చరిత్రలో జీఎస్టీ ఒక ముఖ్యమైన మలుపు తిప్పిన సంస్కరణ. 2017 జూలై 1న అర్ధరాత్రి, పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సమక్షంలో దేశానికి పరిచయం చేసిన ఈ పన్ను విధానం, "ఒక దేశం %-% ఒక పన్ను %-% ఒక మార్కెట్" అనే లక్ష్యంతో ప్రారంభమైంది. దీని ఉద్దేశ్యం ప్రజలపై ఉన్న పలు పరోక్ష పన్నులను రద్దు చేసి, ఒకే విధమైన పన్ను నిర్మాణాన్ని అందించడం, వ్యాపారాలకు సౌలభ్యం కల్పించడం. అయితే, అమలులోకి వచ్చిన తర్వాత, ఐదు స్లాబులు, తర్వాత నాలుగు స్లాబులు, వివిధ రకాల రేట్లు, ఆన్లైన్ రిటర్న్ ఫైలింగ్ క్లిష్టతలు వంటి కారణాల వల్ల చిన్న వ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు కొంత అసంతృప్తికి గురయ్యారు.

ఈ నేపథ్యంలో 2025 సెప్టెంబర్ 3న, నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం చారిత్రాత్మకంగా నిలిచింది. ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకుని, ఇప్పటి వరకు ఉన్న 5%, 12%, 18%, 28% అనే నాలుగు స్లాబులను తగ్గించి కేవలం రెండు స్లాబులు %-% 5% మరియు 18% గా మాత్రమే ఉంచారు. అదనంగా, ప్రత్యేకమైన 40% పన్ను "సిన్ గూడ్స్" మరియు కొన్ని లగ్జరీ వస్తువులకు మాత్రమే వర్తించేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ కొత్త నిర్మాణం సెప్టెంబర్ 22 నుంచి అమలులోకి రానుంది.

ఈ మార్పు వల్ల సాధారణ ప్రజల చేతిలో మరింత డబ్బు మిగులుతుందని, అది మళ్లీ వినియోగంలోకి వచ్చి ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ మార్పు కారణంగా సుమారు ?48,000 కోట్ల రెవెన్యూ ప్రభావం ఉంటుందని కూడా లెక్కలు వెలువడ్డాయి. పేద మరియు మధ్య తరగతి ప్రజలకు ఇది ఒక పెద్ద ఊరట. రోజువారీ విని యోగ వస్తువులపై పన్ను తగ్గడంతో వాటి ధరలు తగ్గుతాయి. పాలు, వెన్న, నెయ్యి, పనీర్, చీజ్ వంటి పాల ఉత్పత్తులు 12% నుండి 5% లేదా పన్ను రహిత స్థాయికి చేరాయి. పాస్తా, బిస్కెట్లు, డ్రై ఫ్రూట్స్, చక్కెర, నూనెలు, ప్యాకేజ్డ్ స్నాక్స్ వంటి అనేక వస్తువులు కూడా తక్కువ పన్నులోకి వచ్చాయి. బ్రెడ్, పాలు, పనీర్ వంటి వస్తువులను మాత్రం పూర్తిగా పన్ను రహితంగా మినహాయింపు ఇచ్చారు.

వైద్య రంగంలో కూడా పెద్ద ఉపశమనం కల్పించబడింది. ప్రాణరక్షక ఔషధాలు, ముఖ్యంగా క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే 33 రకాల ఔషధాలు, ఆరోగ్య పరికరాలు వంటి థర్మామీటర్, గ్లూకోమీటర్లపై పన్ను 5%కి తగ్గించబడింది లేదా పూర్తిగా మినహాయించబడింది. వ్యక్తిగత జీవిత బీమా, ఆరోగ్య బీమా, కుటుంబ ఫ్లోటర్ పాలసీలపై పన్ను రద్దు చేయడం వల్ల బీమా తీసుకోవడం సులభమవుతుంది, దీని వల్ల దేశంలో బీమా కవరేజ్ పెరుగుతుంది. వ్యవసాయ రంగానికి కూడా పెద్ద ప్రోత్సాహం లభించింది. ఎరువులు, విత్తనాలు, పంట పోషకాలు, వ్యవసాయ పరికరాలపై పన్ను 12% నుండి 5%కి తగ్గించబడింది. దీని వల్ల రైతుల ఖర్చులు తగ్గి, ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది, తద్వారా వ్యవసాయ లాభాలు పెరుగుతాయి. విద్యా రంగంలోనూ వ్యాయామ పుస్తకాలు, నోట్బుక్స్, పెన్సిల్స్, రబ్బర్లు, క్రేయాన్లపై పన్ను 12% నుండి 5%కి తగ్గించడం వల్ల విద్య ఖర్చులు కొంత మేర తగ్గుతాయి.

ఇక వాహనాలు, గృహోపకరణాల విషయంలో కూడా పన్ను తగ్గింపు జరిగింది. టెలివిజన్లు, ఎయిర్ కండీషనర్లు, 350సీసీ కంటే తక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న మోటార్ బైకులు 28% నుండి 18% పన్ను స్లాబులోకి వచ్చాయి. చిన్న కార్లు – పెట్రోల్ వాహనాలు 1200సీసీ వరకు, డీజిల్ వాహనాలు 1500సీసీ వరకు %-% కూడా 18% స్లాబులోకి వచ్చాయి. దీని వల్ల మధ్యతరగతి ప్రజలు వీటిని మరింత సులభంగా కొనుగోలు చేయగలుగుతారు. అయితే లగ్జరీ వస్తువులు, పొగాకు ఉత్పత్తులు, కార్బొనేటెడ్ పానీయాలు, పెద్ద కార్లు, 350సీసీ పైబడిన బైకులపై మాత్రం 40% పన్ను కొనసాగుతుంది. దీన్ని "సిన్ ట్యాక్స్" అని పిలుస్తారు. ఈ పన్ను వినియోగాన్ని నియంత్రించడం, అలాగే ప్రభుత్వానికి అధిక ఆదాయం తెచ్చిపెట్టడం లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయాలను "తరువాతి తరం జీఎస్టీ సంస్కరణలు"గా అభివర్ణించారు. పౌరుల జీవన సౌలభ్యం, చిన్న వ్యాపారుల అభివృద్ధి, ఆర్థిక వృద్ధికి ఈ సంస్కరణలు దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. గత ఎనిమిది సంవత్సరాల్లో 18% స్లాబ్ నుండి వచ్చిన రెవెన్యూ మొత్తం జీఎస్టీ ఆదాయంలో 67% కాగా, 12% స్లాబ్ కేవలం 5% మాత్రమే ఇచ్చింది. అందువల్ల 12% స్లాబ్ అవసరం లేదని నిర్ణయించారు. 28% స్లాబు తగ్గించడం వల్ల లగ్జరీ వస్తువుల ధరలు తగ్గుతాయని భావించారు. ఈ మార్పుల తో 74% రెవెన్యూ 5% మరియు 18% స్లాబుల ద్వారా వస్తుందని అంచనా. దీని వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు మాత్రమే కాకుండా రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎస్ఎంఈలు కూడా లాభపడతారు. వినియోగం పెరగడం వల్ల ఉత్పత్తి, విక్రయాలు పెరిగి, ఆర్థిక వ్యవస్థలో చలనం వస్తుంది.

ఇంకా పన్ను వ్యవస్థను మరింత సరళీకరించడానికి ఒకే రకం పన్ను రేటు (సింగిల్ ట్యాక్స్ రేట్) అమలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే లగ్జరీ వస్తువులపై 40% పన్నును 20%కి తగ్గిస్తే వినియోగం పెరుగుతుందని, దీని వల్ల పన్ను వసూళ్లు తగ్గకుండా, మరింత విస్తరించి వస్తాయని భావిస్తున్నారు. ఈ విధంగా "ఒక దేశం %-% ఒక పన్ను" అనే లక్ష్యం పూర్తిగా సాధ్యమై, ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది.

జీఎస్టీ కొత్త నిర్మాణం అమలులోకి రావడం వల్ల మార్కెట్లో వ్యాపార విశ్వాసం పెరిగే అవకాశం ఉంది. పన్ను స్లాబులు తగ్గడం వల్ల ధరల స్థిరత్వం ఏర్పడుతుంది. వ్యాపారులకు తమ ఉత్పత్తుల ధరలను నిర్ణయించడం సులభమవుతుంది. ఇంతకుముందు పలు రకాల పన్ను రేట్లు ఉండడం వల్ల ఉత్పత్తి ఖర్చు లెక్కించడం కష్టమయ్యేది, దీని ప్రభావం చివరికి వినియోగదారులపై పడేది. ఇప్పుడు ఒకే ఉత్పత్తి దేశవ్యాప్తంగా ఒకే రకం పన్నుతో విక్రయించబడటంతో, ధరల వ్యత్యాసం తగ్గుతుంది. ఇది వాణిజ్యంలో సమాన పోటీ వాతావరణాన్ని కల్పిస్తుంది. ఉత్పత్తి రంగంలో ఈ మార్పులు పెద్ద ఊపును తీసుకురావచ్చు. ముఖ్యంగా తయారీ రంగం పన్ను భారం తగ్గడం వల్ల కొత్త యంత్రాలు, సాంకేతిక పరికరాలు కొనుగోలు చేయడానికి, ఉత్పత్తి సామర్థ్యం పెంచడానికి సులభతరం అవుతుంది. చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు ఈ మార్పు ల వల్ల అత్యధికంగా లాభపడతాయి. తక్కువ పన్నుతో ఉత్పత్తి చేసే అవకాశం ఉండడం వల్ల వారు పెద్ద కంపెనీలతో పోటీ చేయగలుగుతారు. అంతేకాదు, ఖర్చులు తగ్గడం వల్ల ఉత్పత్తులు ఎగుమతి చేయడం కూడా సులభంగా ఉంటుంది, ఇదివరకే మార్కెట్లో భారతఉత్పత్తులకు పోటీసామర్థ్యం పెంచుతుంది. ఉపాధి రంగంపై కూడా ఈ మార్పుల సానుకూల ప్రభావం ఉంటుంది. ఉత్పత్తి మరియు విక్రయాలు పెరగడం వల్ల కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయి. తయారీ, రవాణా, మార్కెటింగ్, రిటైల్ వంటి రంగాల్లో అదనపు సిబ్బంది అవసరం పెరుగుతుంది. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో పన్ను తగ్గింపుతో ఏర్పడే పరిశ్రమలు, వ్యాపార కేంద్రాలు స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తాయి. దీని వల్ల గ్రామీణ వలసలు తగ్గి, గ్రామాల ఆర్థిక స్థాయి మెరుగుపడుతుంది.

వినియోగదారుల ప్రవర్తనలో కూడా గణనీయమైన మార్పులు రావచ్చు. పన్ను తగ్గడం వల్ల వస్తువుల ధరలు తగ్గి, ప్రజలు మరింత కొనుగోలు చేసే అవకాశం ఉంది. దీని ఫలితంగా డిమాండ్ పెరిగి, వ్యాపారాల టర్నోవర్ పెరుగుతుంది. ఈ పెరిగిన వినియోగం ప్రభుత్వానికి కూడా పరోక్షంగా లాభం చేకూరుస్తుంది, ఎందుకంటే ఎక్కువ విక్రయాలు జరగడం వల్ల పన్ను వసూళ్ల పరిమాణంరంగా పెరుగుతాయి. పెట్టుబడుల పరంగా, ఈ సంస్కరణలు దేశీయ మరియు విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించే శక్తి కలిగి ఉన్నాయి. పన్ను నిర్మాణం సరళంగా ఉండటం, రేట్లలో అనిశ్చితి తగ్గడం పెట్టుబడిదారులకు భద్రతా భావనను కలిగిస్తుంది. ముఖ్యంగా తయారీ రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల "మేకిన్ ఇండియా" వంటి కార్యక్రమాలకు ఊతమిస్తుంది. అంతర్జాతీయ వాణిజ్యంలో కూడా భారతదేశం బలపడే అవకాశం ఉంది. పన్ను తగ్గింపులు ఎగుమతి ఉత్పత్తుల ధరలను తగ్గిస్తాయి, ఇది గ్లోబల్ మార్కెట్లో పోటీ స్థాయిని పెంచుతుంది. అదనంగా, వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునే సమయంలో తక్కువ పన్ను నిర్మాణం ఒక ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఆర్థిక వ్యవస్థ మొత్తం మీద చూస్తే, ఈ మార్పులు తక్షణ మరియు దీర్ఘకాల లాభాలను ఇవ్వొచ్చు. తక్షణంగా ధరలు తగ్గడం, వినియోగం పెరగడం జరుగుతాయి. దీర్ఘకాలంలో ఉత్పత్తి సామర్థ్యం పెరగడం, పెట్టుబడులు పెరగడం, ఉపాధి అవకాశాలు విస్తరించడం జరుగుతుంది. ఇవన్నీ కలిపి దేశ జీడిపి వృద్ధికి తోడ్పడతాయి.

# ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు - భారత్‌కు కొత్త శక్తి!

- డిజిటల్ యుగంలోకి వేగంగా అడుగులు ఖాయం
- ఢిల్లీ ముంబై అనుసంధానించేలా దాదాపు 90 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యయంతో మెగా ప్రాజెక్ట్
- పరిశ్రమలను ఆకర్షించే, ఆవిష్కరణలకు ప్రోత్సాహమిచ్చేందుకు ఊతం
- సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పరిశ్రమల పనితీరు మార్పు
- అనేక రంగాల్లో డిజిటల్ సొల్యూషన్ల సమన్వయం



**తేజస్విని**
**హైదరాబాద్**

భారతదేశం ప్రస్తుతం టెక్నాలజీ విప్లవ దశలో నిలిచింది. డిజిటల్ యుగంలోకి వేగంగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు దేశ ఆర్థిక వృద్ధికి, పట్టణాభివృద్ధికి, పరిశ్రమల ఆధునికీకరణకు ప్రధాన శక్తిగా మారుతు న్నాయి. ఇవి కేవలం పట్టణ సేవల్లో టెక్నాలజీని ప్రవేశపెట్టే నగరాలు మాత్రమే కావుబీ ఆధునిక మౌలిక వసతులు, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పరిశ్రమల పనితీరును పూర్తిగా మార్చే శక్తి వీటిలో ఉంది. తయారీ, రవాణా, ఇంధనం వంటి కీలక రంగాల్లో డిజిటల్ సొల్యూషన్లను సమన్వయం చేస్తూ, ఇవి పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, పెట్టుబడులను ఆకర్షించడం వంటి విషయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అనేది టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ ఆధారంగా పరిశ్రమల కార్యకలాపాలు సాగే ఆధునిక నగరం. ఇందులో డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఇతర సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాలు సమగ్రంగా ఉపయోగించబడతాయి. ఈ సమన్వయం ద్వారా ఉత్పాదకత పెరగడమే కాకుండా, సామర్థ్యం మరియు స్థిరత్వం కూడా మెరుగవుతుంది. సాధారణ స్మార్ట్ సిటీల ప్రధాన లక్ష్యం పౌర సేవలను మెరుగుపరచడంలో ఉంటే, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల లక్ష్యం పరిశ్రమలను ఆకర్షించే, ఆవిష్కరణలకు ప్రోత్సాహమిచ్చే, వ్యాపారాలు మరియు కార్మికులకు సమృద్ధిగా అవకాశాలు కలిగించే వాతావరణాన్ని సృష్టించడం.

భారతదేశంలో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల అభివృద్ధి "మేక్ ఇన్ ఇండియా" మరియు "డిజిటల్ఇండియా" వంటి కేంద్ర ప్రభుత్వ ప్రధాన పథకాల భాగంగా జరుగుతోంది. దీని దృష్టి ప్రపంచ స్థాయి తయారీ కేంద్రాలు, ఆవిష్కరణలకు అనుకూల వాతావరణం, అధునాతన మౌలిక వసతులు, సమర్థవంతమైన రవాణా వ్యవస్థలు, డిజిటల్ సేవలతోకూడిన పరిశ్రమలజోన్లు ఏర్పాటు చేయడంపైఉంది. ఈ ప్రాజెక్టులు దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో తయారీ మరియు పెట్టుబడుల కేంద్రంగా నిలపాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయి.

ప్రస్తుతం భారత ప్రభుత్వం ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల అభివృద్ధిని దేశ ఆర్థిక పటంలో ఒక కొత్త అధ్యాయంగా మలుస్తోంది. ముఖ్యంగా పరిశ్రమల వృద్ధి, ఉద్యోగావకాశాల పెరుగుదల, మరియు ప్రాంతీయ సమతుల్యాభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్టులు అమలు అవుతున్నాయి. ఇప్పటికే స్మార్ట్ సిటీ మిషన్ ద్వారా అనేక పట్టణాలను ఆధునీకరించే పనులు జరుగుతున్నప్పటికీ, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల ప్రత్యేకత పరిశ్రమలను నేరుగా ఆకర్షించే విధానంలో ఉంటుంది. ఈ సిటీలు మెట్రో నగరాలపై పరిశ్రమల ఒత్తిడిని తగ్గించి, ఇతర ప్రాంతాల్లో కూడా ఆర్థిక చైతన్యం తీసుకురావడానికి రూపొందించబడ్డాయి. మెరుగైన రవాణా సౌకర్యాలు, తక్కువ లాజిస్టిక్స్ ఖర్చులు, ఆధునాతన సాంకేతిక వసతులు, పర్యావరణానికి అనుకూలమైన పరిశ్రమల వాతావరణం వీటికి ప్రాథమిక లక్షణాలు.

ఈ దిశగా అత్యంత ప్రాధాన్యం పొందిన ప్రాజెక్ట్ ఢిల్లీ –ముంబై– ఇండస్ట్రియల్ కారిడార్ . ఇది దేశంలోని రాజకీయ రాజధాని ఢిల్లీని, ఆర్థిక రాజధాని ముంబైతో అనుసంధానించే మెగా ప్రాజెక్ట్. దాదాపు 90 బిలియన్ అమెరికన్ డాలర్ల వ్యయంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్టో తొలిదశలో ఎనిమిది ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల అభివృద్ధి జరుగుతోంది. 200 నుంచి 250 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది మెగా ఇండస్ట్రియల్ జోన్లు, హై–స్పీడ్ ఫ్రైట్ లైన్లు, మూడు ప్రధాన పోర్టులు, ఆరు విమానాశ్రయాలు, ఆరు లేన్ ఎక్స్ప్రెస్వేలు, 4,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వంటి విప్లవాత్మక మౌలిక వసతులు ఈ ప్రాజెక్టో భాగంగా ఉంటాయి.డిఎం ఐ సిలో భాగంగా అభివృద్ధి చెందుతున్న ఎనిమిది నగరాలు: ధోలేరా (గుజరాత్), శేంద్రా%–బిడ్కిన్ (మహారాష్ట్ర), గ్రేటర్ నోయిడా (ఉత్తర ప్రదేశ్), ఉజ్జైన్ (మధ్యప్రదేశ్), మనేసర్ (హర్యానా),ఖుష్కేరా – భివాడ – నీమ్రాణా (రాజస్థాన్), అహ్మదాబాద్ –ధోలేరా (గుజరాత్), పిథాంపూర్– (మధ్యప్రదేశ్). ఇవి దశలవారీగా 2040 నాటికి పూర్తి కానున్నాయి.

ఇవే కాకుండా, తాజాగా కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రాం' క్రింద మరో 12 కొత్త ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దాదాపు రూ. 28,602 కోట్ల పెట్టుబడితో అమలుకానున్న ఈ ప్రాజెక్టులు పూర్తయిన తర్వాత ఒక మిలియన్ నేరుగా మరియు మూడు మిలియన్ల పరోక్ష ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉంది. ఈ 12 నగరాలు: ఖుర్పియా (ఉత్తరాఖండ్), రాజ్పురా%–%పటియాలా (పంజాబ్), దిఘి (మహారాష్ట్ర), పాలక్కాడ్ (కేరళ), ఆగ్రా మరియు ప్రయాగ్రాజ్ (ఉత్తర ప్రదేశ్), గయ (బీహార్), జహీరాబాద్ (తెలంగాణ), ఒర్వకల్ మరియు కొప్పర్తి (ఆంధ్ర ప్రదేశ్), జోధ్పూర్%–పాలీ (రాజస్థాన్). ఒక నగరం పేరు ఎన్నికల నిబంధనల కారణంగా ఇంకా ప్రకటించలేదు.

ఈ కొత్త ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు 'ప్లగ్%–%అండ్%–%ప్లే', 'వాక్–టు–వర్క్' వంటి ఆధునిక పట్టణ అభివృద్ధి సూత్రాలపై నిర్మించబడతాయి. ఇందులో పెద్ద పరిశ్రమలతో పాటు ఎం ఎస్ ఎం ఈ లకు కూడా సమాన అవకాశాలు కల్పిస్తారు. టెక్నికల్ టెక్స్టైల్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఏరో లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం వంటి భవిష్యత్తు ఆధారిత పరిశ్రమలకు ఇవి కేంద్రాలుగా నిలుస్తాయి. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వీటిని "దేశాన్ని కప్పే ఇండస్ట్రియల్ నగరాల హారము"గా అభివర్ణించారు. ఇప్పటికే హ్యుందాయ్ కంపెనీ జహీరాబాద్లో 450 ఎకరాల ఆటోమొబైల్ హబ్ను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది.

ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు రూపుదిద్దుకోవడం వల్ల భారతదేశంలో ఉద్యోగ సృష్టి విషయంలో గణనీయమైన మార్పు చోటుచేసుకోనుంది. సాధారణంగా ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి టెక్నాలజీల వలన ఉద్యోగాలు తగ్గుతాయని ఒక భయాంశం ఉన్నా, ఈ ప్రాజెక్టులు విరుద్ధ దిశలో ఫలితాలు ఇస్తాయి. ఎందుకంటే ఇవి కేవలం ఉత్పత్తి ప్రక్రియలను ఆటోమేట్ చేయడం మాత్రమే కాకుండా, అధునాతన పరిశ్రమలు, తయారీ కేంద్రాలు, లాజిస్టిక్స్, సర్వీసులు, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ వంటి విభాగాల్లో కోట్లాది ఉద్యోగాలను సృష్టించేలా రూపొందించబడ్డాయి.భారతదేశంలో ఇప్పటికే నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాలు అమలులో ఉన్నాయి. ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పడడం వలన ఈ శిక్షణా కార్యక్రమాలకు మరింత డిమాండ్ పెరుగుతుంది. ఇక్కడ అభివృద్ధి చెందే పరిశ్రమలు అధునాతన నైపుణ్యాలను కలిగిన కార్మికులను కోరుకుంటాయి. ఏఐ, రోబోటిక్స్, డేటా అనలిటిక్స్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి రంగాల్లో ఇంజినీర్లు, టెక్నీషియన్లు, డేటా సైంటిస్టులు, ఐటి నిపుణులకు విపరీతమైన అవకాశాలు వస్తాయి.

అదేవిధంగా, ఈ నగరాలు శుభ్రమైన ఇంధనం, బయోటెక్నాలజీ, ఆధునిక తయారీ, డిజిటల్ సేవలు వంటి భవిష్యత్తు ఆధారిత రంగాలను ఆకర్షిస్తాయి. ఉదాహరణకు, గుజరాత్లోని ధోలేరా ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ పునరుత్పత్తి ఇంధనం, రక్షణ తయారీ, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులను పొందుతోంది. ఈ రంగాల వృద్ధి నేరుగా మరియు పరోక్షంగా వేలాది ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులకు ఉద్యోగాలను అందిస్తుంది. వీటితో పాటు లాజిస్టిక్స్, రవాణా, రిటైల్, హోటల్స్, సర్వీసు రంగాల్లో కూడా విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి.మరో కీలక అంశం నిర్మాణరంగం. ఒక ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని నిర్మించడానికి రహదారులు, వంతెనలు, స్మార్ట్ పవర్ గ్రిడ్స్, ట్రాన్స్పోర్ట్ హబ్లు, పరిశ్రమల జోన్లు వంటి విస్తృత మౌలిక వసతులు అవసరం అవుతాయి. ఈ పనులు లక్షలాది నిర్మాణ కార్మికులు, సివిల్ ఇంజినీర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లు, రియల్ ఎస్టేట్ నిపుణులకు ఉపాధి కల్పిస్తాయి. ఉదాహరణకు, డిఎంఐసి ప్రాజెక్ట్ ఆరు రాష్ట్రాల్లో వ్యాపించి ఉంది. దీని నిర్మాణ దశలోనే మిలియన్ల ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.దీంతో పాటు, ఈ సిటీలు మెట్రో నగరాలపై ఆర్థిక, జనాభా ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇప్పటవరకు ఎక్కువ శాతం పరిశ్రమలు, పెట్టుబడులు మెట్రోల్లోనే కేంద్రీకృతమై ఉండేవి. కానీ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఏర్పడటం వలన, టయర్ 1, టయర్ 2 నగరాలు, చిన్న పట్టణాలు కూడా పరిశ్రమల పటంలో ముఖ్య స్థానం సంపాదిస్తాయి. దీనివల్ల వలసలు తగ్గి, స్థానిక స్థాయిలోనే మంచి జీవనోపాధి అవకాశాలు ఏర్పడతాయి.

ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు పూర్తిస్థాయిలో ప్రభావం చూపాలంటే, వాటి అభివృద్ధి కేవలం నగరాల లోపల మాత్రమే పరిమితం కాకూడదు. ఈ నగరాల నుంచి ఉత్పత్తి అయ్యే వస్తువులు, ముడి సరుకు, మరియు పరిశ్రమలకు కావలసిన యంత్రాంగం దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా వేగంగా చేరడానికి అత్యాధునిక రవాణా మౌలిక వసతులు అవసరం అవుతాయి. ఈ సందర్భంలో డీప్ పోర్టులు మరియు అంతర్జాతీయ విమానాశ్రయాలు కీలక పాత్ర పోషిస్తాయి. డీప్ పోర్టులు అంటే సముద్ర తీరంలో పెద్ద నౌకలు సులభంగా నిలిపి సరుకు లోడింగ్, అన్లోడింగ్ చేసే సౌకర్యం కలిగిన లోతైన నౌకాశ్రయాలు. ఇవి అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రధాన కేంద్రాలుగా ఉంటాయి. ఒక ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి సమీపంలో డీప్ పోర్ట్ ఉంటే, అక్కడ తయారైన వస్తువులు నేరుగా విదేశాలకు ఎగుమతి చేయడం సులభమవుతుంది. అదే విధంగా విదేశాల నుంచి దిగుమతి అయ్యే ముడి సరుకు, యంత్రాంగం త్వరగా, తక్కువ ఖర్చుతో చేరుతుంది. దీని వల్ల పరిశ్రమల ఉత్పత్తి ఖర్చులు తగ్గి, గ్లోబల్ మార్కెట్లో పోటీ సామర్థ్యం పెరుగుతుంది.

అంతర్జాతీయ విమానాశ్రయాలు కూడా ఇదే స్థాయిలో అవసరమవుతాయి. టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలు, హై–వాల్యూ ప్రొడక్ట్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా స్యూటికల్స్ వంటి రంగాలు వేగవంతమైన ఎయిర్ కార్గో సదుపాయాలపై ఆధార పడతాయి. ఒక ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి సమీపంలో ఆధునిక అంతర్జాతీయ విమానాశ్రయం ఉంటే, సరుకు రవాణా సమయం తగ్గుతుంది, అంతర్జాతీయ కస్టమర్లకు వేగంగా డెలివరీ చేయవచ్చు. అంతేకాక, ఈ విమానాశ్రయాలు విదేశీ పెట్టుబడిదారులు, వ్యాపార ప్రతినిధులు, టెక్నికల్ నిపుణులు సులభంగా రాకపోకలు చేయడానికి కూడా సహాయపడతాయి.అందువల్ల, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీల ప్రణాళికలో డీప్ పోర్టులు, అంతర్జాతీయ విమానాశ్రయాల అభివృద్ధిని సమాంతరంగా ప్రోత్సహించాలి. డిఎంఐసి వంటి మెగా ప్రాజెక్టుల్లో ఇప్పటికే పలు పోర్టులు, విమానా శ్రయాలను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కానీ కొత్తగా ఆమోదించిన 12 ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలకూ ఈ సదుపాయాలు సమీపంలో ఉండేలా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తే, భారతదేశం 2030 నాటికి 2 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఎగుమతి లక్ష్యాన్ని చేరుకోవడం మరింత సులభమవుతుంది. ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినప్పుడు, అవి భారతదేశ జిడిపి వృద్ధికి మాత్రమే కాకుండా, దేశ సగటు ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచే శక్తి కలిగి ఉంటాయి. ఈ నగరాలు అందించే అధిక వేతన ఉద్యోగాలు, అధునాతన నైపుణ్యాలను అవసరపడే పరిశ్రమలు, ఎగుమతుల ద్వారా వచ్చే విదేశీ మారకద్రవ్య ప్రవాహంబీ అన్ని కలిసి దేశ ఆర్థిక శక్తిని పెంచుతాయి.

ప్రస్తుతం భారతదేశ సగటు వార్షిక ఆదాయం అనేక అభివృద్ధి చెందిన దేశాల కంటే తక్కువగా ఉంది. ఇందుకు ప్రధాన కారణం తక్కువ వేతనాల ఉపాధి, అనధికారిక రంగంలో అధిక శాతం కార్మికులు పనిచేయడం, మరియు ఉత్పాదకత స్థాయి తక్కువగా ఉండటమే. ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఈ పరిస్థితిని మార్చగలవు. ఇక్కడ ఏర్పడే పరిశ్రమలు అధిక విలువ కలిగిన ఉత్పత్తులను తయారు చేస్తాయి, వీటికి గ్లోబల్ మార్కెట్లో ఎక్కువ ధర లభిస్తుంది. దీని వల్ల కంపెనీలు అధిక లాభాలు పొందుతాయి, ఆ లాభాలలో భాగం వేతనాల రూపంలో ఉద్యోగులకు చేరుతుంది.ఉదాహరణకు, ఒక ఎలక్ట్రిక్ వెహికిల్ తయారీ కేంద్రం లేదా ఏరోస్పేస్ భాగాల తయారీ ఫ్యాక్టరీలో పనిచేసే ఇంజినీర్లు, టెక్నీషియన్లు సాధారణ పరిశ్రమల కంటే గణనీయంగా ఎక్కువ వేతనాలు పొందుతారు. అదేవిధంగా, పరిశ్రమలకు సంబంధిత లాజిస్టిక్స్, సర్వీస్ రంగాల్లో కూడా వేతనాలు పెరుగుతాయి. దీని ప్రభావం స్థానిక ఆర్థిక వ్యవస్థపై సానుకూలంగా ఉంటుంది. స్థానిక మార్కెట్లు చురుకుగా మారతాయి, వ్యాపారాలు పెరుగుతాయి, జీవన ప్రమాణం మెరుగవుతుంది.జిడిపి పరంగా చూస్తే, ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు మల్టిప్లయర్ ఎఫెక్ట్ను కలిగిస్తాయి. ఒక నగరంలో పెట్టిన పెట్టుబడి, తయారీ, వాణిజ్యం, సేవల రూపంలో అనేక సార్లు ఆర్థిక చక్రంలో తిరుగుతుంది. దీనివల్ల ప్రాంతీయ జిడిపి మాత్రమే కాకుండా, దేశ మొత్తం జిడిపి కూడా పెరుగుతుంది. ఈ సిటీల ద్వారా వచ్చే ఎగుమతుల వృద్ధి, పన్నుల రూపంలో ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుతుంది. ఆ ఆదాయం మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య రంగాల్లో పెట్టుబడిగా మారి, మళ్ళీ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది.

ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు భారత ఆర్థిక పటంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగల ప్రాజెక్టులు. ఇవి కేవలం మౌలిక వసతుల అభివృద్ధి మాత్రమే కాదు, పరిశ్రమలకు గ్లోబల్ పోటీ సామర్థ్యం కల్పించే, ప్రాంతీయ సమతుల్యాభివృద్ధిని ప్రోత్సహించే, మరియు కోట్లాది ఉద్యోగాలను సృష్టించే మహత్తర ప్రణాళికలు. డీప్ పోర్టులు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, రైలు మరియు రోడ్డు కనెక్టివిటీ వంటి అంశాలను సమాంతరంగా అభివృద్ధి చేస్తే, ఈ నగరాలు నిజమైన గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్లుగా మారతాయి.ఇవి పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించినప్పుడు, దేశ జిడిపి మాత్రమే కాకుండా, ప్రజల సగటు ఆదాయం కూడా పెరుగుతుంది. అధిక వేతనాల ఉద్యోగాలు, కొత్త పరిశ్రమల విస్తరణ, ఎగుమతుల పెరుగుదలబీఇవన్నీ కలిసి భారతదేశాన్ని 2047 నాటికి 'వికసిత భారత్'గా మలచడానికి బలమైన పునాది వేస్తాయి. ఇది కేవలం ఆర్థికాభివృద్ధి కథ మాత్రమే కాదు, కొత్త భారత జీవన ప్రమాణాల చరిత్రలో ఒక స్వర్ణాధ్యాయం. ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినప్పుడు, అవి భారతదేశ జిడిపి వృద్ధికి మాత్రమే కాకుండా, దేశ సగటు ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచే శక్తి కలిగి ఉంటాయి. ఈ నగరాలు అందించే అధిక వేతన ఉద్యోగాలు, అధునాతన నైపుణ్యాలను అవసరపడే పరిశ్రమలు, ఎగుమతుల ద్వారా వచ్చే విదేశీ మారకద్రవ్య ప్రవాహంబీ అన్ని కలిసి దేశ ఆర్థిక శక్తిని పెంచుతాయి.

ప్రస్తుతం భారతదేశ సగటు వార్షిక ఆదాయం అనేక అభివృద్ధి చెందిన దేశాల కంటే తక్కువగా ఉంది. ఇందుకు ప్రధాన కారణం తక్కువ వేతనాల ఉపాధి, అనధికారిక రంగంలో అధిక శాతం కార్మికులు పనిచేయడం, మరియు ఉత్పాదకత స్థాయి తక్కువగా ఉండటమే. ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఈ పరిస్థితిని మార్చగలవు. ఇక్కడ ఏర్పడే పరిశ్రమలు అధిక విలువ కలిగిన ఉత్పత్తులను తయారు చేస్తాయి, వీటికి గ్లోబల్ మార్కెట్లో ఎక్కువ ధర లభిస్తుంది. దీని వల్ల కంపెనీలు అధిక లాభాలు పొందుతాయి, ఆ లాభాలలో భాగం వేతనాల రూపంలో ఉద్యోగులకు చేరుతుంది.ఉదాహరణకు, ఒక ఎలక్ట్రిక్ వెహికిల్ తయారీ కేంద్రం లేదా ఏరోస్పేస్ భాగాల తయారీ ఫ్యాక్టరీలో పనిచేసే ఇంజినీర్లు, టెక్నీషియన్లు సాధారణ పరిశ్రమల కంటే గణనీయంగా ఎక్కువ వేతనాలు పొందుతారు. అదేవిధంగా, పరిశ్రమలకు సంబంధిత లాజిస్టిక్స్, సర్వీస్ రంగాల్లో కూడా వేతనాలు పెరుగుతాయి. దీని ప్రభావం స్థానిక ఆర్థిక వ్యవస్థపై సానుకూలంగా ఉంటుంది. స్థానిక మార్కెట్లు చురుకుగా మారతాయి, వ్యాపారాలు పెరుగుతాయి, జీవన ప్రమాణం మెరుగవుతుంది.

భారతదేశ భవిష్యత్తు అభివృద్ధి మార్గంలో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు ఒక మలుపు తిప్పే శక్తిగా నిలుస్తాయి. ఇవి కేవలం పరిశ్రమలకు వేదిక మాత్రమే కాదు, ఆధునిక మౌలిక వసతులు, అత్యాధునిక రవాణా వ్యవస్థలు, గ్లోబల్ స్థాయి వ్యాపార వాతావరణం అందించే కేంద్రాలుగా ఉంటాయి. ఈ సిటీలు సృష్టించే కోట్ల ఉద్యోగాలు, పెంచే ఎగుమతులు, ఆకర్షించే విదేశీ పెట్టుబడులుబీ అన్ని కలిసి భారత ఆర్థిక శక్తిని ప్రపంచంలో అగ్రస్థానానికి చేర్చగలవు.డీప్ పోర్టులు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, రైలు%–%రోడ్డు కనెక్టివిటీ సమాంతర అభివృద్ధి ద్వారా, ఈ సిటీలు గ్లోబల్ ట్రేడ్ మ్యాప్లో భారతదేశానికి ఒక ప్రత్యేక గుర్తింపు తెస్తాయి. దీని ప్రభావం కేవలం జిడిపి పెరుగుదలలోనే కాకుండా, ప్రతి భారత పౌరుడి సగటు ఆదాయంలోనూ స్పష్టంగా కనిపిస్తుంది.ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలు పూర్తిస్థాయిలో పనిచేసే రోజే, భారత్ 'అభివృద్ధి చెందుతున్న దేశం' అనే ట్యాగ్ను వదిలి, 'వికసిత భారత్' అనే గౌరవాన్ని సొంతం చేసుకుంటుంది. ఇది కేవలం ఆర్థిక ప్రగతే కాదుబీభారత చరిత్రలో ఒక స్వర్ణయుగ ఆరంభం అవుతుంది.

# కవితక్క - షర్మిలక్క

**పట్ట. హరిప్రసాద్**
**8790 84 3009**

తెలుగు రాష్ట్రాల్లో కీలక పరిణామాలను చూశాం.. ఇంకా చూస్తూనే ఉన్నాం.. అయితే కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన తర్వాత హాట్ టాపిక్ అయింది. తను లిక్కర్ కేసులో జైలు అనుభవించి బెయిల్ పై వచ్చాక పార్టీలో లుకలుకలు షురువైనాయి. పార్టీ విలీనం అంశం మొదలు.. రాజీనామా దాకా కవిత పోరాటం చేస్తూనే ఉన్నా చివరికి సస్పెన్షన్ తప్పలేదు. బీఆర్ఎస్ లో అంతర్గత యుద్ధం జరగడానికి కారణమేంటి..? ఆ లెటర్ లో ఏముంది..? కవిత లెటర్ లీక్ వీరుడు ఎవరో తెలవాలని పట్టుపట్టారు. కానీ చివరికి తానే ఓ పేరును ప్రస్తావించారు. పార్టీని కేసీఆర్, కేటీఆర్ ను బద్నాం చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నట్లు కవిత ఆరోపించారు. ముఖ్యంగా కవిత ఫైట్ లో ఎక్కువగా హరీష్ రావు పేరు రావడం పార్టీలో బలమైన చర్చనీయ అంశం అయింది. ప్రతిపక్షాలు సైతం హరీష్ రావు ఎప్పటికైనా బీఆర్ఎస్ నుంచి వచ్చి కొత్త కుంపటి పెడతారంటూ చేస్తున్న వ్యాఖ్యలకు కవిత తీరు బలం చేకూర్చేలా ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. అందుకే హరీష్ రావుపై విమర్శలతో బీఆర్ఎస్ ను కాపాడే ప్రయత్నం చేస్తున్నానంటూ కవిత స్పష్టం చేస్తున్నారు.

కవిత రాజీనామా ఏమో కానీ.. ఇంకా వైఎస్ షర్మిలనే గుర్తొచ్చేలా పరిణామాలు ఉన్నాయి. అయితే ముందుగా వైఎస్ షర్మిలకు జరిగిన పరిణామాలు.. ఇప్పుడు కవితకు ఎదురవుతున్నాయి. తెలంగాణలో కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ మొదలవగానే అందరికీ టక్కున వైఎస్ షర్మిల గుర్తొచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో కవిత, షర్మిలతో పోల్చుకుంటున్నారు. ఇందుకు వైఎస్ షర్మిల ఏమనుకుంటున్నారో తెలీదు కానీ వారిద్దరినీ పోల్చి చూడటం ఆగేలా లేదు. ఒకప్పుడు ఇద్దరు చెల్లెమ్మలు అన్నలకు రాఖీలు కట్టారు. సెల్ఫీలు దిగి సోషల్ మీడియాలో పెట్టుకొని సంతోషపడ్డారు. ఆ అన్నా చెల్లెళ్ళ బంధాలను చూసి సామాన్య ప్రజలు, పార్టీ లీడర్లు సైతం ఆనందాన్ని పంచుకునేవారు. రాజకీయాల్లో తమ వంతు ప్రయత్నాలూ చేశారు.. వైఎస్ షర్మిల అన్న కోసం పాదయాత్రలు చేస్తే.. కల్వకుంట్ల కవిత తండ్రి కోసం బతుకమ్మ ఆడి తెలంగాణ మహిళలను ఏకం చేశారు. చివరికి వైఎస్ షర్మిల ఆస్తులు, పదవుల కోసం అన్నతో విడిపోయారు. కల్వకుంట్ల కవిత పదవులు, ప్రాధాన్యం లేదని అన్నతో పాటు తండ్రికి దూరంగా ఉన్నారు.

కల్వకుంట్ల కవిత, వైఎస్ షర్మిల ఇద్దరూ చాలా శక్తివంతమైన మహిళలే. ఇద్దరికీ మంచి వాక్చాతుర్యం, ధైర్యం, దూసుకుపోయే గుణం, అందరినీ ఐక్యం చేసే గుణాలు బాగా ఉన్నాయి. రాజకీయాలపై మంచి పట్టుంది. ఇద్దరికీ డబ్బు, ఆస్తులు ఉన్నాయి. రాజకీయాలలో రాణించేందుకు అన్ని అర్హతలు, లక్షణాలు ఉన్నప్పటికీ వీళ్లిద్దరూ అన్నల చేతిలో మోసపోయామని వాపోతున్నారు. వైఎస్ షర్మిల జగన్ ను వీడి తెలంగాణలో సొంత కుంపటి పెట్టి పోరాడారు. ప్రత్యామ్నాయ నాయకురాలుగా ఎదిగేందుకు ఎంతో కృషి చేశారు. చివరికి సొంత కుంపటితో చేతులు కాలాయి. మరి కవిత అటువంటి ప్రయోగం చేస్తారా.? చేయరో..? ప్రస్తుతం కొత్త పార్టీ పెట్టే ఉద్దేశ్యం లేదని కవిత చెప్పారు కానీ..! జిల్లా పర్యటనలు చేస్తూ మద్దతు కూడగట్టుకుని సొంత బలం పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఒకవేళ కల్వకుంట్ల కవిత సొంత కుంపటి పెట్టుకుంటే అది ఏవిదంగా మండుతుందో, ఎలాంటి సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందో, చివరికి అది ఏవిదంగా ఆరిపోతుందో వైఎస్ షర్మిల పెట్టి ఆరిపోయిన కుంపటిని చూస్తే అర్థమవుతుంది.



ఆరుగురు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్లో చేరి మంత్రి పదవి పుచ్చుకోవాలనుకుం టున్నారని సమాచారమూ బయటకు వచ్చింది. దాన్ని కూడా కాంగ్రెస్ అంతర్గతంగా ఒప్పుకోలేదని కొందరి కాంగ్రెస్ నాయకుల నుంచి వచ్చిన మాట. అయితే కవిత ఇక మిగిలింది బీజేపీ ఒక్కటే. కానీ బీజేపిలో బిఆర్ఎస్ విలీనం పాయింటుతోనే ఆమె తండ్రి, అన్న,బావతో ఫైట్ చేస్తున్నారు. కనుక అది జరిగే పని కాదు. ఒకవేళ కవిత బీఆర్ఎస్ నుంచి స్పష్టంగా బయటకు వచ్చేస్తే ఏం చేస్తారో చూడాల్సి ఉంది. సొంత చెల్లెలుకు అన్యాయం చేసి రోడ్డున పడేశారంటూ ఆంధ్రా రాజకీయాల్లో జగన్ చుట్టూ ఒక సెంటిమెంట్ ని క్రియేట్ చేసి రాజకీయంగా టార్గెట్ చేసి విపక్షాలు బాణాలు వేస్తూ ఉన్నాయి. షర్మిల అయితే అదే తన రాజకీయ ఆస్తిగా అస్తిత్వంగా మార్చుకుని జగన్ ని ఎంతో ఇబ్బంది పెట్టేలా చేశారు. జగన్ 2024 ఎన్నికల్లో ఓటమి పాలు కావడానికి కూడా షర్మిల కాంగ్రెస్ లో నాయకత్వం వహించి సొంత చెల్లెలుకు అన్యాయం చేశారు అన్న సెంటిమెంట్ ని రగిలించడమే కారణం అని రాజకీయ విశ్లేషకులు నిక్కచ్చి మాట. అయితే జగన్ కి ఇక మీద ఆ బాధ ఉండదు. ఎందుకంటే చెల్లెలకు మోసం చేశారనే సెంటిమెంట్ ఇప్పుడు తెలంగాణలోనూ రిపీట్ అయితోంది. కవిత రాజకీయ మనోవేదన అనుభవిస్తున్నారు. ఆమె బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలంగాణా తెచ్చిన యోధుడు కేసీఆర్ కుమార్తె. ఇక కవిత విషయానికి వస్తే మంచి నాయకత్వ పటిమ ఉన్న వ్యక్తే. అన్నింటికీ మించి ఫైర్ బ్రాండ్. అలాంటి మహిళా నేతకే సొంత పార్టీలో తండ్రి అధినాయకుడుగా ఉండగానే ఇబ్బందులు ఉన్నాయంటే ఇక ఏపీలో జగన్ విషయంలో షర్మిలకు నిజంగా అన్యాయం జరిగినా అది చాలా చిన్న ఇష్యూగానే.

జగన్ వైసీపీలో షర్మిల పాత్ర పరిమిత స్థాయిలోనే ఉంది. జగన్ రెక్కల కష్టం 16 నెలల జైలు జీవితం 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర ఇలా ఆయన చుట్టూనే వైసీపీ అల్లుకుని ఉంది అన్నది వాస్తవం. సోదరిగా షర్మిల చేసిన రాజకీయ ప్రచారం కానీ ఇతరత్రా కానీ చూసుకున్నపుడు ఆమెకు ఏ పదవీ ఇవ్వలేదు అన్నది కూడా చర్చనీయమైన అంశమే. కానీ కవిత 2005 నుంచి పార్టీలో ఉన్నా ఆమెకే సరైన అవకాశాలు దక్కలేదు. షర్మిలతో పోలిక పెడితే కవిత మీదనే సానుభూతి వెళ్తోంది అని ప్రజానీకం మాట. పైగా కేసీఅర్ తన రాజకీయ వారసత్వం కేటీఆర్ కే వెళ్ళాలని కోరు కుంటున్నారు. మరో వైపు చూస్తే 2009లో వైఎస్సార్ కూడా తన రాజకీయ వారసుడిగా జగన్ నే జనం ముందుకు తెచ్చి కడప ఎంపీగా గెలిపించు కున్నారు. జగన్ మరింతగా తన శ్రమను జత కలిపి ఈ రోజుకు ఈ స్థితికి చేరుకున్నారనేది వాస్తవికంగా చూశాం. దాంతో జగన్ సొంత పార్టీలో చెల్లెమ్మకు అన్యాయం చేశారని అన్నా కవిత ఎపిసోడ్ ముందు అది చాలా తక్కువే. కవిత ఉద్యమ నాయకురాలిగా తెలంగాణా జాగృతి సమితి ప్రెసిడెంట్గా ఎన్నో పోరాటా లు చేసింద్రు. కవిత ఇబ్బందులు.. ఏపీలో షర్మిల విషయంలో జగన్ చేసిన అన్యాయం ఏమిటి పాపం ఏమిటి అన్నది ఇప్పుడ ప్రజల్లో చర్చ.

రాజకీయాల్లో చెల్లెళ్ళకు పరిమితమైన స్థానం ఉంటుందని పొరుగున ఉన్న డీఎంకే లో రుజువు అయింది. అక్కడ స్టాలిన్ తన చెల్లెలు కని మొళికి ఎంపీ సీటు ఇచ్చిండ్రు. వారసుడిగా కుమారుడిని ప్రమోట్ చేస్తుండ్రు. ఏ విధంగా చూసుకున్నా ఇది అంతటా జరిగే సహజసిద్ధమైన ప్రక్రియగానే. మరి కవితకు తెలంగాణ జాతిపిత కేసీఆర్ ప్రాధాన్యత ఉన్న పదవి ఇచ్చినట్లయితే తనకు జరిగిన అన్యాయం ఉండకపోవచ్చునేమో..అయితే పక్క రాష్ట్రంలో డీఎంకే ఎంపీ కనిమొళి తన సొంత ఎజెండాతో డీఎంకేలో ఉంటూనే సహజ సిద్ధంగా ప్రజల్లో ఉండి ప్రాధాన్యత సాధిం చుకున్నారు. అందుకే తనకు పదవి, ప్రాధాన్యత వరించాయి. ముఖ్యంగా చెప్పా లంటే తాను కరుణానిధి, స్టాలిన్, ఇలా ఎలాంటి పేర్లు, బలాన్ని తీసుకోకుండా ముందుకెళ్లారు.. కానీ ఇక్కడ కవిత, షర్మిల ఇద్దరక్కలూ ఇద్దరు బాడా నేతల కూతుళ్లు. వాళ్ల ఉనికిని ప్రదర్శించేందుకు రెండో అజెండగా పని చేశారు. అందు కు కవిత, షర్మిలకు ఇలాంటి పరిస్థితులు ఎదరైంది.

ఏపీలో షర్మిలతో వచ్చిన చెల్లెల సెంటిమెంట్ తో 2024 ఎన్నికల్లో జగన్ ఓటమి తర్వాత ఆ సెంటిమెంట్లు, ఎమోషన్లూ అన్నీ వాడసిన అస్త్రాలైపోయాయి. ప్రస్తుతం షర్మిల తనను తాను నిరూపించుకునే ప్రయత్నాల్లో ఇబ్బందులు పడుతోంది. అన్న కోసమంటూ పదవిని ఆశించిన వైనమే షర్మిలను చివరికి కాంగ్రెస్ పార్టీ వైపు నడిపించేందేమో? ప్రస్తుతం షర్మిలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. అన్నను ఓడించడానికే వాడిన అస్త్రాలు ఇప్పుడు షర్మిలకే ఎక్కు పెడుతున్నాయి. కాంగ్రెస్ ఎంజెండాను కూడా పక్కన పెట్టేసే పరిస్థితి. పైగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి లేనిలోటు ఉంది. అయితే తెలంగాణాలో మాత్రం అలా కాదు.. కేసీఆర్, వారుసుడిగా కేటీఆర్, బావ హరీష్ రావులు ఉన్నారు. ప్రస్తుతం కవితకు షర్మిలా వలె అన్న చేతిలో మోసం సెంటిమెంట్ కొట్టాలన్నా పాత చింతకాయమంత్రమే.. మరి బీఆర్ఎస్ నుంచి వచ్చేస్తున్న కవిత రాజకీయం పైనే తెలుగు రాష్ట్రాల ఆసక్తి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## పిల్లల క్యాన్సర్ కోసం ఐఐటీ మద్రాస్‌తో హ్యుందాయ్ జెనోమిక్ రీసెర్చ్ కేంద్రం

హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ (హెచ్ఎంఐఎఫ్) మరియు ఐఐటీ మద్రాస్ కలిసి భారతదేశంలో పిల్లల క్యాన్సర్ చికిత్సల్లో విప్లవాత్మక మార్పు తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుని "హ్యుందాయ్ హోప్ ఫర్ క్యాన్సర్" అనే నూతన పథకాన్ని ప్రారంభించాయి.

చెన్నైలోని ఐఐటీ మద్రాస్ ప్రధాన క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన హ్యుందాయ్ సెంటర్ ఫర్ క్యాన్సర్ జెనోమిక్స్ భారత్‌లో తొలి క్యాన్సర్ టిష్యూ బయోబ్యాంక్‌ను కలిగి ఉంది. ఈ కేంద్రం ముఖ్యంగా పిల్లల్లో ఎక్కువగా కనిపించే ల్యుకేమియా మరియు లింఫోమా క్యాన్సర్లపై జెనోమిక్ పరిశోధన చేయనుంది.

ఈ ప్రాజెక్ట్ కోసం హ్యుందాయ్ మొత్తం రూ. 56 కోట్ల సామాజిక పెట్టుబడి చేయగా, ఇందులో భాగంగా రూ. 3 కోట్ల క్యాన్సర్ కేర్ ఫండ్‌ను ఏర్పాటు చేసి, ఆర్థికంగా వెనుకబడిన చిన్నారులకు ఉచిత చికిత్స అందించనుంది. వచ్చే నాలుగేళ్లలో తమిళనాడు, హర్యానా, మహారాష్ట్ర రాష్ట్రాల్లో 225 క్యాన్సర్ అవగాహన మరియు స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించి, 1.27 లక్షల మందికి స్క్రీనింగ్ చేయడం, అలాగే 5,000 బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ కేంద్రం జెనోమిక్ సీక్వెన్సింగ్, వ్యక్తిగతీకృత క్యాన్సర్ చికిత్స, మరియు జాతీయ పిల్లల క్యాన్సర్ జెనోమ్ డేటాబేస్ అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది. అంతర్జాతీయ క్యాన్సర్ జెనోమ్ కన్సార్టియం (ఐసిజిసి), డబ్ల్యూ.హెచ్.ఓ వంటి సంస్థలతో సహకరించి, ఈ పరిశోధన కేంద్రం ప్రపంచ స్థాయిలో ప్రతిష్ఠిత ప్రాజెక్టుగా నిలవనుంది. ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, క్లినికల్ డేటా ఆధారంగా దేశంలోని చిన్నారులకు సమర్థవంతమైన క్యాన్సర్ చికిత్సను అందించడమే దీని ఉద్దేశ్యం.




## అపర్ణ ఫార్మా ఉత్పత్తి, పరిశోధనలో రెండు విజయాలు



అపర్ణ ఫార్మాస్యూటికల్స్ సంస్థకు ఆంధ్రప్రదేశ్‌లోని పిడిభీమవరం ఉత్పత్తి కేంద్రానికి యూరోపియన్ యూనియన్ గుడ్ మానుఫాక్చరింగ్ ప్రాక్టీసెస్ (ఇయు-గంప్) అంగీకారం లభించింది. ఇందులో భాగంగా క్లోపిడోగ్రెల్ హైడ్రోజన్ సల్ఫేట్‌కు మొదటి సీఈపీ కూడా పొందింది. అంతేకాక, హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 7,300 చదరపు అడుగుల విస్తీర్ణంలో పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించింది. ఇవి ఆ సంస్థ యొక్క నాణ్యత, ఆవిష్కరణ, అంతర్జాతీయ ప్రమాణాల పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి. సంస్థ రాబోయే ఐదేళ్లలో 30% వార్షిక వృద్ధి లక్ష్యంగా పెట్టుకుని, ప్రపంచ మార్కెట్లలో తన స్థానాన్ని బలపరిచేందుకు చర్యలు తీసుకుంటోంది.

## మైక్రోఫైనాన్స్ రంగానికి స్థిరత, పురోగతి సంకేతాలు

మైక్రో ఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ 2025-26 ఆర్థిక సంవత్సరపు మొదటి త్రైమాసికానికి సంబంధించిన 54వ మైక్రోమీటర్ నివేదికను విడుదల చేసింది. జూన్ 30, 2025 నాటికి, దేశవ్యాప్తంగా 7.5 కోట్ల వినియోగదారులకు సేవలు అందించడమేగాక, రంగపు మూలధన నిల్వ రూ. 3.53 లక్షల కోట్లు కాగా, నాణ్యతలో మెరుగుదల కనిపిస్తోంది. పార్ 31-60 రోజులు 1.1%కి తగ్గగా, 61-90 రోజులు 1.4%కి పడిపోయింది. ఎన్బిఎఫ్‌సి-ఎంఎఫ్ఐలు 39% మార్కెట్ షేర్‌తో ముందుండగా, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో 36.6% కవర్ చేశారు. శాఖల సంఖ్య 8% పెరిగి 22,896 కు చేరగా, ఉద్యోగుల సంఖ్య 5.8% పెరిగింది. ఆర్బీఐ నిబంధనల సడలింపుతో ఉత్పత్తుల వైవిధ్యానికి అవకాశం ఉంది. డాక్టర్ అలోక్ మిశ్రా వ్యాఖ్యానించినట్లుగా, రుణ నాణ్యత మెరుగవుతుండటం సానుకూల సంకేతం కాగా, రంగానికి సరైన మద్దతుగా మళ్లీ నిధుల ప్రవాహం అవసరమని తెలిపారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా 'బాబ్ ఆస్పైర్' ప్రారంభించింది

బ్యాంక్ ఆఫ్ బరోడా "బాబ్ ఆస్పైర్ ఎన్ఆర్ఇ సేవింగ్స్ ఖాతా"ని సెప్టెంబర్ 4, 2025న ప్రారంభించింది. ఇది విదేశాలకు వెళ్లే భారతీయులకు ఇండియాలోనే, ప్రయాణానికి ముందు ఎన్ఆర్ఇ ఖాతా తెరవటానికి అవకాశం కల్పిస్తుంది. ఈ ఖాతా ప్రారంభంలో "ఇనాక్టివ్ మోడ్"లో ఉంటూ, వీసా స్టాంప్, ఓవర్సీస్ అడ్రస్ రుజువులతో పూర్తిగా యాక్టివ్ అవుతుంది. మొదటి రెండు త్రైమాసికాల్లో కనీస నిల్వ ఛార్జీలు లేవు.బీ తర్వాత రూ.10,000 క్వార్టర్లీ సరాసరి నిల్వ అవసరం. ఖాతాలో ఆదాయం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు పొందుతుంది. ప్రత్యేక డెబిట్ కార్డు, ఎయిర్‌పోర్ట్ లౌంజ్ సదుపాయాలు కూడా అందుబాటులో ఉంటాయి. ఇది విద్యార్థులు, ఉద్యోగులు మరియు ఇతర ఎన్ఆర్ఐల కోసం సులభతరంగా రూపొందించబడిన కొత్త పథకంగా నిలుస్తుంది.

## సమున్నతి, నాబార్డ్ నిర్వహణలో 5వ ఎఫ్పిఒ కాంక్లేవ్



సమున్నతి మరియు నాబార్డ్ సంయుక్తంగా సెప్టెంబర్ 4, 2025న హైదరాబాద్‌లో 5వ ఎఫ్పిఒ కాంక్లేవ్ నిర్వహించారు. "భవిష్యత్‌కు సిద్ధమైన ఎఫ్పిఒల కోసం భాగస్వామ్యాలు" అనే థీమ్‌పై జరిగిన ఈ సమ్మేళనంలో విధాన రూపకర్తలు, పరిశ్రమ ప్రముఖులు, రైతు సమాఖ్యలు పాల్గొన్నారు. కార్యక్రమంలో సామాజిక కొనుగోలు పై "యాక్సెస్ సాప్ రిపోర్ట్" విడుదల చేయగా, వ్యవసాయ మార్కెట్లు గ్రామ హాట్ల నుండి గ్లోబల్ మార్కెట్ల వరకు ఎలా మారుతున్నాయన్న అంశంపై విశ్లేషణ జరిగింది. డిజిటల్ సలహా సేవలు, హార్టికల్చర్‌లో విధానాలు మరియు నిధుల అనుసంధానంపై ప్రత్యేక సెషన్లు జరిగాయి. మహిళ రైతుల సాధికారతకు కోర్టేవా, సమున్నతి ఫౌండేషన్ కార్యక్రమాలు ప్రశంసించబడ్డాయి. ఈ కాంక్లేవ్ భాగస్వామ్యాల ద్వారా ఎఫ్పిఒల సమగ్ర అభివృద్ధికి మార్గం సుగమం చేసింది.

## లామ్, ఐఐఎస్‌సీ భాగస్వామ్యానికి పదేళ్ల విజయోత్సవం



లామ్ రీసెర్చ్ తన భాగస్వామి సంస్థ ఐఐఎస్‌సీ (సిఇ ఎన్ఎస్ఇ)తో కలిసి 10 సంవత్సరాల విజయవంతమైన సంబంధాన్ని సెమికాన్ ఇండియా 2025 సందర్భంగా న్యూఢిల్లీలో జరుపుకుంది. 2014లో ప్రారంభమైన ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఉత్కృష్టమైన పరిశోధన అవకాశాలు, పరిశ్రమకు అనుగుణంగా నైపుణ్యాల అభివృద్ధి కలుగుతోంది. 2023లో లామ్, సిఇ ఎన్ఎస్ఇ, ఇండియా సెమీకండక్టర్ మిషన్ మధ్య మౌఖిక ఒప్పందం కుదిరి, సెమివర్స్ మరియు సెమ్యులేటర్3డి సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి 60,000 మంది విద్యార్థులను శిక్షణ ఇవ్వడానికి నడుమ దారులు తెరిచింది. ప్రొఫెసర్ అంబరిష్ ఘోష్ ప్రకారం, ఈ భాగస్వామ్యం భారత సెమీకండక్టర్ రంగానికి నైపుణ్యాలకు పునాది వేస్తోంది. పరిశ్రమ-విద్యా-ప్రభుత్వ భాగస్వామ్యం ద్వారా గ్లోబల్ వాల్యూచైన్‌లో భారతదేశ స్థానం బలపడనుంది.

## ట్రూకాలర్ కాలర్ ఐడిని ఏఐతో క్రాంతికారంగా మారుస్తోంది



ట్రూకాలర్ తాజాగా కాలర్ ఐడి సేవలను ఏఐ ఆధారంగా విస్తరిస్తూ, కాల్ చేసే వ్యక్తి పేరు మాత్రమే కాదు, వారు ఎందుకు కాల్ చేస్తున్నారు అనే సందర్భానుసార సమాచారాన్ని కూడా అందిస్తోంది. గ్లోబల్‌గా 450 మిలియన్ యాక్టివ్ యూజర్లతో ట్రూకాలర్ ఇప్పుడు కాల్ రానప్పటికే, ఏఐ ద్వారా యూజర్ కామెంట్ల సారాంశాన్ని చూపించగలదు. ఇది స్కామ్, స్పామ్ లేదా వ్యాపార కాల్ అని తక్షణమే గుర్తించగలదు. టెలికాం ప్రొవైడర్లు ఇచ్చే ప్రాథమిక ఐడి కంటే ఇది ఎంతో ఆధునికంగా ఉంటుంది. రియల్‌టైమ్ డేటా, యూజర్ ఫీడ్‌బ్యాక్, మరియు మిషన్-లెర్నింగ్ ద్వారా ట్రూకాలర్ వినియోగదారులను మోసాల నుంచి రక్షిస్తూ, సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా మారుస్తోంది. 2024లో 56 బిలియన్ మోసపూరిత కాల్స్‌ను గుర్తించిన ట్రూకాలర్, భవిష్యత్తులో కూడ ఉపయోగకరమైన, సురక్షిత కమ్యూనికేషన్‌కు నూతన ప్రమాణాలు నెలకొల్పుతోంది.

## భారత పెట్టుబడులు బలంగా అమెజాన్, యాక్సియో కొనుగోలు

అమెజాన్, డిజిటల్ రుణాల సేవలందించే యాక్సియో (మునుపటి క్యాపిటల్ ఫ్లోట్)ను పూర్తిగా స్వాధీనం చేసుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతితో ఈ కొనుగోలు తుది దశకు చేరింది. అమెజాన్ పే లేటర్ సేవల్లో ఇప్పటికే 6 సంవత్సరాల భాగస్వామ్యం ఉన్న యాక్సియోతో కలిసి, 1 కోట్లకు పైగా కస్టమర్లకు క్రెడిట్ అందించారు. ఈ విలీనం ద్వారా గ్రామీణ ప్రాంతాలు, చిన్న వ్యాపారాలు వంటి వర్గాలకు బాధ్యతాయుతమైన రుణాల విస్తరణకు దారితీయనుంది. యాక్సియో ప్రస్తుత నాయకత్వంతోనే అమెజాన్ అనుబంధ సంస్థగా కొనసాగుతుంది. లక్ష్యం - వచ్చే దశలో మరో 100 మిలియన్ల భారతీయుల వరకు డిజిటల్ రుణాలను విస్తరించడం.

## డెవ్ యాక్సిలరేటర్ ఐపిఓ సెప్టెంబర్ 10న ప్రారంభం

డెవ్ యాక్సిలరేటర్ లిమిటెడ్ తమ మొదటి పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ)ను సెప్టెంబర్ 10, 2025న ప్రారంభించనుంది. ధర శ్రేణి ₹56 నుండి ₹61 వరకు ఉండగా, ₹2 ముఖ విలువ కలిగిన షేర్లను కనీసం 235 షేర్ల మినిమమ్ లాట్‌తో కొనుగోలు చేయవచ్చు. ఈ ఐపీఓ ద్వారా కంపెనీ ₹143.35 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సమీకరించిన నిధులను కొత్త కేంద్రాలకు ఫిట్‌అవుట్స్, అప్పుల చెల్లింపులు మరియు కార్పొరేట్ అవసరాల కోసం ఉపయోగించనున్నారు. కంపెనీ ప్రస్తుతం 11 నగరాల్లో 28 కేంద్రాలతో 14,000ం సీట్లు కలిగిన ఫ్లెక్స్ వర్క్‌స్పేస్‌లను అందిస్తోంది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇ లో లిస్టింగ్ కోసం దరఖాస్తు చేయబడింది. ఆర్థిక సంవత్సరం 25లో ₹158.88 కోట్ల ఆదాయంతో కంపెనీ 305% లాభ వృద్ధిని సాధించింది. పాంటోమత్ క్యాపిటల్ అడ్వైజర్స్ ఈ ఇష్యూకు లీడ్ మేనేజర్‌గా ఉన్నారు. యాంకర్ ఇన్వెస్టర్లు కాకుండా అన్ని సంభావ్య బిడ్డర్లు తప్పనిసరిగా అప్లికేషన్ సపోర్ట్ బై బ్లాక్డ్ అమౌంట్ (ఎఎస్బిఎ) ప్రక్రియ ద్వారా వారి సంబంధిత ఎఎస్బిఎ ఖాతా (ఇకపై నిర్వచించిన విధంగా) మరియు యుపిఐ బిడ్డర్ల విషయంలో యుపిఐ ఐడి వివరాలను అందించడం ద్వారా ఇష్యూలో పాల్గొనవలసి ఉంటుంది.

## లాభాలతో ముగిసిన స్టాక్‌మార్కెట్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం స్వల్ప లాభాలతో ముగిశాయి. వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) స్వరూపంలో కీలక మార్పులు ప్రకటించిన వేళ ఈ ఉదయం ఉత్సాహంగా ప్రారంభమైన సూచీలు.. ఆ తర్వాత ఒడుదొడుకులకు గురయ్యాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో లాభాల్లో చాలా వరకు కోల్పోయాయి. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 150 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 24,700 పైన స్థిరపడింది.

ప్రీమియం విమాన ప్రయాణం మరింత భారం.. జీఎస్టీ ఇకపై 18 శాతం

క్రితం సెషన్ ముగింపుతో ఈ ఉదయం దాదాపు 700 పాయింట్ల లాభంతో 81,456.67 వద్ద మొదలైన సెన్సెక్స్.. ఆ జోరును కొనసాగించలేకపోయింది. దీంతో అంతకంతకు పడిపోతూ వచ్చిన సూచీ 80,608 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. చివరకు 150.30 పాయింట్లు లాభపడి 80,718.01 వద్ద స్థిరపడింది. మరో వైపు నిఫ్టీ 34.60 పాయింట్లు పెరిగి 24,749.65 వద్ద స్థిరపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 14 పైసలు పడిపోయి 88.16 వద్ద ఉంది.

## అమ్మకాలలో ఎంజి విండ్సర్ ఈవీ రికార్డు




జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా మ-రోసారి ఈవీ విభాగంలో బెంచ్‌మార్క్‌ను నెలకొల్పింది, ఎంజి విండ్సర్ ఆగస్టు 2025లో తన అత్యధిక నెలవారీ అమ్మకాలను నమోదు చేసింది. ఆగస్టు 2025లో ఎంజి విండ్సర్ 4511లి యూనిట్లను విక్రయించినట్లు కంపెనీ తెలియజేసింది.

హెూల్‌సేల్స్‌తో పాటు, కార్ల తయారీదారు ఎంజి విండ్సర్ కోసం అత్యధిక నెలవారీ రిటైల్ అమ్మకాలు మరియు కస్టమర్ డెలివరీలను కూడా నమోదు చేశాడు, ఇది ఆగస్టును వృద్ధి మరియు మైలురాళ్ల నెలగా మార్చింది. కార్ల తయారీదారు ప్రారంభించినప్పటి నుండి ఎంజి విండ్సర్ యొక్క 41,000లి కంటే ఎక్కువ యూనిట్లను విక్రయించింది.

ఎంజి విండ్సర్ ప్రారంభించినప్పటి నుండి భారతీయ 4 డబ్ల్యూ-ఈవీ విభాగంలో ముందంజలో ఉంది, పరిశ్రమలో విధ్వంసక సమర్పణగా దాని స్థానాన్ని పటిష్ఠం చేసుకుంది. ఎంజి విండ్సర్ 30 కి పైగా అవార్డులతో గుర్తింపు పొందింది, వాటిలో ఐ కొటీ ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రీన్ కార్ అవార్డు 2025 కూడా ఉంది. ఇది భారతదేశపు మొట్టమొదటి తెలివైన సియువి మరియు ఆటోమోటివ్ పరిశ్రమలో ఆధునిక అద్భుతంగా ఉద్భవించింది, సౌకర్యం, శైలి మరియు సాంకేతికత యొక్క మిశ్రమ సారాన్ని సంగ్రహించింది.

## బరోడా బిఎన్ పి పరిబాస్ బిజినెస్ కాంగ్లోమరేట్స్ ఫండ్

ముంబై : భారతదేశంలోని ప్రతిష్టాత్మక వారసత్వ వ్యాపారాల్లో ఒక భాగాన్ని సొంతం చేసుకోవాలని ఎప్పుడైనా ఆలోచించారా? చాలా మంది పెట్టుబడిదారులకు ఈ అవకాశం తీరని కలగానే కనిపిస్తుంది. తరతరాలుగా భారత వ్యాపార సమ్మేళనాలు అసాధారణమైన అనుసరణ, వైవిధ్యీకరణ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ, తమ ఆర్థిక ప్రభావాన్ని నికొనసాగించడానికి మరియు పెంచుకోవడానికి వీలు కల్పించాయిలి. కాలక్రమేణా, ఈ సంస్థలు బహుళ-తరాల సమ్మేళనాలుగా రూపాంతరం చెంది, నేడు భారత ఆర్థిక వ్యవస్థకు బలాన్నిచ్చే ప్రధాన శక్తులుగా నిలుస్తున్నాయి. ఉప్పు నుంచి ఉక్కు వరకు విస్తరించిన వ్యాపారాలలో డజన్ల కొద్దీ లిస్టెడ్ కంపెనీలను కలిగిన పెద్ద సమ్మేళనాల సందర్భంలో, వాటిలో ఏ కంపెనీ మెరుగైన పనితీరు కనబరుస్తుందో గుర్తించడం చాలా మంది పెట్టుబడిదారులకు సవాలుగా మారుతోంది.

కొత్త ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ కోసం సెప్టెంబర్ 2, 2025న ప్రారంభమై, సెప్టెంబర్ 15, 2025న ముగుస్తుంది. పెట్టుబడిదారులు నెలకు కేవలం ₹500 ద్వారా సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ ద్వారా భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వ్యాపార సమూహాలలో భాగస్వామ్యం కావచ్చు, ఈ సమయంలో ప్రొఫెషనల్ ఫండ్ మేనేజర్లు మరియు విశ్లేషకులు పెట్టుబడికి అనువైన కంపెనీలను ఎంపిక చేస్తారు. "మా బరోడా బిఎన్‌పి పారిబాస్ బిజినెస్ కాంగ్లోమరేట్స్ ఫండ్ ఎన్ ఎఫ్ఓ ద్వారా పెట్టుబడిదారులు భారతదేశంలో జాబితా చేయబడిన వ్యాపార సమ్మేళనాల్లో బహుళ-తరాల భాగస్వామ్యం సాధించగలరు. ఈ సమ్మేళనాలు సాధారణంగా వైవిధ్యభరితమైన ఆదాయ ప్రవాహాలు, మూలధనానికి సులభమైన ప్రాప్యత, బలమైన బ్రాండ్ ఖ్యాతి మరియు కస్టమర్ ట్రస్ట్ ద్వారా లాభం పొందుతాయి. ఇవి కొత్త వ్యాపార ప్రారంభాలను కూడా ప్రారంభ దశలోనే పోటీ ప్రయోజనంతో మద్దతు చేస్తాయి," అని బరోడా బిఎన్‌పి పారిబాస్ అసెట్ మేనేజ్మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ , చీఫ్ ఇన్వెస్ట్మెంట్ ఆఫీసర్-ఈక్విటీ, సంజయ్ చావ్లా అన్నారు.

## హెరిటేజ్ డిజైన్‌తో కొత్త నికాన్ జెడ్ ఎఫ్ సిల్వర్ విడుదల



నికాన్ ఇండియా తన ప్రముఖ ఫుల్‌ఫ్రేమ్ మిర్రర్‌లెస్ కెమెరా జెడ్ ఎఫ్ యొక్క కొత్త సిల్వర్ వెర్షన్ ను ప్రకటించింది. ఇది నికాన్ యొక్క క్లాసిక్ ఫిల్మ్ కెమెరాల స్టైల్‌ను ఆధారంగా చేసుకుని తయారు చేయబడింది. కొత్త సిల్వర్ ఫినిష్ మెటల్ లాంటి టెక్స్చర్‌తో ఉంటూ, నికాన్ %ఖీ% వంటి పాత కెమెరాలకు గుర్తు చేస్తుంది. కెమెరా బాడీకి ఇండిగో బ్లూ, రెడ్, గ్రీన్, ఆరెంజ్, గ్రే, బ్రౌన్ అనే ఆరు కొత్త కలర్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ కలర్స్ ఉపయోగించి మైనికాన్ యాప్ ద్వారా యూజర్లు తమ కెమెరా యొక్క స్కిన్‌ను మార్చుకోవచ్చు, తద్వారా వ్యక్తిగత స్టైల్‌ను కలిగించవచ్చు.

ఇంకా వినియోగదారులకు వినూత్నంగా చిత్రాలను తీర్చిదిద్దుకునే అవకాశాన్ని ఇచ్చేందుకు నికాన్ ఒక కొత్త ఫిల్మ్ గ్రెయిన్ ఫీచర్ ను ప్రవేశపెడుతోంది. ఈ ఫీచర్ ద్వారా ఫోటోలు, వీడియోలకు పురాతన ఫిల్మ్ లుక్ లాంటి గ్రెయిన్‌ను జోడించవచ్చు. వినియోగదారులు గ్రెయిన్ సైజు (3 ఆప్షన్లు) మరియు స్ట్రెంత్ (6 ఆప్షన్లు) ని సర్దుబాటు చేయవచ్చు. ఇది 2025లో ఒక ఫర్మ్‌వేర్ అప్‌డేట్ ద్వారా అందుబాటులోకి రానుంది. ఈ ఫీచర్‌ను ఇమేజింగ్ రెసిపీలు, పిక్చర్ కంట్రోల్స్ తో కలిపి ఉపయోగించడం వల్ల మరింత విశిష్టమైన ఫోటోగ్రఫీ అనుభవాన్ని పొందవచ్చు.

జెడ్ ఎఫ్ సిల్వర్ వెర్షన్ స్టైల్ మరియు పనితీరు రెండింటినీ కోరుకునే ట్రావెల్, లైఫ్స్టైల్ క్రియేటర్లకు సరైన ఎంపిక. కెమెరా యొక్క వ్యక్తిగతీకరణ ఫీచర్లు యూజర్ యొక్క వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించగల సామర్థ్యం కలిగి ఉన్నాయి. నికాన్, ఫోటోగ్రఫీ రంగంలో వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పని చేస్తూ, కొత్త అభివృద్ధి దిశగా సాగుతోంది. నికాన్ ఉత్పత్తులు మరియు అప్డేట్లకు సంబంధించి మరింత సమాచారం కోసం అధికార వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు: %ఱఱఱ.అఱసశీఅ.ఱశీ.ఱఅ

## మారుతి సుజుకి తాజా ఎస్‌యూవీ - కొత్తగా పరిచయమైన విక్టోరిస్




మారుతి సుజుకి వారి సరికొత్త ఎస్‌యూవీ విక్టోరిస్ ను విడుదల చేసింది. "అర్థమైంది" అనే థీమ్‌తో మార్కెట్లో ప్రవేశించిన ఈ వాహనం అత్యాధునిక టెక్నాలజీ, శ్రద్ధతో తీర్చిదిద్దిన సౌకర్యాలు, సురక్షితత, స్టైలిష్ డిజైన్ మరియు పలు ఇంధన శక్తి ఎంపికలతో అందుబాటులోకి వచ్చింది. వినియోగదారుల విభిన్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఎస్‌యూవీ పెట్రోల్, స్ట్రాంగ్ హైబ్రిడ్, 4%x%4 ఆల్‌గ్రిప్, మరియు సీఎన్‌జీ వేరియంట్లలో అందుబాటులో ఉంది. కేవలం ₹11,000 అడ్వాన్స్ చెల్లించడంతోనే దీన్ని బుక్ చేయవచ్చు.

విక్టోరిస్ ప్రత్యేకతలు అనేకం %-% ఇందులో 10.25" డిజిటల్ క్లస్టర్, 10.1" టచ్‌స్క్రీన్ స్మార్ట్‌ప్లే ప్రో ఎక్స్, అలెక్సా వాయిస్ ఏఐ, డాల్బీ అట్మాస్ 5.1 సరౌండ్ సౌండ్ తో కూడిన 8-స్పీకర్ థియేటర్-లాగా సౌండ్ సిస్టమ్, మరియు 64 కలర్ మూడ్ లైటింగ్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

ఇక భద్రత విషయానికొస్తే, లెవల్-2 ఎడిఎఎస్, 6 ఎయిర్‌బ్యాగ్స్, 360 డిగ్రీ కెమెరా, మరియు సుజుకి అరీనా సేఫ్టీ షీల్డ్ వంటి ప్రత్యేకతలు ప్రతి ప్రయాణాన్ని సురక్షితంగా మార్చుతాయి.

విక్టోరిస్ వినియోగదారుల వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేందుకు ప్రత్యేక రఫీన్ అక్సెసరీ ప్యాకేజీ కూడా అందుబాటులో ఉంది.

ఇది డార్క్ క్రోమ్, మ్యాగ్మా గ్రే, కాపర్ గార్నిష్‌లతో వాహనానికి అదనపు ఆకర్షణనిస్తాయి. మిస్టిక్ గ్రీన్ మరియు ఎటర్నల్ బ్లూ అనే కొత్త కలర్ ఆప్షన్లు ఈ మోడల్‌ను మరింత ప్రత్యేకంగా మార్చాయి.

స్టైలిష్ డిజైన్, ఆధునిక ఫీచర్లు మరియు పర్యావరణ అనుకూల శక్తివ్యవస్థల సమ్మేళనంగా విక్టోరిస్, భారత యువత యొక్క కొత్త అభిరుచులను ప్రతిబింబించేలా రూపొందించబడింది.

## పసిడి పరుగులకు బ్రేకులు
## స్థిరంగా కొనసాగుతున్న సిల్వర్ ధరలు



గత కొన్ని రోజులుగా పెరుగుతున్న గోల్డ్ ధరలు కొనుగోలు దారుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. రూ. లక్ష ను దాటి పరుగులు తీస్తుండడంతో కొనేందుకు వెనకడుగు వేస్తున్నారు.

ఇక నేడు పసిడి పరుగులకు బ్రేకులు పడ్డాయి. బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. ఇవాళ తులం గోల్డ్ ధర రూ. 110 తగ్గింది. సిల్వర్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.

హైదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.10,686, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,795 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 100 తగ్గింది. దీంతో రూ.97,950 వద్ద అమ్ముడవుతోంది.

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 110 తగ్గింది. దీంతో రూ. 1,06,860 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 98,100 వద్దకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,07,010 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,37,000 వద్ద అమ్ముడవుతోంది. ఢిల్లీలో కిలో సిల్వర్ ధర రూ. 1,27,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

## సిమెంట్‌పై జీఎస్టీ తగ్గింపు..

ఢిల్లీ: సామాన్యులపై నిత్యావసర వస్తువుల భారం తగ్గించేలా జీఎస్టీ రేట్ల స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు చేసింది. ఇందులో భాగంగానే సిమెంట్‌పై కూడా జీఎస్టీ రేటును తగ్గించింది. సిమెంట్‌పై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో నిర్మాణ వ్యయం తగ్గి, వినియోగదారులు, రియల్ ఎస్టేట్ రంగం లాభపడతాయని రియల్టర్స్ బాడీ క్రెడాయ్ గురువారం తెలిపింది.

"సిమెంట్‌పై జీఎస్టీని తగ్గించడం ఒక మైలురాయి. ఇది రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాలపై విప్లవాత్మక ప్రభావం చూపనుంది" అని క్రెడాయ్ అధ్యక్షుడు శేఖర్ పటేల్ తెలిపారు. జీఎస్టీ తగ్గడంతో భారత సిమెంట్ పరిశ్రమ గ్లోబల్ పోటీదారులతో సమాన స్థాయిలో నిలుస్తుందని సిమెంట్ తయారీదారుల అసోసియేషన్ (సీఎంఏ) పేర్కొంది. ఇది పోటీతత్వాన్ని పెంచడంలో తోడ్పడుతుందని తెలిపింది. "స్టీల్ వంటి ఇతర కట్టడ నిర్మాణ పదార్థాలతో పోలిస్తే సిమెంట్‌పై అత్యధిక పన్ను విధించారు. ఇప్పుడు 18 శాతానికి తగ్గించడం ఇతరవాటితో సమానంగా ఉంది" అని సీఎంఏ అధ్యక్షుడు, శ్రీ సిమెంట్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరి తెలిపారు.

పాప్‌కార్న్‌పై డిబేట్‌కు చెక్.. జీఎస్టీ రేట్లు ఇలా..!

సిమెంట్‌పై పన్ను తగ్గింపుతో దేశ మౌలిక వసతుల ప్రాజెక్టులపై వేగం పెరగడంతో పాటు పరిశ్రమ విస్తరణకు ఊతమివ్వనుందని, భారత్ మల్టీ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా పయనించడానికి మరింత బలాన్ని అందిస్తుందని అదానీ సిమెంట్ యాజమాన్యం తెలిపింది. "ఇది



కేవలం పన్ను సంస్కరణ కాదు. విశ్వాసం, వేగం, లక్ష్యం అన్నీ కలగలిపిన సంకేతం. రాబోయే అభివృద్ధి దశ బలమైన, తెలివైన, సుస్థిరమైన పునాది మీద నిలుస్తుందన్న హామీ ఇది" అని అదానీ సిమెంట్ సీఈఓ వినోద్ బహేటీ పేర్కొన్నారు. ఇది రియల్ ఎస్టేట్ రంగానికి పెద్ద ఊరట అని గ్రాంట్ థార్న్‌టన్ భారత్ భాగస్వామి, ట్యాక్స్ కాంట్రవర్సీ మేనేజ్‌మెంట్ లీడర్ మనోజ్ మిశ్రా తెలిపారు. " గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో నిర్మాణ పదార్థాల ఖర్చు మొత్తం వ్యయాల్లో 30-35 శాతం ఉంటుంది.

## ఆరోగ్యంపై జీఎస్టీ తగ్గింపు కీలక ముందడుగు



ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి %ఽ% సీఈఓ శ్రీ నవీన్ చంద్ర ఝా ప్రకారం, ఆరోగ్య రంగంపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశంలో ఆరోగ్య సేవల సరసతను పెంచేందుకు గణనీయమైన ముందడుగు. ఇది అత్యవసర ఔషధాల ధరలను తగ్గించడంలో, ఆరోగ్య బీమా అందుబాటును పెంపొందించడంలో సహాయపడుతుంది. 'ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ బై 2047' లక్ష్యానికి ఇది దారితీయనుంది. ఎస్‌బీఐ జనరల్ సరసమైన, కస్టమర్-కేంద్రీకృత హెల్త్ బీమా ప్లాన్లు రూపొందించేందుకు, గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో తమ ప్రభావాన్ని విస్తరించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించనుంది.

## మెర్సిడెస్-బెంజ్ 'డ్రీమ్ డేస్' ప్రారంభం



మెర్సిడెస్-బెంజ్ ఇండియా తన ఉత్సవ ప్రచారమైన 'డ్రీమ్ డేస్'ని ప్రారంభించింది. సెప్టెంబర్ 2 నుండి అక్టోబర్ 31, 2025 వరకు కొనసాగనున్న ఈ ప్రచారం కస్టమర్ల కలల్ని నెరవేర్చే దిశగా రూపొందించబడింది. 1% ఈఎంఐ, సీజనల్ పేమెంట్స్ ప్లాన్, ట్రేడ్-ఇన్ బెనిఫిట్స్, కీ టు కీ ప్రోగ్రామ్, జీరో డౌన్‌పేమెంట్ వంటి ఆఫర్లు ఉన్నాయి. కంపెనీ దేశవ్యాప్తంగా 6 నగరాల్లో 'డ్రీమ్ డేస్ ఫెస్టివల్' నిర్వహించనుంది. ఎస్‌యూవీలు, సెడాన్‌లు, ఏఎంజి కార్లు డ్రైవ్ అనుభవించేందుకు ప్రత్యేక ట్రాక్‌లను కూడా ఏర్పాటు చేస్తోంది. ఈ ప్రచారం మాధ్యమంగా మెర్సిడెస్-బెంజ్ భారతీయ లగ్జరీ కార్ మార్కెట్‌ను మరింతగా విస్తరించనుంది.

## బీఎండబ్ల్యూ ప్రీమియం కార్లపై పన్ను తగ్గింపు మద్దతుగా నిలుస్తుంది



జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న తాజా పన్ను రేటు సవరణ నిర్ణయాన్ని బీఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్ మరియు సీఈఓ శ్రీ హర్దీప్ సింగ్ బ్రార్ అభినందించారు. ప్రీమియం కార్లపై 40% జీఎస్టీ (అదనపు సెస్ లేకుండా) నిర్ణయం పరిశ్రమకు ఊతమిస్తుందని, ఆటో పార్ట్స్‌పై 18% ఒకే రేటు సరఫరా గొలుసు మెరుగుదలకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. 5% జీఎస్టీ రేటు బిఇవి కార్లపై కొనసాగడాన్ని స్వాగతిస్తూ, ఇది భారతదేశంలో విద్యుత్ వాహనాల మార్పును ప్రోత్సహించేందుకు సహాయపడుతుందని తెలిపారు. 350 సిసి కంటే తక్కువ సామర్థ్య ఉన్న ప్రీమియం బైకులపై 18% జీఎస్టీ తగ్గింపు డిమాండ్‌ను పెంచుతుందని, అయితే 350 సిసి పైగా బైకులపై 40% జీఎస్టీ పెంపు మధ్యస్థాయి, హైఎండ్ సెగ్మెంట్‌ను ప్రభావితం చేయొచ్చని అన్నారు. మొత్తంగా, ఈ జీఎస్టీ మార్పులు వినియోగదారులకు లాభదాయకమవుతాయని, ఫెస్టివ్ సీజన్‌లో అమ్మకాలు మళ్లీ ఊపందుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇండియాలో అందుబాటులో హాన్స్‌గ్రోహే రైండాన్స్ అలైవ్



ప్రముఖ జర్మన్ బ్రాండ్ హాన్స్‌గ్రోహే తన నూతన షవర్ సిరీస్ "రైండాన్స్ అలైవ్" ను భారత మార్కెట్‌కు తీసుకువచ్చింది. ఈ సిరీస్ మూడు ప్రత్యేకమైన స్ప్రే మోడ్‌లు ం పౌడర్‌రెయిన్, రెయిన్ ఎయిర్, మసాజ్‌తో కూడి, మెష్-ఎఫెక్ట్ డిజైన్‌తో అందాన్ని, ఆరోగ్యాన్ని, మరియు నీటి పొదుపును సమన్వయం చేస్తుంది. 2025 లో ఐఎఫ్ గోల్డ్ అవార్డు గెలిచిన ఈ ఉత్పత్తి, పునర్నిర్మాణం చేయదలచిన భారతీయ బాత్రూమ్‌లకు అనువుగా రూపొందించబడింది. ఈ సిస్టమ్ తక్కువ నీటిని వినియోగించి, అధిక నాణ్యతను కలిగించి, శక్తి ఆదా చేస్తుంది. దేశవ్యాప్తంగా 200 హాన్స్‌గ్రోహే ప్రీమియం ఔట్‌లెట్లలో ఇది అందుబాటులో ఉంది.

## ఐఫోన్ లుక్‌తో ఐటెల్ ఏ90 శక్తివంతమైన స్మార్ట్‌ఫోన్

ఐటెల్ తన తాజా ఏ90 లిమిటెడ్ ఎడిషన్ స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది, ఇది మిలిటరీ గ్రేడ్ మన్నిక (ఎంఐఎల్-ఎస్ టిడి-810హెచ్), ఐపీ54 రేటింగ్‌తో నీరు, ధూళి, పడిపోయే ప్రమాదాలనుంచి రక్షణ కలిగి ఉంటుంది. కేవలం ₹6,399 ధరకు అందుబాటులో ఉన్న ఈ ఫోన్, స్టైలిష్ ఐఫోన్‌లా కనిపించే కెమెరా డిజైన్, 6.6 అంగుళాల 90హెచ్జెడ్ హెచ్డిం డిస్‌ప్లే, 13ఎంపీ కెమెరా, 5000ఎమ్ఏహెచ్ బ్యాటరీ, మరియు ఆవిష్కరణాత్మక ఏఐ అసిస్టెంట్ "ఐవానా"తో వస్తోంది. 3జిబి మరియు 4జిబి ర్యామ్ వేరియంట్లలో లభించే ఈ ఫోన్, అద్భుతమైన పనితీరు, మన్నిక, మరియు ఆకర్షణీయమైన ధరలతో యూత్‌ను ఆకట్టుకుంటోంది.




## టాటా మోటార్స్ ఆరోగ్య యోజనతో 6.6 లక్షల ప్రాణాలుకు జీవం



జాతీయ పోషణ వారాన్ని పురస్కరించుకొని, టాటా మోటార్స్ తన ఆరోగ్య కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా 6.66 లక్షల మందికి ఆరోగ్య మరియు పోషణ సేవలు అందించింది. ఈ కార్యక్రమం ద్వారా తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో 87% కోలుకోలేభ్యం సాధించగా, మహిళలలో రక్తహీనతను 80% తగ్గించడంలో విజయవంతమైంది. జంషెడ్‌పూర్, ముంబై, సానంద్, లక్నో వంటి ప్రాంతాల్లో అమలు చేసిన "ఆరోగ్యం" మరియు "ఆరోగ్యసంపన్న" ప్రాజెక్టుల ద్వారా పట్టణ బస్తీల్లో ఉన్న ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించబడుతున్నాయి. టాటా మోటార్స్ స్వచ్ఛంద సంస్థలతో కలిసి ప్రభుత్వ పథకాల అనుసంధానంతో దేశవ్యాప్తంగా ఆరోగ్య పరిరక్షణకు మద్దతు ఇస్తోంది, దీని ద్వారా స్థిరమైన సామాజిక మార్పు సాధ్యమవుతోంది.

## ఈ పండుగ కాలంలో సైబర్ మోసాల నుంచి మీరే కాపాడుకోండి

పండుగల సీజన్‌లో ఆన్‌లైన్ డీల్స్ ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, సైబర్ మోసాలకు దారితీసే అవకాశం కూడా అధికంగా ఉంటుంది. ఫెడ్ఎక్స్ అందించిన సూచనల ప్రకారం, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదు, అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే షాపింగ్ చేయాలి. బ్యాంకులు లేదా షాపింగ్ సైట్ల పేరుతో వచ్చే ఫేక్ మెసేజులు, క్యూఆర్ కోడ్‌లు, లేదా డెలివరీగా వచ్చిందని చెప్పే నకిలీ కాల్స్ ను గుర్తించి జాగ్రత్తగా వ్యవహరించాలి. ఓటీపీలు, పాస్‌వర్డులు ఇతరులతో పంచుకోకూడదు. "రుకో, ఆలోచించండి, ఆక్షన్ లో!" అనే నాణెమెత్తిన నినాదంతో ఈ పండుగ సీజన్ ను సురక్షితంగా ఆస్వాదించండి.

## జీ తెలుగు నాటకాలు ఇక రోజూ, ఎప్పటికీ వినోదమే!




జీ తెలుగు తన టాప్ రేటెడ్ సీరియల్స్‌ను వారం పొడవునా ప్రసారం చేయనున్నట్టు ప్రకటించింది. ఇకపై నిండు నూరేళ్ల సవాసం, పడమటి సంధ్యారాగం, లక్ష్మీ నివాసం, మేఘసందేశం, జయం, చామంతి వంటి ప్రాధాన్యత కలిగిన ప్రైమ్ టైమ్ సీరియల్స్ సోమవారం నుంచి ఆదివారంవరకు అదే సమయాల్లో ప్రసారమవుతాయి. ఆదివారాలు మధ్యాహ్న కార్యక్రమాలకు విరామం ఇచ్చి, ప్రైమ్ టైమ్ కి మరింత బలం చేకూరుస్తూ, ప్రేక్షకులకు అపరిమిత వినోదాన్ని అందించనున్నది.

## కోరోమాండెల్ 1000వ గ్రోమోర్ రిటైల్ స్టోర్ ప్రారంభం



కోరోమాండెల్ ఇంటర్నేషనల్ తన 1000వ గ్రోమోర్ రిటైల్ స్టోర్‌ను మహారాష్ట్రలోని కష్టి గ్రామంలో ప్రారంభించింది. 'అప్లా గ్రోమోర్' మేగా స్టోర్ 25 గ్రామాల 15,000 కంటే ఎక్కువ రైతులకు సమగ్ర వ్యవసాయ పరిష్కారాలు, సలహాలు, డిజిటల్ ఫార్మింగ్ టూల్స్ అందిస్తుంది. 2007లో ప్రారంభించిన ఈ రిటైల్ నెట్‌వర్క్ ఇప్పటి వరకు 5 రాష్ట్రాలలో 3 మిలియన్ రైతులను సేవలందిస్తోంది. మైగ్రోమోర్ యాప్‌తో సహా ఆధునిక సాంకేతికతను వినియోగించి, రైతుల ఉత్పాదకతను పెంచే విధంగా ఇది పనిచేస్తుంది. కోరోమాండెల్ రిటైల్ నెట్‌వర్క్‌ను వచ్చే 2 సంవత్సరాలలో రెండింతలు పెంచాలని ప్రణాళికలు ఉన్నాయి.

## ప్రత్యేక తెలుగు చిత్రాలతో జీ సినిమాలు 9వ వార్షికోత్సవం




జీ సినిమాలు తన 9వ వార్షికోత్సవాన్ని తెలుగు ప్రేక్షకులకు అద్భుతమైన బ్లాక్‌బస్టర్లతో మరియు కొత్త ప్రీమియర్స్‌తో జరుపుకుంటోంది. 'దిల్ పై సూపర్ హిట్' నుంచి 'ప్రేమతో' అనే హృదయ స్పర్శక గుర్తింపుగా రీబ్రాండ్ అయ్యి, ప్రేక్షకులతో మరింత ఘనంగా కనెక్ట్ అవుతోంది. జీ సినిమాలు 54 మిలియన్ ప్రేక్షకుల్ని వారం వారీగా ఆకర్షిస్తూ, 24% మార్కెట్ షేర్‌ను సాధించింది. ప్రఖ్యాత చిత్రాలు మరియు తాజా హిట్ సినిమాలు కలిపి విస్తృతమైన సినిమాల పుస్తకాన్ని అందిస్తోంది. అర్ధ శతాబ్ద కాలంగా ప్రేక్షకుల మనసు దోచిన జీ సినిమాలు, తమ విజయగాథను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉంది. హనుమాన్, భగవంత్ కేసరి, సంక్రాంతికి వస్తున్నం, తండేల్, సరిపోద శనివరం, కల్కి 2898 AD మరియు భైరవం వంటి ఇటీవలి బ్లాక్‌బస్టర్‌ల మిశ్రమాన్ని ఈ ఛానెల్ కలిగి ఉంది, అలాగే మిత్ర మండలి, సింగిల్, కిష్కిందపురి మరియు ఇతర రాబోయే టైటిల్స్‌తో పాటు. ఈ కొనుగోళ్లు జీ సినిమాలు యొక్క ప్రస్తుత లైబ్రరీకి అనుబంధంగా ఉన్నాయి, ఆరెంజ్, స్టాలిన్, హిట్లర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లి చెట్టు మరియు అతను వంటి దాదాపు పదిహేను ప్రియమైన క్లాసిక్‌లు, ఇతర సినిమాలతో పాటు ప్రేక్షకులకు విస్తృత శ్రేణి వీక్షణ ఎంపికలను అందిస్తాయి.



"జీవితం అంటే ఒక్క బరువు కాదు, అది ఒక సమరమైంది."
అన్నా భౌ సత్య



"సమాజం ఎదగాలంటే అందరూ కలిసి పనిచేయాలి."
బెజవాడ గోపాల రెడ్డి



"దేశాభిమానానికి భాష, జాతి పరిమితి ఉండదు."
సి. రాజగోపాలాచారి

# ప్రజలకు దసరా, దీపావళికి బంపర్ బొనాంజా

- జీఎస్టీ కౌన్సిల్ సంచలన నిర్ణయాలు
- జీఎస్టీ స్లాబ్స్‌ను ఎత్తేసి.. రెండే తెరపైకి
- 22నుంచి అమల్లోకి తీసుకురాబోతోంది కేంద్రం
- కొత్త శ్లాబులతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట
- వివరాలు మీడియాకు వివరించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ: దసరా, దీపావళికి ముందు ప్రజలకు భారీ రిలీఫ్ ఉంటుందని ఎర్రకోట సాక్షిగా చెప్పిన ప్రధాని మాటలను నిజం చేస్తూ.. జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులు, సామాన్య-మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగేలా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకున్న జీఎస్టీ స్లాబ్స్ ఎత్తేసి.. రెండే రెండింటిని తెరపైకి తీసుకొస్తూ జీఎస్టీ కౌన్సిల్ సంచలన నిర్ణయం తీసుకుంది. 12, 28 శాతం జీఎస్టీ శ్లాబులను రద్దు చేసింది. 5, 18 శాతం రేట్లతో రెండు అంచెల జీఎస్టీ విధానానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. జీఎస్టీ తగ్గింపు కోసం కేంద్రం ప్రతిపాదించిన సంస్కరణల గురించి చర్చించడానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన బుధవారం (సెప్టెంబర్ 3) 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైంది. ఈ భేటీలో కేంద్ర ప్రతిపాదించిన సంస్కరణల గురించి కూలంకషంగా చర్చించిన కౌన్సిల్.. పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. జీఎస్టీ పన్ను రేట్లను రెండు శ్లాబులకు (5 శాతం, 18 శాతం) తగ్గించాలన్న కేంద్రం ప్రతిపాదనకు కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో 12, 18 జీఎస్టీ శ్లాబులు రద్దు అయ్యాయి. 5, 18 శాతం జీఎస్టీ శ్లాబులు కొనసాగనున్నాయి. అలాగే, హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్?పై జీఎస్టీ రద్దుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. లగ్జరీ వస్తువులపై 40 శాతం జీఎస్టీ విధించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. 2025, సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ స్లాబులు అమ్మల్లోకి వస్తాయని ప్రభుత్వం తెలిపింది.జీఎస్టీ కౌన్సిల్ సమావేశం అనంతరం మీటింగ్ వివరాలను మంత్రి నిర్మలా సీతారామన్ మీడియాకు వెల్లడించారు. రెండు అంచెల (5, 18) జీఎస్టీ విధానానికి జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపిందని చెప్పారు. 12, 28 శాతం శ్లాబులను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. కొత్త శ్లాబులతో పేదలు, మధ్య తరగతి ప్రజలకు ఊరట కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పాలా ఆహార పదార్థాలపై సున్నా శాతం జీఎస్టీ విధించామని తెలిపారు. పేదలు, సామాన్యులు అధికంగా వాడే వస్తువులను 5 శాతం శ్లాబులలోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. 2025, సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ స్లాబులు అమ్మలోకి వస్తాయని తెలిపారు.అలాగే, అన్ని రకాల వ్యక్తిగత, జీవిత బీమా ఇన్సురెన్స్?లకు జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఇన్సురెన్స్ లపై ప్రస్తుతమున్న 18 శాతం జీఎస్టీ పూర్తిగా రద్దు చేశామని తెలిపారు. వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ 12 నుంచి 5 శాతానికి తగ్గించామని చెప్పారు. వేడేక, మార్బుల్, గ్రానైట్?ను 5 శాతం జీఎస్టీ శ్లాబులోకి తీసుకొచ్చామన్నారు.సిమెంట్?పై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించామన్నారు. క్యాన్సర్ సహా 33 ప్రాణాధార ఔషధాలపై జీఎస్టీని 12 నుంచి సున్నాకు తగ్గించామని పేర్కొన్నారు. 350 సీసీ కంటే తక్కువ కెపాసిటీ ఉన్న లోకల్ బైకులపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి కుదించామని చెప్పారు. ఫర్టిలైజర్స్, ఎరువులపై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించామని తెలిపారు. పునరుత్పాదక ఇంధన పరికరాలపై జీఎస్టీ 12నుంచి 5 శాతానికి కుదించామని వెల్లడించారు. ఆటో మొబైల్ పరికరాలపై జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి తగ్గించామని తెలిపారు. ఆరోగ్యానికి హాని కలిగించే పాన్ మసాలా, సిగరెట్, గుట్కా, పొగాకు ఉత్పత్తులు, నాన్ ఆల్కహాలిక్ బేవరేజ్?స్?పై 40 శాతం జీఎస్టీ విధించామని చెప్పారు. కార్బొనేటెడ్ కూల్ డ్రింక్స్, జ్యూసులపై 40 శాతం జీఎస్టీ విధించామన్నారు. బ్రీవరీస్‌లపై జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి కుదించామని తెలిపారు. అన్ని టీవీలపై జీఎస్టీ 18 శాతం విధించామని చెప్పారు.ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది : ప్రస్తుతం నాలుగు శ్లాబులు ఉన్నాయి. 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం తో శ్లాబులు ఉన్నాయి. తాజాగా జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయంతో 5 శాతం, 18 శాతం శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఫలితంగా కోట్లాది మందికి లబ్ధి చేకూరనుంది. సెప్టెంబర్ 22 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుంది. నిత్యవసర వస్తువులు: తలనూనె, షాంపూ, టూత్పేస్ట్, సబ్బులు, టూత్రేష్, షేవింగ్ క్రీమ్ లపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా.. ప్రస్తుతం 5 శాతానికి తగ్గించారు.పాల ఉత్పత్తులు: వెన్న, నెయ్యి, మజ్జిగ, పాల ఉత్పత్తులు, ప్రీ- ప్యాకేజ్డ్ నమ్కిన్, భుజియా, మిక్చర్, వంట సామగ్రి, పాలసీసాలు, డైపర్లు, కుట్టుమిషన్లపై 12 శాతం నుంచి 5 శాతానికి కుదించారు.ఆరోగ్య సంరక్షణ: వ్యక్తిగత బీమా, ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ మినహాయించారు. గతంలో వీటిపై 18శాతం జీఎస్టీ విధించిన కేంద్ర సర్కార్ దాన్ని సున్నాకు కుదించింది. థర్మామీటర్, మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నోస్టిక్ కిట్లు, గ్లూకోమీటర్, కళ్లజోళ్లపై ఇక నుంచి కేవలం 5 శాతం జీఎస్టీ వసూలు చేయనున్నారు.వాహనాలకు సంబంధించినవి: పెట్రోల్, పెట్రోల్ హైబ్రిడ్, 1200 సీసీ లోపు ఇంజిన్ సామర్థ్యం గల ఎల్పీజీ, సీఎన్జీ కార్లు, డీజిల్, 1500 సీసీలోపు గల డీజిల్ హైబ్రిడ్ కార్లు, త్రిచక్ర వాహనాలు, 350 సీసీ సామర్థ్యం కలిగిన బైక్స్, రవాణా కోసం వాడే మోటారు వాహనాలపై గతంలో 28 శాతం జీఎస్టీ విధించగా తాజాగా 18 శాతానికి తగ్గించారు.విద్య: మ్యాప్లు, చార్టులు, గ్లోబ్లు, పెన్సిళ్లు, షార్పనర్లు, క్రేయాన్స్, ప్యాస్టెల్స్, ఎక్సర్సైజ్ పుస్తకాలు, నోట్బుక్స్, ఎరేజరుపై జీఎస్టీ మినహాయించారు.వ్యవసాయ రంగం: ట్రాక్టర్ టైర్లు, విడిభాగాలు, ట్రాక్టర్లు, స్పెసిఫైడ్ బయో పెస్టిసైడ్స్, మైక్రో న్యూట్రియంట్స్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ, స్ప్రింక్లర్లు, వ్యవసాయ పరికరాలపై 5 శాతం మాత్రమే జీఎస్టీ విధిస్తారు.విద్యుత్తు గృహోపకరణాలు: ఏసీలు, టీవీలు (32 అంగుళాల పైబడిన), మానిటర్లు, ప్రొజెక్టర్లు, డిష్ వాషింగ్ మెషీన్లపై గతంలో 28 శాతం జీఎస్టీ విధించగా.. ప్రస్తుతం 18 శాతానికి తగ్గించారు.

# ట్రంప్.. టారిఫ్ వార్ ముగించండి

## క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని శశిథరూర్ ఆందోళన



న్యూఢిల్లీ : ప్రపంచానికి అత్యవసరమైన భారత్-అమెరికా వ్యూహాత్మక బంధాన్ని కాపాడేందుకు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని ముగించాలని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సూచించారు. అమెరికా అధ్యక్షుడు న్యూఢిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ కూటమి బలహీనపడిపోతుందని ఆయన హెచ్చరించారు. ఓ ఆంగ్లపత్రికకు రాసిన వ్యాసంలో ఈ అంశాలను ప్రస్తావించారు. ఫలితంగా ప్రాంతీయ భద్రతలో అస్థిరత ఏర్పడటమే కాకుండా.. భారత్ అమెరికా వ్యతిరేక కూటమిలోని రష్యా, చైనాకు దగ్గరవుతుందన్నారు. వ్యూహాత్మక స్వతంత్ర వైఖరి అనేది సార్వభౌమాధికారమని అమెరికా గుర్తించాలన్నారు."భారత్ కేవలం వాణిజ్య భాగస్వామే కాదు. అది ఇండో-పసిఫిక్లో నిర్ణయాత్మక పాత్ర పోషించే దేశం. న్యూఢిల్లీని దూరం చేసుకొంటే క్వాడ్ బలహీనపడే ప్రమాదం ఉంది. ఈ కూటమి సదస్సును భారత్ త్వరలో నిర్వహించనుంది. ఏ దేశమైన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకొంటుంది. తమ ఇంధన సరఫరాదారుల ఎంపిక.. లేదా ఆయుధ కొనుగోళ్లను విషయంలో భారత్ను శిక్షించడం సరికాదు. అవి ప్రతికూల ప్రభావం చూపుతాయి" అని థరూర్ పేర్కొన్నారు.భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటానికి ఆయన కొన్ని ప్రతిపాదనలు చేశారు. భారత్ లేబర్ మార్కెట్ను ప్రభావితం చేసే విధించిన టారిఫ్లను తొలగించడం, చర్చలను వేగవంతం చేయడం, అత్యున్నత స్థాయిలో దౌత్యాన్ని వేగవంతం చేయడం వంటివి పాటించాలన్నారు.

**ఇంకా పూర్తి మోత మోగలే :** అంతకుముందు థరూర్ అల్ అరేబియా ఇంగ్లిష్తో మాట్లాడుతూ భారత్ 200ఏళ్ల పరాయి పాలనను మర్చిపోయి.. విధానాల తయారీలో విదేశీ జోక్యాన్ని అనుమతించే పరిస్థితి లేదన్నారు. ఈ టారిఫ్ల పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు.

# జిఎస్టి సంస్కరణలు చారిత్రాత్మకం

- ప్రజల జీవితాలను మెరుగుపరుస్తుందన్న ప్రధాని మోడీ
- వ్యాపార నిర్వహణ అందరికీ సులభతరం
- రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు
- నూతన జీఎస్టీ సంస్కరణలపై స్పందించిన విపక్షాలు

న్యూఢిల్లీ : సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ధరల భారం దించుతూ జీఎస్టీ మండలి తీసుకున్న నిర్ణయంపై ప్రముఖులు స్పందిస్తున్నారు. ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అంటూ కొనియాడారు. ఈ సంస్కరణలు పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ సైతం దీనిని స్వాగతించింది.

జీఎస్టీ సంస్కరణలు పౌరులన జీవితాలను మెరుగుపరుస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆమోదించిన మార్పులతో వ్యాపార నిర్వహణ అందరికీ సులభతరం అవుతుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యంగా చిరు వ్యాపారులు, రైతులు, మధ్యతరగతి, మహిళలు, యువతకు మేలు కలుగుతుందన్నారు. సామాన్య ప్రజల జీవితాలను మెరుగుపరచడం, ఆర్థికరంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై స్థూలంగా ఒక ప్రతిపాదనను కేంద్రం రూపొందించిందన్నారు. కేంద్రం-రాష్ట్రాల భాగస్వామ్యం ఉండే జీఎస్టీ మండలి ఉమ్మడిగా దీనిపై నిర్ణయం తీసుకోవడం ఆనందదాయకమని ప్రధాని రాసుకొచ్చారు.

**చారిత్రాత్మక నిర్ణయం :** అమిత్ షా జీఎస్టీ సంస్కరణలు చారిత్రాత్మక నిర్ణయమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. పన్ను రేట్లను తగ్గించడం చారిత్రక నిర్ణయం అని అభివర్ణించారు. జీఎస్టీ వ్యవస్థను సరళీకృతం చేయడం ద్వారా, సాధారణ పౌరులపై భారాన్ని తగ్గించి, చిన్న వ్యాపారుల వ్యాపార సౌలభ్యానికి పెద్ద ప్రోత్సాహాన్ని కల్పిస్తాయన్నారు. వస్తువులు, సేవల పన్ను రిజిస్ట్రేషన్ పథకాన్ని ప్రవేశపెట్టాలనే జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాన్ని ఆయన ప్రశంసించారు. ఈ మేరకు ఆయన ఎక్స్లో పోస్ట్ చేస్తూ ఇలా అన్నారు. 'ప్రధాని మోదీ తాను చేసే దానికి కట్టుబడి ఉన్నారు. జీఎస్టీ రేటు తగ్గింపులు, ప్రక్రియ సంస్కరణల చారిత్రక నిర్ణయం. ఇది పేద, మధ్యతరగతికి భారీ ఉపశమనం కలిగిస్తుంది' అని అన్నారు.రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ కూడా స్పందిస్తూ, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్లను ప్రశంసించారు. మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం అన్ని రంగాలకు ఉపశమనం కలిగించడానికి జీఎస్టీ సంస్కరణలను ప్రకటించిందన్నారు. ముఖ్యమైన వస్తువులపై పన్ను రేట్లు తగ్గించడంతో వ్యాపార సౌలభ్యాన్ని మరింత బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ కింద భారత స్వావలంబనను పెంచుతుందని తెలిపారు.

**జీఎస్టీ సంస్కరణలపై కాంగ్రెస్ స్పందన :** ఇది ఉండగా జీఎస్టీ సంస్కరణల గురించి కాంగ్రెస్ నాయకులు స్పందించారు. 'వివిధ వస్తువుల రేట్ల తగ్గింపు స్వాగతించదగినది కానీ ఎనిమిది సంవత్సరాలుగా చాలా ఆలస్యం జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిదంబరం అన్నారు. జీఎస్టీ రూపకల్పన, రేట్లకు వ్యతిరేకంగా గత ఎనిమిది సంవత్సరాలుగా మేం పోరాడుతున్నాం. కానీ మా విన్నపాలు పట్టించుకోలేదు' అని ఆయన ఎక్స్లో పోస్ట్ చేశారు. ఇదిలా ఉండగా జీఎస్టీ సంస్కరణల గురించి ఆల్ ఇండియా తృణముల్ కాంగ్రెస్ కూడా తీవ్రంగా స్పందించింది. 'ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి తర్వాత సాధించిన సామాన్య ప్రజల విజయం' అని అభివర్ణించింది.

**జీఎస్టీ సంస్కరణలపై ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల స్పందనలు :** జీఎస్టీ సంస్కరణలకు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించారు. 'జీఎస్టీ సంస్కరణలు నిజంగా ప్రశంసనీయం. ఈ పరివర్తన చర్యలు పౌరుల జీవతాలను, వ్యాపారాలను సులభతరం చేస్తాయి'అని ఉత్తర్రప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, మరింత సమగ్రంగా మార్చడానికి ఈ సంస్కరణలు ఉపయోగపడతాయన్నారు.



**ఇచ్చిన హామీని నెరవేర్చారు: రేఖాగుప్తా, ఢిల్లీ సీఎం :** 'స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ జీఎస్టీ తదుపరి తరం సంస్కరణలను తీసుకువస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చారు. దేశంలోని సామాన్య ప్రజలకు దీపావళి బహుమతి అందించారు. ఈ నిర్ణయం వల్ల సామాన్యుల జీవితం సౌకర్యవతంగా ఉంటుంది' అని పేర్కొన్నారు.

**సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం:** చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి 'జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తున్నాం. దీంతో రైతుల నుంచి వ్యాపారుల వరకు సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రతి భారతీయుడికి మెరుగైన జీవన నాణ్యతను నిర్ధారిస్తాయి' అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మోదీ, నిర్మలాసీతారామన్కు అభినందనలు తెలిపారు.

**మరిన్ని సంస్కరణలు అవసరం:** ఆనంద్ మహీంద్రా, మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ భారత ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచేందుకు, పెట్టుబడులను పెంచడానికి మరిన్ని వేగవంతమైన సంస్కరణలు అవసరమని మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా కోరారు. 'లేవండి, మేల్కొనండి, లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి' అనే స్వామి వివేకానంద పిలుపును ఉద్బోధిస్తూ ఆయన ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు. ప్రపంచంలో తన స్వరాన్ని పెంపొందించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని అభివర్ణించారు.

# 8 ఏళ్ల తర్వాత జీఎస్టీపై కేంద్రం యూటర్న్

## కాంగ్రెస్ నేతలు చిదంబరం, జైరాం రమేష్ ఘాటు వ్యాఖ్యలు



ఢిల్లీ: వస్తుసేవల పన్నుపై కేంద్ర ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవలో వెళ్లిందని కేంద్ర మాజీ మంత్రి చిదంబరం విమర్శించారు. ఆ తప్పును గ్రహించి తాజాగా యూటర్న్ తీసుకుందని అన్నారు. ఈనెల 22 నుంచి 5, 18 శాతాల శ్లాబులు తీసుకొస్తున్నామని ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో చిదంబరం స్పదించారు. 'జీఎస్టీ హేతుబద్ధీకరణ, రేట్లు తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ, ఈ నిర్ణయం తీసుకోవడానికి 8 ఏళ్లు పట్టడం చాలా ఆలస్యమే' అని పేర్కొన్నారు. జీఎస్టీ రూపకల్పన సరిగా లేదని కాంగ్రెస్ సహా పలువురు ఆర్థికవేత్తలు గతంలోనే ప్రశ్నించారని వ్యాఖ్యానించారు. మధ్యతరగతి, పేద ప్రజలు ఈవిషయంపై గొంతెత్తినా ప్రభుత్వం వినిపించుకోలేదని ఆరోపించారు.జీఎస్టీ ఎల్లప్పుడూ 'గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్'లా ఉండాలని చిదంబరం ఆకాంక్షించారు. తాజా నిర్ణయంతో పేద, మధ్యతరగతి వర్గాలకు కొంత ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. లోపభూయిష్టమైన జీఎస్టీ డిజైన్, సంక్లిష్ట శ్లాబులను ప్రభుత్వం, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పలుమార్లు సమర్థించుకున్నారని చెప్పారు. నిన్నటి మార్పులకు వారే చప్పట్లు కొట్టుకోవడం గమనించాల్సిన విషయమన్నారు. వృద్ధి మందగించడం, గృహ రుణాలు పేరుకుపోవడం, పొదుపు క్షీణించడం, బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, ట్రంప్ టారిఫ్లే జీఎస్టీ రేట్ల మార్పునకు కారణమా? అని ప్రశ్నించారు. అసలైన జీఎస్టీ 2.0 కోసం ఎదురుచూస్తున్నానని కాంగ్రెస్కు చెందిన మరో సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. జీఎస్టీ 1.5 సంస్కరణలు బాగున్నాయన్నారు. తమ ఆదాయాలను రక్షించుకోవడానికి మరో ఐదేళ్లు పరిహారం పొడిగించాలని రాష్ట్రాలు చేస్తున్న డిమాండ్ ఇంకా మిగిలేఉందని గుర్తు చేశారు. నూతన జీఎస్టీ ప్రైవేటు పెట్టుబడులకు ఊతమిస్తుందా? ఎంఎస్ఎంఈలపై భారాన్ని తగ్గిస్తుందా? అనే ప్రశ్నలకు కాలమే సమాధానమివ్వాలన్నారు. జీఎస్టీ 1.0 తుది అంకానికి చేరిందనే విషయాన్ని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఎట్టకేలకు గుర్తించారన్నారు. 2017లోనే కాంగ్రెస్ దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిందని చెప్పారు. మంచి సులభతర పన్ను కాస్తా వృద్ధిని అణిచివేసే పన్నుగా మారుతుందని తాము అప్పట్లోనే హెచ్చరించామని తెలిపారు.

# చెట్లు నరకడం వల్లే ఈ దుస్థితి

## వరదలపై కేంద్ర, రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు



న్యూఢిల్లీ: ఈ ఏడాది ఉత్తర భారత్ అంతటా వరదలు బీభత్సం సృష్టించాయి. క్లౌడ్ బరస్టు జరగడం.. కొండచరియలు విరిగిపడడంతో ఆస్తి, ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ఎక్కువగా హిమాచల్ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలు భారీ నష్టాన్ని చూశాయి. ఇక తాజాగా దేశ రాజధాని ఢిల్లీని కూడా భారీ వరదలు ముంచెత్తాయి. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో ఉన్నాయి. ప్రజలు శిబిరాలకు వెళ్లి ఆశ్రయం పొందుతున్నారు.కొండల్లో అక్రమంగా చెట్లు నరికివేయడం వల్లే ఈ వరదలకు కారణం అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉత్తర భారతదేశంలోని అనేక రాష్ట్రాలు తీవ్ర వరద తీవ్రతను ఎదుర్కొన్నాయని.. నాలుగు దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా పంజాబ్ దారుణమైన వరదను ఎదుర్కొంటోందని న్యాయస్థానం పేర్కొంది. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్లో అపూర్వమైన కొండచరియలు విరిగిపడడం వీడియోల్లో చూశామని.. ఈ వీడియోల్లో ఎక్కవగా కలప కనిపించిందని తెలిపారు. ఈ వరదలకు ప్రధాన కారణం.. అక్రమంగా చెట్టు నరికివేయడం వల్లే ఇదంతా జరుగుతుందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్రాలకు నోటీసులు జారీ చేశారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్కు నోటీసులు ఇచ్చారు. రెండు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్లో అపూర్వమైన కొండచరియలు విరిగిపడడం వీడియోల్లో చూశామని..భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్.గవాయ్ కోరారు.ఈ ఏడాది హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్, పంజాబ్లో క్లౌడ్ బరస్టు ఎక్కువగా జరిగాయి. దీంతో ఆస్తి, ప్రాణ నష్టం చాలా ఎక్కువగా జరిగింది. ప్రస్తుతం ఢిల్లీలో వరదలు ముంచెత్తాయి. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. ఇళ్లల్లోకి నీళ్లు వచ్చేశాయి. జనజీవనం స్తంభించి పోయింది.

# అగ్రరాజ్యాన్ని భయపెడుతున్న చైనా 'సాల్ట్ టైఫూన్

- 80 దేశాల్లో 200 కంపెనీలే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తున్న వ్యవస్థ
- ఇప్పటికే అపహరించిన డేటాతో కమ్యూ నికేషన్స్ నెట్వర్క్లోకి సాల్ట్ టైఫూన్




బీజింగ్ః టెక్నాలజీలో ఎంతో ముందున్నామని చెప్పుకొనే అమెరికానే చైనాకు చెందిన ఓ పేరు భయపెడుతోంది. అదే 'సాల్టైఫూన్' ..! ఈ సైబర్ముఠా చేసిన అనియంత్రిత దాడి లో అమెరికా లోని ప్రతిఒక్క పౌరుడి డేటా చైనా చేతిలోకి వెళ్లి ఉంటుందని భద్రతా నిపుణులు భయపడుతున్నారు. దాదాపు ఏడాది పాటు దీనిపై దర్యాప్తు చేసిన నిపుణులు పలు కీలక విషయాలను గత వారం ఓ ప్రకటన రూపంలో బయటపెట్టారు. దీనిపై కెనడా, ఫిన్లాండ్, జర్మనీ, ఇటలీ, జపాన్, స్పెయిన్ దేశాలు సంతకాలు చేశాయి. సాల్ట్ టైఫూన్ ముఠా 2019 నుంచి దాదాపు 80 దేశాల్లో 200 కంపెనీలను లక్ష్యంగా చేసుకొని పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆ ముఠా ఇప్పటికే ప్రతి అమెరికన్ నుంచి సమాచారం దొంగిలించి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది చైనా హ్యాకింగ్ సామర్థ్యాలను తెలియజేస్తోందని పేర్కొన్నారు.'సాల్ట్ టైఫూన్' గత కొన్నేళ్లుగా, అత్యంత సమన్వయ దాడి చేస్తోందని వెల్లడించారు. అది దాదాపు అర్ధ డజను టెలీ కమ్యూనికేషన్స్ కంపెనీల్లోకి చొరబడిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు తాము అర్థం చేసుకొన్న దానికంటే ఈ దాడి చాలా పెద్దదిగా ఉండే అవకాశం ఉందన్నారు. ప్రత్యర్థుల సైబర్ సామర్థ్యాలను అంచనా వేయడానికి కూడా చైనా ఉపయోగిస్తోంది.ఇప్పటికే అపహరించిన డేటాతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కమ్యూ నికేషన్స్ నెట్వర్క్కి 'సాల్ట్ టైఫూన్' చొరబడేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. దీంతో రాజకీయ నాయకులు, గూఢచారులు, ఉద్యమకారులు వంటి వారిని ట్రాక్ చేయగలదని చెప్పారు.ఆ అణు క్షిపణి పరిధి 20,000 కి.మీ.ఈ హ్యాకర్ల ముఠాకు చైనా ప్రభుత్వం నుంచి నిధులు అందుతున్నాయని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ప్రభుత్వ రవాణ, లాడ్జింగ్, మిలిటరీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నెట్వర్క్ను ఇది లక్ష్యంగా చేసుకుంటోంది. ఈ దాడి పూర్తిగా అనియంత్రిత విధానంలో అన్నింటినీ లక్ష్యంగా చేసుకొంటుందని బ్రిటిష్, అమెరికన్ అధికారులు వెల్లడించారు.సాల్ట్ టైఫూన్ దాడితో తమ హ్యాకింగ్ సామర్థ్యాలను ఇతరులకు తెలియజేయడంతో పాటు.. ప్రత్యర్థుల సైబర్ సామర్థ్యాలను అంచనా వేయడానికి కూడా చైనా ఉపయోగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా తమ టార్గెట్ల కమ్యూనికేషన్స్, కదలికలను ఓ కంట కనిపెట్టడమే బీజింగ్ లక్ష్యంగా ఉంది. సాల్ట్ టైఫూన్ బృందం ఫోన్ కాల్స్ను కూడా వినడం, సమాచారం దొంగిలించి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.అది దాదాపు అర్ధ డజను టెలీ కమ్యూనికేషన్స్ కంపెనీల్లోకి చొరబడిందని పేర్కొన్నారు. ఎన్క్రిప్టెడ్ సందేశాలను చదవడం వంటివి చేయగలదని ది సెనెట్ ఇంటెలిజెన్స్ కమిటీకి చెందిన సెనెటర్ మార్క్ వార్నర్ పేర్కొన్నారు. ఈ ముఠాకు మూడు కంపెనీలతో సంబంధాలున్నట్లు నిపుణులు పేర్కొన్నారు. వీటికి చైనా సైన్యం, పౌర నిఘా ఏజెన్సీలతో సంబంధాలున్నాయి. అయితే ఈ ఆరోపణలపై లండన్లోని చైనా దౌత్య కార్యాలయం స్పందించలేదు.

# ఒకటికంటే ఎక్కువఓటరు ఐడీలు నేరం

## వెంటనే సరెండర్ చేయాలంటూ పౌరులకు ఈసీ సూచన



ఢిల్లీ: ఓటరు కార్డులకు సంబంధించి ఎన్నికల సంఘానికి ఇటీవల ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకటికి మించి ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఒకవేళ రెండు, అంతకన్నా ఎక్కువ ఉన్నట్లయితే ఒకదాన్ని మాత్రమే పెట్టుకొని, అదనపు కార్డులను సరెండర్ చేయాలని స్పష్టం చేసింది."రెండు ఓటరు కార్డులను కలిగి ఉండటం ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950 ప్రకారం నేరం. సెక్షన్ 31 కింద వారికి గరిష్ఠంగా ఏడాది శిక్ష లేదా జరిమానా లేదా రెండూ ఉండొచ్చు. ఒకవేళ ఎవరి వద్దనైనా ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతోరెండు, అంతకంటే ఎక్కువ కార్డులు ఉంటే ఒకటి మాత్రమే తమ వద్ద ఉంచుకోవాలి" అని ఈసీ అధికారులు వెల్లడించారు. ఓటరు జాబితాలో రెండు చోట్ల ఓటరుగా ఉన్నట్లయితే.. ఒకచోట తమ పేరును తొలగించాలని కోరుతూ ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఆన్లైన్లోనూ వెసులుబాటు ఉందన్నారు.వందలాది గొంతుకలను నొక్కిన చోటే.. వేలాది స్వరాల సరస్వతీ నమస్తుభ్యం..కాంగ్రెస్ సీనియర్ నేత, ఓటరు కార్డులు కలిగి ఉండటం నేరమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఆ పార్టీ మీడియా-పబ్లిసిటీ సెల్ ఛైర్మన్ పవన్ ఖేడాకు రెండు ఓటరు కార్డులున్నాయనే ఫిర్యాదు రావడంతో ఎన్నికల సంఘం ఆయనకు ఇటీవల నోటీసు జారీచేసింది. దీనిపై ఖేడా స్పందిస్తూ.. ఎన్నికల అధికారుల తీరును తప్పుపట్టారు. డిలీట్ చేయాలని గతంలోనే దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఈసీ నిర్లక్ష్యంగా వ్యవహరించి ఓటరు జాబితా నుంచి తన పేరు తొలగించలేదన్నారు.



# చావును జయిద్దాం

## జిన్పింగ్-పుతిన్-కిమ్ మధ్య ఆసక్తికర ముచ్చట్లు

వియత్నాం : చైనా విక్టరీ డే పరేడ్లో ఓ సంఘటన ప్రపంచాన్ని ఆకర్షించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ - చైనా అధ్యక్షుడు జిన్పింగ్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మధ్య జరిగిన సరదా సంభాషణ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ వీడియో బయటికి రావడంతో ప్రపంచంలో ఎవరి ఊహకు అందని హై ప్రొఫైల్ సంభాష ఇదంటూ పలువురు నెటిజన్లు కమెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ ముగ్గురు దేశాధినేత మధ్య జరిగిన సంభాష ఏంటో రష్యా అధ్యక్షుడు పుతిన్ - ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ - చైనా అధ్యక్షుడు జి.జిన్పింగ్ ఒకరితో ఒకరు మాట్లాడుకోవడంలో బీజీగా ఉన్నారు. అయితే ఈ ముగ్గురు దేశాధినేతలు మాట్లాడిన ఆడియో ఒకటి సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. అది విన్న నెటిజన్లు మామూలు షాక్కు గురి కాలేదు. ఇంతకీ ఆ ఆడియోలో ఏముందో అని ఆలోచిస్తున్నారా, ఏం లేదండి.. ఈ ముగ్గురు చావును జయించాలని ప్లాన్ చేస్తున్నారు. పుతిన్ - జిన్పింగ్ టియానన్మెన్ వేదిక వైపు నడిచినప్పుడు, పుతిన్ చైనీస్ భాషలో ఇలా చెప్పడం ఆ ఆడియోలో వినిపించింది.. జీవసాంకేతిక శాస్త్రం అద్భుతంగా పురోగమిస్తోంది. ముసలివైపోతున్న, పాడవుతున్న అంతర్గత అవయవాలను ఎప్పటికప్పుడు మార్పిడి చేసుకుంటూ మనిషి చాన్నాళ్లు జీవించవచ్చు. ఇలా నూతన అవయవాలతో యవ్వన ఛాయతో మెరుగైన జీవనం సాధ్యమే. బయోటెక్నాలజీతో సాధ్యమైతే చివరకు మృత్యువును జయించవచ్చు" అని అన్నారు.దీనికి జిన్పింగ్ స్పందిస్తూ.. "గతంలో 70 ఏళ్లు బతకడం అంటే గగనం. ఇప్పుడు 70 ఏళ్లు వయస్సు వచ్చినా చిన్నపిల్లాడి కిందే లెక్క. కొందరు శాస్త్రవేత్తల అంచనా ప్రకారం అభివృద్ధిలోకి వస్తున్న వైద్యశాస్త్ర పరిశోధనా ఫలాలను అందిపుచ్చుకుంటే ఈ శతాబ్దిలోనే మనుషులు 150 ఏళ్లదాకా జీవించగలరు" అని అన్నారు. ఈ ముగ్గురు చావును జయించాలని ప్లాన్ చేస్తున్నారు. పుతిన్ - జిన్పింగ్ టియానన్మెన్ వేదిక వైపు నడిచినప్పుడు, పుతిన్ చైనీస్ భాషలో ఇలా చెప్పడం ఆ ఆడియోలో వినిపించింది.. జీవసాంకేతిక శాస్త్రం అద్భుతంగా పురోగమిస్తోంది. ముసలివైపోతున్న, పాడవుతున్న అంతర్గత అవయవాలను ఎప్పటికప్పుడు మార్పిడి చేసుకుంటూ మనిషి ఇదే సమయంలో జిన్పింగ్, ఆకర్షించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ - చైనా అధ్యక్షుడు జిన్పింగ్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మధ్య జరిగిన సరదా సంభాషణ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ వీడియో బయటికి రావడంతో ప్రపంచంలో ఎవరి ఊహకు అందని హై ప్రొఫైల్ సంభాష ఇదంటూ పలువురు నెటిజన్లు కమెంట్స్ చేస్తున్నారు.పుతిన్లను చూసి కిమ్ నవ్వుతూ కనిపించాడు. ఇక్కడ విశేషం ఏమిటంటే.. రష్యా-చైనా దేశాల అధ్యక్షుల వయస్సు 72 కావడం. వీళ్లు ఇప్పటికేశాస్త్రం అద్భుతంగా పురోగమిస్తోంది. ఈ వీడియో బయటికి రావడంతో ప్రపంచంలో ఎవరి ఊహకు అందని హై ప్రొఫైల్ సంభాష ఇదంటూ పలువురు నెటిజన్లు కమెంట్స్ చేస్తున్నారు.పుతిన్లను చూసి కిమ్ నవ్వుతూ కనిపించాడు. ఇక్కడ విశేషం ఏమిటంటే.. ముసలివై పోతున్న, పాడవుతున్న అంతర్గత అవయవాలను ఎప్పటికప్పుడు మార్పిడి చేసుకుంటూ మనిషి ఇదే సమయంలో జిన్పింగ్, ఆకర్షించింది. ఇదంటూ పలువురు నెటిజన్లు కమెంట్స్ చేస్తున్నారు. ఇంతకీ ఈ ముగ్గురు దేశాధినేత మధ్య జరిగిన సంభాష ఏంటో రష్యా అధ్యక్షుడు పుతిన్ - ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ - చైనా అధ్యక్షుడు జి.జిన్పింగ్ ఒకరితో ఒకరు మాట్లాడుకోవడంలో బీజీగా ఉన్నారు. అయితే ఈ ముగ్గురు దేశాధినేతలు మాట్లాడిన ఆడియో ఒకటి సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. అది విన్న నెటిజన్లు మామూలు షాక్కు గురి కాలేదు. ఇంతకీ ఆ ఆడియోలో ఏముందో అని ఆలోచిస్తున్నారా, ఏం లేదండి.. ంతర్గత అవయవాలను ఎప్పటికప్పుడు మార్పిడి చేసుకుంటూ మనిషి ఇదే సమయంలో జిన్పింగ్, ఆకర్షించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ - చైనా అధ్యక్షుడు జిన్పింగ్, ఉత్తర కొరియా అధినేత కిమ్ఈ ముగ్గురు చావును జయించాలని ప్లాన్ చేస్తున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ - చైనా అధ్యక్షుడు జిన్పింగ్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ మధ్య జరిగిన సరదా సంభాషణ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది. ఈ వీడియో బయటికి రావడంతో ప్రపంచంలో ఎవరి ఊహకు అందని హై ప్రొఫైల్ సంభాష ఇదంటూ పలువురు నెటిజన్లు కమెంట్స్ చేస్తున్నారు.పుతిన్లను చూసి కిమ్ నవ్వుతూ కనిపించాడు. ఇక్కడ విశేషం ఏమిటంటే.. తదుపరి ఎన్నికల్లోనూ అధ్యక్ష పీఠంపై కూర్చునేలా ఇరు దేశాల్లో రాజ్యాంగ సవరణ చేశారు.



"స్త్రీలు చదువుకున్నప్పుడే సమాజం వెలుగులోకి వస్తుంది."
-కొండవీటి వెంకటరత్నం



"భాష కోసం ప్రాణాలు ఇస్తానంటే, అది ఆ భాషపట్ల నా ప్రేమకు నిదర్శనం."
-పొట్టి శ్రీరాములు



"మార్పు ఇంట్లోనుంచి మొదలవుతుంది. మనమే మొదటి అడుగు వేయాలి."
-కందుకూరి వీరేశలింగం పంతులు

# మరోసారి రికార్డు ధర

- మాదాపూర్ మైహోమ్ భుజ లడ్డూ రూ.51,77,777 ధర
- నిమజ్జన ఏర్పాట్లకు జీహెచ్ఎంసీ సిద్ధం

తెలంగాణ బ్యూరో్రపతినిధిః నగరంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా లడ్డూ వేలం పాటలను నిర్వాహకులు వైభవంగా నిర్వహిస్తున్నారు. సిటీలో మాదాపూర్ మై హోమ్ భుజా లడ్డూకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ప్రతి ఏడాది అంతకంతకూ ఈ లడ్డూ ధర రికార్డ్ బ్రేకవుతోంది. తాజాగా మాదాపూర్ మై హోమ్ భుజా లడ్డూ ఈ ఏడాది కూడా అధిక ధర పలికింది. మాదాపూర్ మై హోమ్ భుజాలో లడ్డూ వేలం పాట రికార్డు బ్రేక్ చేసింది. ఈ ఏడాది కూడా హోరా హోరీగా లడ్డూ వేలం పాట సాగింది. రూ.51,77,777కు ధర పలికింది. ఈ ఏడాది లడ్డూను గణేష్ రియల్ ఎస్టేట్ సంస్థ అధినేత కైవసం చేసుకున్నారు. ఆయన ఖమ్మం జిల్లా ఇల్లందు గ్రామ వాసి. గత సంవత్సరం రూ.29 లక్షలకు మాదాపూర్ మై హోమ్ భుజా లడ్డూ ధర పలికింది. మరోవైపు.. హైదరాబాద్‌లో గణేష్ మహా నిమజ్జనానికి జీహెచ్ఎంసీ భారీ ఏర్పాట్లు చేసింది. హుస్సేన్ సాగర్ చుట్టూ 40 క్రేన్లు సిద్ధం చేసింది. నగర వ్యాప్తంగా 134 స్టాటిక్ క్రేన్లు, 269 మొబైల్ క్రేన్లు ఏర్పాటు చేసింది. హుస్సేన్ సాగర్ చుట్టూ ఫోకస్ లైట్లు, మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేసింది. మూడు విడతల్లో 4వేల మందితో హుస్సేన్ సాగర్ చుట్టూ పక్కల ప్రాంతాల్లో పరిశుభ్ర పనులను జీహెచ్ఎంసీ చేపట్టింది. నెక్లెస్ రోడ్డు, పీపుల్స్ ప్లాజా, ఎన్టీఆర్ మార్గ్ వైపు మాత్రమే గణేష్ విగ్రహాల నిమజ్జనాలను పోలీసులు అనుమతిస్తున్నారు. ఐదు ఫీట్లలోపు విగ్రహాలను నెక్లెస్ రోడ్డు, సంజీవయ్య పార్క్ వద్ద ఏర్పాటు చేసిన బేబీ పాండ్స్‌లో నిమజ్జనం చేయాలని అధికారులు చెబుతున్నారు. ట్యాంక్ బండ్‌పై చివరిరోజు మాత్రమే నిమజ్జనాలకు అనుమతి ఇచ్చారు. హెచ్ఎండీఏ, పోలీసులు, ఇతర శాఖలతో కలిసి జీహెచ్ఎంసీ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. గణేష్ నిమజ్జనం కోసం నగరంలో బేబీ పాండ్స్



ఏర్పాటు చేసింది జీహెచ్ఎంసీ. నగర వ్యాప్తంగా 73 బేబీ పాండ్స్ ఏర్పాటు చేసింది. బేబీ పాండ్స్, ఎక్స్‌వెటెడ్ పాండ్స్, పోర్టబుల్ పాయింట్స్ సిద్ధం చేసింది. పర్యావరణ హిత నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బల్దియా చర్యలు తీసుకుంటుంది. పలు చెరువుల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నిమజ్జనం తగ్గించడానికి పాండ్స్ ఏర్పాటు చేసింది జీహెచ్ఎంసీ. 6 అడుగులల్లోపు విగ్రహాలను పాండ్స్‌లో నిమజ్జనం చేసేలా జీహెచ్ఎంసీ చర్యలు చేపట్టింది. ప్రతి జోన్‌లోనూ బేబీ పాండ్స్ ఏర్పాటు చేసింది. నిమజ్జనం అనంతరం ట్రక్కుల ద్వారా డెబ్రిస్ తరలించేలా చర్యలు చేపట్టింది. 6 అడుగులల్లోపు విగ్రహాలను బేబీ పాండ్స్‌లోనే నిమజ్జనం చేయాలని ప్రజలను బల్దియా అధికారులు కోరుతున్నారు. ప్రజలు తమ సమీపంలోని బేబీ పాండ్స్‌లోనే నిమజ్జనం చేయాలని జీహెచ్ఎంసీ విజ్ఞప్తి చేసింది. చెరువులు, హుస్సేన్ సాగర్‌లో నేరుగా నిమజ్జనం చేయొద్దని సూచించారు జీహెచ్ఎంసీ అధికారులు. బేబీ పాండ్స్ వద్ద లైటింగ్‌తో పాటు ప్రత్యేక సిబ్బంది, భద్రతా సిబ్బందిని నియమించారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజలు భజనలు

రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని పూజలు భజనలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి రాజేంద్రనగర్ గ్రామ పెద్దలు నిర్వహించినటువంటి భజన కార్యక్రమం లో రాజేంద్రనగర్ గ్రామస్తులు యువకులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొని భజన పాటలకు అందరూ కలిసి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

### కవితపై పద్మా దేవేందర్‌రెడ్డి ఆగ్రహం



తెలంగాణ బ్యూరో్రపతినిధి: కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేస్తూ తమ పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ నేత, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. శాసనసభలో కాళేశ్వరంపై కాంగ్రెస్ డొల్లతనాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎండగట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కాళ్లను ఆయన మొక్కారంటూ కవిత ఆరోపించడం బాధ కలిగించిందని తెలిపారు. "హరీశ్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. కవిత గతంలో రౌండ్ టేబుల్ సమావేశం పెట్టినా పార్టీ నేతలకు సమాచారం ఇవ్వలేదు. సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో ఆమె వెళ్తున్నారు. కేసీఆర్ కుమార్తెగా గౌరవాన్ని నిలుపుకోలేకపోయారు. కవిత తన గొయ్యి తానే తవ్వుకున్నారు" అని పద్మా దేవేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు

### ఈ నెల11నుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో

## ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

### దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం



తెలంగాణ బ్యూరో్రపతినిధిః జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈనెల 11,12,13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్ధిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని వారు గురువారం మీడియాకు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్(ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం -తీవ్రమైన ఆందోళన","జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారని వారు వివరించారు. రెండో రోజు మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని,ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యలపై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల సమస్య తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి దాదాపు 25 మంది ప్రతినిధులు ఈనెల 9న బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

## ములుగు జిల్లాలో దారుణం

- ఆరు నెలలుగా జీతాలు లేక ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్య
- గ్రామ పంచాయతీలో ఔట్సోర్సింగ్ డైలీ లేబర్‌గా విధులు నిర్వహిస్తున్న మహేష్

తెలంగాణ బ్యూరో్రపతినిధిః ములుగు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఆరు నెలలుగా జీతాలు లేక ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ములుగు జిల్లా మాధవరావుపల్లి కి చెందిన మైదం మహేష్(34).. ములుగు గ్రామ పంచాయతీలో ఔట్సోర్సింగ్ డైలీ లేబర్ గా విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గత ఆరు నెలలుగా జీతం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టు ముట్టాయి. దీంతో ఏం చేయాలో తోచక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు మహేష్. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన ములుగు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. డాక్టర్ల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మహేష్ మృతి చెందాడు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించారు. ప్రభుత్వం ఉద్యోగ భత్యాలు ఇవ్వడంలో విఫలమైన కారణం చేత తమ భర్తను కోల్పోయానంటూ మహేష్ భార్య ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుడి కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మహేష్‌కు ముగ్గురు కుమార్తెలు ఉండగా వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ములుగు జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట తోటి కార్మికులు ధర్నా నిర్వహించారు.

### కరీంనగర్ కాంగ్రెస్‌లో

## మరోసారి భగ్గుమన్న వర్గపోరు

- వెలిశాల రాజేందర్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్
- గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసిన రాజేందర్ రావు

తెలంగాణ బ్యూరో్రపతినిధి: కరీంనగర్ జిల్లా కాంగ్రెస్‌లో మరోసారి అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. మానకొండూరు నియోజకవర్గానికి చెందిన దళిత సంఘాల జేఏసీ, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి వెలిశాల రాజేందర్ రావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. గత ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రాజేందర్ రావు, ఎస్సీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నాడని పలువురు నేతలు ఆరోపించారు. జిల్లాలో జరిగే కాంగ్రెస్ కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫొటోలు ఫ్లెక్సీలలో ముద్రించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్సీ సంఘాలు తెలంగాణ చౌక్‌లో నిరసన తెలి పాయి. కాంగ్రెస్ నేత రాజేందర్ రావు ఫ్లెక్సీని తగలబెట్టేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణను అణగదొక్కే ప్రయత్నం జరుగు తోందని ఆరోపిస్తూ, వెంటనే వెలిశాల రాజేందర్ రావును కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని ఎస్సీ దళిత సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.

## జయశంకర్ వ్యవసాయ వర్సిటీకి ఎన్ఐఆర్ఎఫ్ 2025 లో 24వ ర్యాంక్

- గత ఏడాదితో పోలిస్తే 13 ర్యాంకుల మెరుగుదల
- ప్రభుత్వ మద్దతు, సిబ్బంది కృషి ప్రధాన కారణాలు
- వైస్ ఛాన్స్‌లర్ అల్దాస్ జానయ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల పనితీరుపై భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నిర్వహించిన సర్వే నివేదిక ఎన్ఐఆర్ఎఫ్ 2025 గురువారం రోజు విడుదల అయ్యింది. ఈ జాబితాలో దేశంలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల జాబితాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24వ ర్యాంక్ ను సాధించింది. 2015 లో ఈ వర్సిటీ ఆరవ ర్యాంక్ సాధించగా, 2023లో ఆ ర్యాంక్ 37కు పడిపోయింది. ఇప్పుడు పనితీరు మెరుగు పరుచుకుని 24 ర్యాంకు సాధించిందని పీజేటీఏయూ ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. దక్షిణాదిలోని అన్ని వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో 4వ స్థానంలో పీజేటీఏయూ నిలవడం గర్వకారణమని జానయ్య అన్నారు. 10 నెలల క్రితం తాను పీజేటీఏయూ ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విశ్వవిద్యాలయ ర్యాంకింగ్ మెరుగుదలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల ఈ ఏడాది ర్యాంకు మెరుగుపడిందని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలో ప్రత్యేకంగా 4 ఆధునిక పరిశోధన కేంద్రాలు ప్రారంభించానన్నారు. మానవ రహిత వ్యవసాయమే ధ్యేయంగా డిజిటల్ టెక్నాలజీ వినియోగం పెంపునకు సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ ను, సహజ వనరులు, పర్యావరణ పరిరక్షణ పరిశోధనలకు గాను సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ అండ్ ఎన్విరాన్మెంట్ ను, అదేవిధంగా సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సిస్టమ్స్ ను, అలాగే బోధన, బోధనేతర సిబ్బంది లో నైపుణ్యాల పెంపుదలకి సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సహజ వనరుల పరిరక్షణ, యూరియా, ఇతర రసాయన ఎరువుల వినియోగం తగ్గింపు, నీటి సమర్థ యాజమాన్యం వంటి ముఖ్యమైన అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేసి సుమారు 1200 గ్రామాల్లో 1,20,000 మంది రైతులని శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా కలిసి ఆ అంశాలపై అవగాహన కల్పించారని జానయ్య వివరించారు. అలాగే సుమారు 11వేల గ్రామాల్లో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకి నాణ్యమైన 40 వేల విత్తన కిట్లను పంపిణీ చేశామని జానయ్య పేర్కొన్నారు. సామాన్యులకి, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు వ్యవసాయ విద్యను చేరువ చేయాలన్న ఉద్దేశంతో సీట్లను పెంచి, ఫీజులు తగ్గించామని, వ్యవసాయ కూలీల పిల్లలకు ప్రత్యేక సీట్లు కేటాయించామని జానయ్య వివరించారు. అలాగే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు చేసుకొని విస్తృత పరిశోధనలు చేపట్టామని జానయ్య తెలిపారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు ల నిరంతర మార్గదర్శకత్వం, తోడ్పాటుతో ఈ ర్యాంకు సాధించగలిగామన్నారు. అదేవిధంగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల కృషి, తోడ్పాటు ర్యాంకుల పెరుగుదలకు దోహదం చేసిందని జానయ్య అన్నారు. వారందరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో 2026 లో 10వ ర్యాంకు, 2027లో 5వ ర్యాంకు సాధిస్తామని అల్దాస్ జానయ్య ధీమా వ్యక్తం చేశారు.

## నాలుగు కోట్లు ఇల్లు లక్ష్మి నరసింహా స్వామికి విరాళం

- ఈవో వెంకట్రావు సమక్షంలో దేవుడి పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేసిన దాత ముత్తినేని వెంకటేశ్వర్లు
- దాతను అభినందించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ లోని తిలక్ నగర్ లో దాదాపు నాలుగు కోట్లకి పైగా విలువ చేసే ఇంటిని యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవుడికి విరాళంగా అందజేశారు. గురువారం చిక్కడపల్లిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దేవుడి పేరు మీదకు యాదగిరిగుట్ట టెంపుల్ ఈవో వెంకటరావు సమక్షంలో ఆ భవంతిని ట్రాన్స్ ఫర్ చేయించారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ముత్తినేని వెంకటేశ్వర్లు, తిలక్ నగర్ లోని తన సొంత ప్రాపర్టీ 152 గజాలలో నిర్మితమైన జీం3, పెంట్ హౌస్ కలిపి ఉన్న ఇల్లు దేవస్థానానికి అందజేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం సంబంధిత డాక్యుమెంట్లను ఆయన,



ఈవో వెంటకరావుకి, టెంపుల్ చైర్మన్ నరసింహమూర్తి, దేవస్థాన అధికారుల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా ఈవో వెంకటరావు, దాత వెంకటేశ్వర్లును స్వామివారి కండువాతో సన్మానం చేశారు. స్వామివారి ప్రసాదం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మీనరసింహ స్వామి మీద భక్తితో విలువల ప్రాపర్టీని ట్రాన్స్ ఫర్ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడైనా టెంపుల్ వచ్చి ఆ స్వామి వారి ఆశీస్సులు పొందవచ్చని చెప్పారు. స్వామివారి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా, దాత ముత్తినేని వెంకటేశ్వర్లును రాష్ట్ర దేవాదాయ శాఖ కొండా సురేఖ, ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ ప్రత్యేకంగా అభినందించారు.

## సచివాలయం నల్లపోచమ్మ ఆలయంలో వేలం పాటలో రూ.21 వేలు పలికిన గణేష్ లడ్డూ

### కైవసం చేసుకున్న డాక్టర్. సూర్య రేవతి రెడ్డి ఎన్ఆర్ఐ (యూఎస్ఏ )

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ సచివాలయం నల్ల పోచమ్మ ఆలయం లో గణేష్ లడ్డు వేలం పాటలో రూ. 21,000 పలికింది. 9 వ రోజు నిమజ్జనాన్ని పురస్కరించుకుని గణేష్ లడ్డు వేలం పాట పాడగా డాక్టర్.సూర్య రేవతి రెడ్డి ఎన్ఆర్ఐ (యూఎస్ఏ ) ఈ లడ్డును వేలం పాడి రూ. 21,000 ధరతో గణేష్ లడ్డును స్వాధీనం చేసుకున్నారు. నల్ల పోచమ్మ ఆలయం కమిటి సభ్యులు జయరాం గౌడ్, పెంటయ్య , ఆలయ కమిటీ సభ్యులు చాలా సంతోషంతో డాక్టర్ సూర్య రేవతికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ మీడియా చైర్మన్ విడియల సంజయ్ కుమార్, పూస ప్రవీణ్, వెంకటేష్ గుప్త బంగారు రాజు, సచివాలయం సీఆర్ఓ వెంకన్న,ఆలయ కమిటీ మహిళా ఉపాధ్యక్షురాలు ఏ శిరీష, కార్యనిర్వాహణ కార్యదర్శి ఎన్. గోపీ క్రిష్ణ, కార్యవర్గ సభ్యులు జీవీ నరసింహారావు, సీ. పెంటయ్య , వి. విజయ , ఎం. రమేష్ కుమార్, జీ. శ్రీనివాస్, కే. రవీంద్ర నాథ్, బీఎల్ఎన్ రాజు, పి. మధుకర్ బాబు, ఎం. నాగలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేలం పాటలో 21 వేల ధరతో లడ్డు కైవసం చేసుకున్న డాక్టర్ సూర్య రేవతి రెడ్డి ని అభినందించారు.



## కల్వకుంట్ల కవిత ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి

- బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్‌లపై చర్యలు తీసుకోవాలి
- గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సీ కల్వకుంట్ల కవిత ప్రెస్ మీట్ లో డిమాండ్ చేసినట్లుగా బీఆర్ఎస్ నేతలు తన్నీరు హరీష్ రావు, సంతోష్ రావ్, అలాగే పోచంపల్లి శ్రీనివాసరెడ్డిల అవినీతి సంపాదన రికవరీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వినియోగించాలని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు. వరంగల్ లో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ హరీష్ రావు, సంతోష్ రావు తో పాటు టిఆర్ఎస్ సహాయం లో జరిగిన అవినీతి అక్రమాలపై సిబిఐ విచారణ జరిపించి అవినీతి సొమ్మును రికవరీ చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించాలని ఆయన కోరారు. అంతే కాకుండా ఎంఎల్‌సీ కవిత చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై సీఎం రేవంత్ రెడ్డి కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ మేరకు అవినీతిపరులపై చర్యలు తీసుకోవాలని రాజనాల శ్రీహరి డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలెపాక ప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు కుమ్మరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనలో బీఆర్ఎస్ నేతల అరెస్టులు ఎందుకు?

- ప్రజా సంక్షేమం గురించి అడిగినా అరెస్టులు చేస్తున్నారు
- బీఆర్ఎస్ నేత దేవీ ప్రసాద్ వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలకు వెళితే చాలు బీ ఆర్ ఎస్ నేతలను ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేస్తున్నారని, కామారెడ్డి పర్యటనకు సీఎం వెళ్తున్నారంటే మా నేతలు గంప గోవర్ధన్ తదితరులను హౌజ్ అరెస్ట్ చేశారని ప్రజా పాలనా అంటే ఇదేనా ? అని బీ ఆర్ ఎస్ నేత జి .దేవీప్రసాద్ అన్నారు. వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమం గురించి అడిగినా అరెస్టులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. గురువారం తెలంగాణ భవన్‌లో బీ ఆర్ ఎస్ నేత పల్లె రవికుమార్ గౌడ్ తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మేము ఆందోళన చేసినా అరెస్టు చేస్తారు , సీఎం పర్యటనలు చేస్తే అరెస్టులు చేస్తారు చివరికి కేసీఆర్ స్టిక్కర్ పెట్టుకున్నందుకు ఓ యూ లో విద్యార్థి నాయకుడి కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఇది సరైన చర్యనేనా? అని దేవీ ప్రసాద్ ప్రశ్నించారు.

పోలీసులు లేకుండానే ఓ యూ వస్తా అని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి గురువారం రోజు కామారెడ్డి లో పోలిసులతో మా నేతలను ఎందుకు అరెస్టు చేయించారన్నారు. సోషల్ మీడియా పోస్టులను కూడా సీఎం జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. ఎన్ని నిర్బంధాలు పెట్టినా కాంగ్రెస్ హామీలు నెరవేర్చే దాకా బీ ఆర్ ఎస్ పోరాడుతూనే ఉంటుందని దేవీ ప్రసాద్ అన్నారు. తెలంగాణ లో



టీడీపీ అద్భుత పార్టీ అని రేవంత్ రెడ్డి మరోసారి గుర్తుకు తెస్తున్నారు మరి టీడీపీ అద్భుత పార్టీ అయితే ఆ పార్టీ ని వీడి కాంగ్రెస్ లో ఎందుకు చేరావు రేవంత్ రెడ్డి ? టీడీపీ పుట్టిందే కాంగ్రెస్ వ్యతిరేకత మీద కదా ? కాంగ్రెస్ లో ఉండి టీడీపీ గొప్పతనం గురించి మాట్లాడతావా ? కాంగ్రెస్ శ్రేణులు సీఎం వైఖరి గురించి ఆలోచించుకోవాలి అని దేవీ ప్రసాద్ అన్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**ఎక్స్ట్రార్డినరీ**
**పబ్లిష్ అథారిటీ**

**Gazette No.125/2025**

**సంఖ్య.G2/549/2025** **తేది.21-08-2025**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం. VII**

**(Declaration) రూఢీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **వెల్దండ** మండలములోని **పోతేపల్లి** గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 **డిస్ట్రిబ్యూటరీ కెనాల్-82** యొక్క మేజర్ 24 గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లోని ఉదహరించిన ఎ.0.19 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 82 యొక్క మేజర్ 24 నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.0.19 గుంటలు భూమి **డిస్ట్రిబ్యూటరీ కెనాల్ - 82** యొక్క మేజర్ 24 నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరంచుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: **పోతేపల్లి** మండలం: **వెల్దండ** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్ర సం ఖ్య | సర్వే నెం. ఎస్.డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు చెట్ల వివరములు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 192 | పట్టా | మెట్ట | 0.19 | ఇస్లావత్ భీమ్యా తండ్రి లక్ష్మీపతి (0.04) ఇస్లావత్ పంతులు తండ్రి జగ్న (0.15) యన్నం వీరేందర్ రెడ్డి తండ్రి సుధాకర్‌రెడ్డి ఇస్లావత్ శ్రీకాంత్ తండ్రి శంకర్ | 208 | 199 | 194 | 193 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 0.19 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు

సం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే) యూనిట్-1, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు
సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు
సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.570/LA-PP/ADVT/PUB/2025-26



**తెలంగాణ ప్రభుత్వము**
**ఎక్స్ట్రార్డినరీ**
**పబ్లిష్ అథారిటీ**

**Gazette No.122/2025**

**సంఖ్య.G2/721/2025** **తేది.21-08-2025**

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**ఫారం. VII**

**(Declaration) రూఢీ ప్రకటన**

నాగర్ కర్నూల్ జిల్లా **వెల్దండ** మండలములోని **చెర్కూరు** గ్రామము వద్ద ప్యాకేజి నెం. 29 **డిస్ట్రిబ్యూటరీ-82** మేజర్ 33 గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లోని ఉదహరించిన ఎ.0.31 గుంటలు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ - 82 మేజర్ 33 నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.0.31 గుంటలు భూమి **డిస్ట్రిబ్యూటరీ - 82** కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరంచుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూములు వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: **చెర్కూరు** మండలం: **వెల్దండ** జిల్లా: **నాగర్ కర్నూల్**

| క్ర సం ఖ్య | సర్వే నెం. ఎస్.డి. నెం. | పట్టా ఇనాం మొ॥ | భూ వర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుం.లు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు చెట్ల షెడ్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 552 /1 | పట్టా | మెట్ట | 0.11 | మోహన్ రెడ్డి తండ్రి (0.02) ఎల్లయ్య తండ్రి పర్వతాలు (0.09) కోడేల కొండలు తండ్రి అంజయ్య కోడేల యాదమ్మ భర్త పెద్ద కోడేల నర్సింహ్మా కెంచ యల్లప్ప తండ్రి పర్వతాలు కెంచ రాములు తండ్రి పర్వతాలు కెంచ రాజు తండ్రి కెంచ వెంకటయ్య ద్యాప వెంకట రెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి పుచ్చకాయల స్వాతి భర్త రమేష్ రెడ్డి బక్క పద్మ భర్త మోహన్ రెడ్డి ద్యాప శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట్రామ్ రెడ్డి ద్యాప తిరుపతిరెడ్డి తండ్రి వెంకట్రామ్‌రెడ్డి | 553 | 627 | 552 /2 | 551 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 553 | పట్టా | మెట్ట | 0.20 | రాములు తండ్రి (0.08) వెంకటయ్య తండ్రి (0.08) శ్రీశైలం తండ్రి చిన్న నర్సింహ్మా(0.02) ఎల్లయ్య తండ్రి పర్వతాలు (0.02) కెంచ యల్లప్ప తండ్రి పర్వతాలు కెంచ రాములు తండ్రి పర్వతాలు కెంచ రాజు తండ్రి కెంచ్ వెంకటయ్య నెంట జంగమ్మ భర్త బీరయ్య యం. రాజేంద్రప్రసాద్ తండ్రి వీరోజి యం. రాజశేఖర్ తండ్రి వీరోజి కోడేల నర్సింహ్మా తండ్రి వెంకటయ్య కోడేల శ్రీశైలం తండ్రి పెద్ద కోడేల నర్సింహ్మా కోడేల అంజయ్య తండ్రి చిన్న నర్సింహ్మా గోలి బుచ్చమ్మ భర్త రాం రెడ్డి గోలి విజేందర్ రెడ్డి తండ్రి రాంరెడ్డి | 547 | 552 | 554 | 548 | లేవు | లేవు | లేవు | లేవు |
| | మొత్తము | | | 0.31 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు

సం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూ.సే) యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూలు
సం/ అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూలు
సం/ జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూలు

DIPR.Ro.No.568/LA-PP/ADVT/PUB/2025-26







# విద్యార్థుల జీవితాల్లో

# వెలుగు గురువు

## మన ఉన్నతికి తొలి మెట్టు ఉపాధ్యాయుడే

## మీరు కేవలం ఉపాధ్యాయులే కావచ్చు మాకు మాత్రం మీరే ప్రేరణ

**నేటికీ మన పుణ్య భారత భూమి ఆధ్యాత్మిక శక్తితో శోబిస్తోంది అంటే అందుకు కారణం జగద్గురువుల మార్గధర్శకమే. ఈ మార్గధర్శకత్వంతో వేలాది సంవత్సరాల క్రితమే చక్కటి సమాజాన్ని రూపొందించారు మన గురువులు. ఈ సమాజం సుస్థిరంగా, సుభిక్షంగా దినదినాభివృద్ధి చెందడానికి ఐదు కీలక అంశాలను గుర్తించి వాటిని మనకు మన గురువులు తెలియజేశారు. అవే కుటుంబం - విద్యా - వైద్యం - ఆర్థిక - రాజకీయ వ్యవస్థలు. ఈ ఐదింటికి ఆధ్యాత్మిక శక్తిని కేంద్రభిందువుగా చేసి ఎన్నో విషయాలు మన ఆధ్యాత్మిక గురువులు మన హైందవ ధర్మంలో తెలియజేశారు.. మరి ఇంతటి మహోన్నత గురువు గురించి ప్రత్యేక కథనం మీ కోసం...**

భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనది. సమున్నతమైనది, గౌరవప్రదమైనది. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుది. ఒక వ్యక్తి, సమాజ, జాతి నడకకు, నడతకు, పురోగతికి, శ్రేయస్సుకు గురువు మార్గదర్శనం తప్పనిసరి. వ్యక్తి వికాసానికైనా, దేశ వికాసానికైనా ఉత్తమ గురువు ప్రోత్సాహం, అనుగ్రహం, ఆశీర్వాదం అనివార్యం. ఉత్తమ గ్రంథాలన్నీ ఆచార్యుని ప్రాధాన్యతను ప్రస్తుతించాయి. ఒక జాతి ఉత్తమజాతిగా రూపొందటంలో ప్రజల గుణగణాలు ఎంతో కీలకపాత్ర వహిస్తాయి. ప్రజలు శీలవంతులుగా ఉండాలంటే ప్రప్రథమంగా వారు చక్కని సంస్కార వంతులు కావాలి. ఈ గొప్ప సంస్కారం మన మనస్సుల్లో ఉద్దీపింప చేసే మహోన్నతుడే గురువు. మనకు విద్యను బోధిస్తూనే మన హృదయ సంస్కారాన్ని పెంచే యత్నం చేస్తాడు. ఆ క్రమంలో ఒకసారి మృదువుగా, మరొకసారి కఠినంగా వ్యహరిస్తుంటాడు. ఆపై తల్లిగా లాలిస్తాడు. ప్రేమను కురిపిస్తాడు. అక్కున చేర్చుకుంటాడు. అందుకే తల్లి ప్రేమ, ఆత్మీయతబీ అవసరమైన వేళలో తండ్రిలా దండన, సంరక్షణల మేళవింపే గురువు. ఉత్తమగురువు తన విద్యార్థులతో ఒక స్నేహితుడిగా, వేదాంతిగా, మార్గదర్శకుడిగా ఉంటూ వారి వ్యక్తిత్వ వికాసానికి, ఎదుగుదలకు ఎంతో సహాయం చేస్తాడు. చదువు ద్వారా జ్ఞానాన్ని పెంచుతూనే హృదయ సంస్కారాన్ని పెంచుతాడు. విద్యను చెప్పేవాడికే బుద్ధులు చెప్పే విశేష అధికారం, అవకాశం ఉంటాయి. ఉత్తమ గురువెన్నడూ తన ఈ గురుతర బాధ్యతను విస్మరించడు. తన ఆధిక్యతను ఎక్కడా ప్రదర్శించడు. చక్కని విద్యతోపాటు హృదయ సంస్కారం అలవడి వృద్ధి చెందే గొప్ప వాతావరణం, జ్ఞానం గురువు నుండి శిష్యుడికి, శిష్యుడి నుంచి గురువుకు ప్రసరిస్తుంది. గ్రీకు తత్త్వవేత్త, వేదాంతి, విద్యావేత్త ప్లేటో ఏథెన్స్ నగరంలో బోధనా పద్ధతిలో ఒక గొప్ప పద్ధతిని ప్రవేశపెట్టాడు.





ఆయన కూడ తన విధానంలో విద్యార్థులకు పెద్ద పీట వేసాడు. అక్కడ ప్రతి లౌకిక, అలౌకిక విషయాలను, జ్ఞానం, దాని లోతుపాతులు, అది లభ్యమయ్యే మార్గాలు.. ఇలా ఎన్నో విషయాలను గురుశిష్యులు చర్చించేవారు. ఎవరి భావాలు ఉన్నతంగా ఉంటే వాటినే తీసుకునే వారు. ఇక్కడ విద్యంటే ఆలోచనల మార్పిడి. అలాగే ఈ గురుకులంలో ఎవరు ఎవరికీ బోధిస్తున్నారో చెప్పటం కష్టం. ఎవరిది గొప్ప ఆలోచనైతే దాన్నే మిగిలినవారు స్వీకరించే వారు. ఈ దేశాలలో కూడ ఒకరు ఎక్కువ, రెండవవారు తక్కువన్న ప్రసక్తే లేదు. ఎంత ఉన్నతమైన భావనో గమనించండి. ప్రాచ్య దేశాలైనా, పాశ్చాత్య దేశాలైనా గురువు విలువను, ఆయన ఆవశ్యకతను గుర్తెరిగి వర్తిస్తాయని ఆయనకు ఉన్నత స్థానాన్నిస్తాయని చెప్పటానికే ఈ ఉదాహరణ.

గురువులో రవ్వంత గర్వమైనా ఉండకూడదు. అసలు పొడచూపకూడదు. మనస్సు నిర్మలమైన తటాకం కావాలి. ఇలా కావటానికి అతడు పక్షపాత రహితుడు కావాలి. అపుడే తన జ్ఞానాన్ని శిష్యులకు అందచేస్తాడు. ఆ జ్ఞానాన్ని పొందిన శిష్యుడు దాన్ని జీర్ణించుకుని తన మేధతో మరింతగా ప్రకాశింపచేసి

> **గురుబ్రహ్మా గురుర్విష్ణు, గురుదేవో మహేశ్వర: గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవేనమ:"**
> **అంటే బ్రహ్మ, విష్ణువు, పరమేశ్వరులు ముగ్గురిని గురువు స్వరూపంగా చూసుకోవచ్చని అర్థం.**
> **"పుస్తకాం ప్రత్యయాధీతం-నాధీతం గురుసన్నిధౌ" అంటే గురువు దగ్గర నేర్చుకోకుండా సొంతంగా పుస్తకాలు చదవడం వల్ల వచ్చే జ్ఞానం అసంపూర్ణంగా ఉంటుందని గురువు గొప్పదనాన్ని 'చాణక్యనీతి' చెప్పకనే చెబుతుంది. "గురువు శిక్షలేక గురుతెట్లు గల్గునో అనే శతకంలో గురువు విలువను వేమన చెప్పారు.**
> **'గు' అంటే చీకటి, 'రు' అంటే తొలగిస్తుందని. 'గురు' అనే పదానికి.. చీకటిని తొలగించి వెలుతు-రుని చూపిస్తూ జీవితంలో మంచి మార్గాల్లో వెళ్లేందుకు తోడ్పాటునందిస్తారని అర్థం.**
> **గురువును గౌరవించడం, సత్కరించడం అనాది కాలం నుంచే వస్తున్న సంస్కృతి.**

తరువాత తరాలవారికి అందచేస్తాడు. అలా తన శిష్యులు తన జ్ఞానవాహికలు కావటం ఏ గురువుకైనా ఎంతో ఆనందాన్నిస్తుంది. ఎంతో ఉప్పొంగిపోతాడు. జ్ఞానపరంపరకు వారధి కనుక అతనంటే అవ్యాజమైన ప్రేమ. ఎంతో గౌరవం. జ్ఞానమనే అనంత ప్రవాహంలో గురుశిష్యులు జ్ఞానపాయలు.

ఉత్తమ గురువు కోసం శిష్యుడు ఎలా తపిస్తూ, అన్వేషిస్తాడో, గురువు కూడ అంతే. గురువు క్షేత్రమైతే శిష్యుడు విత్తు లాంటివాడు. రెండిటి మేలు కలయిక వల్లే జ్ఞానమనే బంగారు పంట పండుతుంది. గురువు ఎవరినైనా శిష్యుడి తీసుకునే ముందు అతడి జ్ఞానంతో పాటు, అతడి జ్ఞానతృష్ణనూ పరీక్షిస్తాడు. అవి తృప్తికరంగా ఉన్నప్పుడే అతనికి విద్య గరిపేవాడు. గురువు జ్ఞానధారను ఒడిసిపట్టుకున్న శిష్యుడు తన ప్రతిభతో, అనుభవంతో దానిని మరింతగా విస్తరించి భావితరాలకు అందిస్తాడు.

నేటి విద్యావ్యవస్థలో ఆనాటి ప్రమాణాలు, అంతటి ఉత్తమ గురుశిష్యులు, విలువలు లేవని కొందరి గట్టి నమ్మకం. ఆరోపణ. కొంత వాస్తవం లేకపోలేదు. నేటి కాలంలోనూ బోధనావృత్తిని ఎంతో పవిత్రంగా భావించి దానిని చేపట్టి ఎంతో సమర్థంగా నిర్వహించేవారు ఉన్నారు. దానికి మరిన్ని సొబగులద్ది, మరింత గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచిన వారు, పెంచుతున్న వారు ఉన్నారు. పొందవలసిన గౌరవాన్ని పొందుతూనే ఉన్నారు.సాంకేతికాభివృద్ధి విశేషంగా పెరిగి మనకు ఎంతగానో చేరువైంది. నేటి గురువులు ఈ సాంకేతికతని అందిపుచ్చుకుని మరీ పాఠాలు చెప్పేటందుకు సంసిద్ధులవుతున్నారు. వీరి లాగానే, ఉత్తమ శిష్యులు కూడ గురువుల మాదిరిగానే తయారవుతున్నారు. కనుక నేటి అధ్యాపకులకు చాలా అప్రమత్తత ఉండాలి. తమ జ్ఞానాన్ని, బోధనానైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలి. అప్రమత్తులుగా ఉంటేనే కదా ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకుని, నాలుగు కాలాలపాటు నిలువగలిగేది. ఉత్తమ గురువు మన ఆలోచనలకు నడకలు నేర్పుతాడు. మన ఊహలకు రెక్కలనిచ్చి మనం అద్భుత ప్రపంచాలలో విహరించే శక్తినిస్తాడు. ఉత్తమ గురువు మనలోని సృజనాత్మకతను మనం గుర్తించేటట్టు చేస్తాడు. ఉత్తమ గురువు చేసే, చేయగలిగే మహత్తర కార్యమిదే. దీనివల్ల మనకు ప్రశ్నించే అలవాటు, శోధించే తత్వం అలవడుతుంది. అందుకే ఈ గురుశిష్యుల పాత్రను జాతిని సముద్ధరింపచేసే అత్యంత కీలకమైన అంశాలలో ఒకటిగా భావిస్తారు. వారి పాత్ర ఎంతో అమూల్యమైనది. అపురూపమైనది.

### సెప్టెంబర్ 5నే ఎందుకు జరుపుకుంటారు?

భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 5న జరుపుకోవడం వెనుక ఒక గొప్ప కారణం ఉంది. భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజును జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా పాటిస్తారు.

ఆయన జీవితాన్ని బోధన, విద్యారంగానికే అంకితం చేశారు. ఆయన రాష్ట్రపతిగా, విద్యావేత్తగా, పండితుడిగా దేశానికి ఎనలేని సేవలు అందించారు. ఒకసారి ఆయన విద్యార్థులు, స్నేహితులు ఆయన పుట్టినరోజును ఘనంగా జరుపుకోవాలని కోరారు. అందుకు డాక్టర్ రాధాకృష్ణన్ "నా పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడం కంటే, ఈ రోజును దేశంలోని ఉపాధ్యాయులందరికీ అంకితం చేయగలిగితే అది నాకు నిజమైన గౌరవం" అని వినయంగా చెప్పారు. ఆయన కోరికను గౌరవిస్తూ, 1962లో భారత ప్రభుత్వం సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించింది. అప్పటినుంచి ప్రతి సంవత్సరం గురువులను, వారి అమూల్యమైన సేవలను స్మరించుకుంటూ ఈ రోజును ఘనంగా జరుపుకుంటున్నాం.

### ఎవరీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్?

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త, విద్యావేత్త. 1888లో జన్మించిన ఆయన 1952లో దేశ తొలి ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టి, 1962 వరకు ఆ పదవిలో కొనసాగారు. 1962లో భారత రెండో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు, 1967 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఆయన విద్యకు, జాతీయ అభివృద్ధికి ఎంతగానో ప్రాధాన్యత ఇచ్చారు. ఉపాధ్యాయుల పాత్రను ఎప్పుడూ గౌరవించేవారు.

టీచర్స్ డేను పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యా సంస్థలలో ఘనంగా నిర్వహిస్తారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల వేషధారణలో వచ్చి జూనియర్ విద్యార్థులకు పాఠాలు చెప్పడం ఒక సంప్రదాయంగా మారింది. కొన్నిచోట్ల ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల పాత్రను పోషించి, గురువు-శిష్యుల మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని చాటుకుంటారు. ఈ రోజున విద్యార్థులు తమ గురువులకు కృతజ్ఞతలు చెప్పడానికి, బహుమతులు ఇవ్వడానికి ఉత్సాహం చూపుతారు.

### గురువు అంటే ఒక తత్వం

గురువు అంటే నడిచే విజ్ఞానభాండం

గురువు మన బుద్ధిలో నిద్రానమైన చైతన్య శక్తిని మేల్కొలిపే దివ్య చైతన్యం.

## ఉపాధ్యాయునికి మనదైన సత్కారం

***ఈ ఏడాది లో టీచర్స్ డే శుక్రవారం వచ్చింది. ఈ స్పెషల్ డే రోజు.. మన జీవితాల్లో ఉపాధ్యాయుల ప్రాముఖ్యత గుర్తించి.. వారికి విషెష్ చెప్పడంతో పాటు.. కొన్ని గిఫ్ట్ ఇచ్చి వారికి థ్యాంక్స్ చెప్పవచ్చు. అందుకే టీచర్స్ డే రోజు ప్రతి స్కూల్, కాలేజీల్లో వేడుకలు నిర్వహిస్తారు. వివిధ కార్యక్రమాలు చేసి ఉపాధ్యాయులను సత్కరిస్తారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మీ టీచర్స్ కష్టాన్ని గుర్తిస్తూ.. వారికి మీ ప్రశంసలు తెలియజేయండి. విద్యార్థుల జీవితంలో తల్లిదండ్రుల తర్వాత గురువు అతి పెద్ద మేజర్ రోల్ ప్లే చేస్తారు. కాబట్టి వారికి థ్యాంక్స్ చెప్పడం, గ్రీటింగ్స్ ఇవ్వడం, గిఫ్ట్ ఇచ్చి విషెష్ చెప్పొచ్చు. అయితే తక్కువ బడ్జెట్లో టీచర్స్కి ఇవ్వగలిగే బెస్ట్ గిఫ్ట్ ఏంటో.. ఎలాంటివి గిఫ్ట్ ఇస్తే టీచర్స్కి మంచి ఉపయోగం ఉంటుందో ఇప్పుడు చూసేద్దాం.***





**కాఫీ మగ్స్ - కస్టమైజ్డ్ మెమరీ గిఫ్ట్ :**
టీచర్స్ డేకి మీరు టీచర్స్కి గిఫ్ట్ ఇవ్వాలనుకుంటే కాఫీ మగ్స్ ఇవ్వొచ్చు. దానిపై మీరు బెస్ట్ కోట్ రాయడం లేదా టీచర్ ఫోటోను ప్రింట్ చేయించడం వంటివి చేయొచ్చు. మీరు ఇచ్చిన మగ్లో వారు కాఫీ తాగినప్పుడల్లా మిమ్మల్ని గుర్తు చేసుకుంటారు. దానిని వారు ఉపయోగిస్తున్నప్పుడు మీరు కూడా హ్యాపీగా ఫీల్ అవుతారు. లేదంటే కొందరు మగ్ని పెన్స్ పెట్టుకునే సాధనంగా కూడా ఉపయోగిస్తారు. ఇది వారి టేబుల్పై మంచి లుక్ ఇస్తుంది. కాబట్టి మీరు కస్టమైజ్ చేసినా లేదా ప్రింట్ చేసిన మగ్ టీచర్స్కి ఇచ్చేందుకు ప్లాన్ చేసుకోండి. ఇవి బడ్జెట్లోనే అందుబాటులో ఉంటాయి.





**ఫోటో కోల్లెజ్ - మధురమైన జ్ఞాపకాలతో :**
టీచర్స్తో మీకున్న ఫోటో జ్ఞాపకాలు లేదా టీచర్స్ ఫోటోలు మీ దగ్గర ఉంటే.. వాటిని కొల్లేజ్ చేసి ఫ్రేమ్గా కట్టించి ఇవ్వొచ్చు. ఈ అమూల్యమైన జ్ఞాపకాలు డీప్ ఎమోషన్స్తో నిండి ఉంటాయి. ఇది మీరు వారికిచ్చే శాశ్వతమైన, ఎమోషన్స్తో కూడిన జ్ఞాపకంగా మారుతుంది. దానిని చూసినప్పుడల్లా మీరు గుర్తురావడం లేదా ఆ ఫోటోలతో వారికున్న జ్ఞాపకాలు రీకాల్ చేసుకోవడం హెల్ప్ అవుతుంది. ఈ ఫోటోతో పాటు ఓ నోట్ కూడా మీరు కొల్లేజ్లో జత చేసి ఫ్రేమ్ కట్టించి ఇవ్వొచ్చు.

**సక్యూలెంట్ - పర్యావరణ హిత** సంక్యూలెంట్ వంటి మొక్కను గిఫ్ట్గా ఇవ్వొచ్చు. ఇది నీరు లేకున్నా పొడి వాతావరణంలో బతు కుతుంది కాబట్టి.. టేబుల్పై పెట్టుకునేందుకు, ఇంట్లో ఉంచుకునేందుకు అనువైనది. పైగా మొక్కలు మనసుకు ప్రశాంతతను అందిస్తాయి. కాబట్టి మీకు నచ్చిన టీచర్కి ఓ లెటర్ రాస్తూ.. ఈ మొక్కను లేదా ఈ తరహా మొక్కలను గిఫ్ట్గా ఇవ్వొచ్చు. సక్యూలెంట్ వంటి మొక్కలు డెస్క్పై పెట్టుకునేందుకు వీలుగా ఉంటాయి.



**కీచైన్ - సింపుల్, బెస్ట్ మెమోరీలతో**
కస్టమైజ్ చేసిన కీచైన్ కూడా మంచి ఫీల్ ఇస్తుం ది. దీనిలో టీచర్స్కి నచ్చిన బొమ్మలు లేదా పేర్లు కూడా వీ ం ం ం రాయించవచ్చు. ఇవి కార్క్, ఇంటి కీ లేదా పాఠశాలకు చెందిన కబోర్డ్స్కి ఉపయో యోగపడే వస్తువుగా ఉంటుంది. తక్కువ ఖర్చులోనే అందుబాటులో ఉంటుంది.





**పుష్పగుచ్ఛం - బెస్ట్ ఫర్ ఎవర్ :**
మీరు చేతితో చేసిన లేదా బయట కొన్న ఫ్లవర్ బొకే అయినా టీచర్స్కి గిఫ్ట్గా ఇవ్వొచ్చు. లేదంటే ఓ సింపుల్ రోజ్ కూడా వారి మూడ్ని లైట్ చేస్తుంది. కాబట్టి మీరు టీచర్స్కి పుష్పగుచ్ఛాలను గిఫ్ట్గా ఇవ్వొచ్చు. వైబ్రెంట్ పేపర్స్, ఆకుపచ్చని స్ట్రాలతో దీనిని తయారు చేసుకోవచ్చు.



ఈ గిఫ్ట్స్ సింపుల్గా, బడ్జెట్ ఫ్రెండ్లీగా అందుబాటులో ఉంటాయి. చాలా తక్కువ ధరలో వస్తాయి. కాబట్టి వీటిని మీరు ఉపాధ్యాయుల దినోత్స వం రోజు టీచర్స్కి ఇవ్వొచ్చు. ఏ గిఫ్ట్ ఇచ్చినా దానితో పాటు మీరు ఓ చిన్న లెటర్ రాసి ఇస్తే అది మీ టీచర్స్కి బెస్ట్ మె మోరీ అవుతుంది.

# నేటి నుంచి ప్రపంచ చాంపియన్ షిప్



లివర్పూల్: రెండేళ్ల క్రితం జరిగిన వరల్డ్ చాంపియన్షిప్లలో భారత బాక్సర్లు మెరుగైన ప్రదర్శనతో సత్తా చాటారు. మహిళల విభాగంలో మన బాక్సర్లకు నాలుగు స్వర్ణాలు దక్కగా, పురుషుల విభాగంలో మూడు కాంస్యాలు లభించాయి. అయితే ఆ తర్వాత మన బాక్సర్ల ప్రభ తగ్గింది. అటు ఆసియా క్రీడల్లో, ఇటు పారిస్ ఒలింపిక్స్లో కూడా పేలవ ప్రదర్శనతో మన ప్లేయర్లు విఫలమయ్యారు. ఈ ఏడాది వరల్డ్ కప్లలో ఫర్వాలేదనిపించినా... దీంతో పోలిస్తే వరల్డ్ చాంపియన్షిప్లో పోటీ చాలా ఎక్కువ. 65 దేశాలకు చెందిన 550 మంది బాక్సర్లు ఇందులో పాల్గొంటుండగా... పారిస్ ఒలింపిక్స్లో పతకాలు సాధించిన 17 మంది ఇక్కడ బరిలో నిలవడం విశేషం. ఈ నేపథ్యంలో రెండేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ చాంపియన్షిప్కు రంగం సిద్ధమైంది. నేటి నుంచి ఈ నెల 14 వరకు పోటీలు జరుగుతాయి. భారత్ నుంచి పురుషుల, మహిళల విభాగాల్లో కలిపి 20 మంది బాక్సర్లు బరిలోకి దిగుతున్నారు.

**మూడో మెడల్పై నిఖత్ గురి...** తెలంగాణ ప్లేయర్ నిఖత్ జరీన్ మరోసారి ప్రపంచ వేదికపై తన సత్తా చాటాలని పట్టుదలగా ఉంది. గతంలో రెండుసార్లు (2022, 2023)లలో ఆమె చాంపియన్గా నిలిచింది. అయితే ఈ రెండు సందర్భాల్లో ఆమె 52 కేజీలు, 50 కేజీల విభాగంలో బరిలోకి దిగింది. ఇప్పుడు ఈవెంట్ మారిన నిఖత్ 51 కేజీల కేటగిరీలో పోటీ పడనుంది. దాంతో ఆమె కొత్తగా సన్నద్ధం కావాల్సి వచ్చింది. పారిస్ ఒలింపిక్స్లో ఇదే వయో విభాగంలో ఆడిన నిఖత్.. .రెండో రౌండ్లోనే ఓటమి పాలైంది. ఇప్పుడు కూడా ఆమె తగిన స్థాయిలో సాధన చేయలేకపోయింది. పారిస్లో పరాజయం తర్వాత నిఖత్ ఒకే ఒక టోర్నీలో అది కూడా జాతీయ స్థాయిలోనే ఆడింది. టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతక విజేత, వరల్డ్ చాంపియన్షిప్లో మూడు పతకాలు సాధించిన లవ్లీనా బొర్గొహైన్ కూడా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వాలని భావిస్తోంది. 75 కేజీల కేటగిరీలో తలపడనున్న లవ్లీనాకు కూడా సరైన ప్రాక్టీస్ లభించలేదు.

**ఎక్కువ మంది కొత్తవారితో...** మహిళల బృందంతో పోలిస్తే పురుషుల విభాగంలో అనుభవజ్ఞులైన భారత బాక్సర్లు తక్కువ మంది ఉన్నారు. 2023లో జరిగిన గత ఈవెంట్లో పతకాలు సాధించిన నిశాంత్ దేవ్, దీపక్ భోరియా, హుసాముద్దీన్ వేర్వేరు కారణాలతో ఈసారి టోర్నీకి దూరమయ్యారు. సుమీత్ కుందు, 2021 వరల్డ్ యూత్ చాంపియన్ సచిన్ సివాచ్, హర్ష్ చౌధరిలకు మాత్రమే గతంలో వరల్డ్ చాంపియన్షిప్లో పాల్గొన్న అనుభవం ఉంది.మిగతా యువ బాక్సర్లంతా తమ ప్రతిభను ప్రదర్శించేందుకు దీనికి సరైన వేదికగా వాడుకోనున్నారు. వరల్డ్ చాంపియన్షిప్లో పాల్గొంటున్న బాక్సర్లందరికీ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 1 వరకు షెఫీల్డ్లో ప్రత్యేక శిక్షణా శిబిరం కూడా జరిగింది.

**భారత జట్ల వివరాలు: పురుషుల విభాగం:** జాదుమణి సింగ్ (50 కేజీలు), పవన్ బర్త్వాల్ (55 కేజీలు), సచిన్ సివాచ్ (60 కేజీలు), అభినాశ్ జమ్వాల్ (65 కేజీలు), హితేశ్ గులియా (70 కేజీలు), సుమీత్ కుందు (75 కేజీలు), లక్ష్య చహర్ (80 కేజీలు), జుగ్నూ అహ్లావత్ (85 కేజీలు), హర్ష్ చౌధరి (90 కేజీలు), నరేందర్ బెర్వాల్ (ప్లస్ 90 కేజీలు).

**మహిళల విభాగం:** మీనాక్షి హుడా (48 కేజీలు), నిఖత్ జరీన్ (51 కేజీలు), సాక్షి (54 కేజీలు), జైస్మీన్ లంబోరియా (57 కేజీలు), సంజు ఖత్రి (60 కేజీలు), నీరజ్ ఫొగాట్ (60 కేజీలు), సనమచ చాను (70 కేజీలు), లవ్లీనా బొర్గొహైన్ (75 కేజీలు), పూజ రాణి (80 కేజీలు), నుపూర్ షెరాన్ (ప్లస్ 80 కేజీలు).

### జకోవిచ్ - అల్కరాజ్

# యుఎస్ ఓపెన్ సెమీస్ మాస్ క్లాష్

ఓవైపు పురుషుల సింగిల్స్లో ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా 24 గ్రాండ్స్లామ్లు గెలిచిన దిగ్గజ ఆటగాడు.. మరోవైపు చివరి 7 గ్రాండ్స్లామ్లో 5 గెలిచి తిరుగులేని ఫామ్లో ఉన్న యువ సంచలనం.. ఈ ఇద్దరి మధ్య శుక్రవారం రసవత్తర పోరు చూడబోతున్నాం. యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్లో అంచనాలకు తగ్గట్లే నొవాక్ జకోవిచ్, కార్లోస్ అల్కరాస్ సెమీస్లో తలపడబోతున్నారు. 25వ టైటిల్తో చరిత్ర సృష్టించాలని తపిస్తున్న నొవాక్.. క్వార్టర్స్లో టేలర్ ఫ్రిట్జ్ అడ్డంకిని అధిగమించాడు. మరోవైపు మహిళల సింగిల్స్లో సబలెంకా.. క్వార్టర్స్ ఆడకుండానే సెమీస్కు దూసుకెళ్లింది. భారత ఆటగాడు యుకి బాంబ్రి తొలిసారిగా ఓ గ్రాండ్స్లామ్ క్వార్టర్స్కు చేరుకున్నాడు.



**న్యూయార్క్** : 25వ గ్రాండ్స్లామ్తో టెన్నిస్ సింగిల్స్లో మార్గరెట్ కోర్ట్ పేరిట ఉన్న అత్యధిక టైటిళ్ల రికార్డును బద్దలు కొట్టాలని రెండేళ్లుగా ఎదురు చూస్తున్న దిగ్గజ ఆటగాడు జకోవిచ్.. అందుకు రెండడుగల దూరంలో నిలిచాడు. తాను చివరగా టైటిల్ (2023) సాధించిన యుఎస్ ఓపెన్లో 38 ఏళ్ల నొవాక్ (సెర్బియా).. సెమీస్ చేరాడు. అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్పై తన విజయాల రికార్డును 11–0కు పెంచుకుంటూ అతను క్వార్టర్స్లో 6–3, 7–5, 3–6, 6–4తో విజయం సాధించాడు. జకోవిచ్పై గెలిచిన చరిత్ర లేనప్పటికీ.. స్థానిక అభిమానుల మద్దతు, వయసు అంతరాన్ని ఉపయోగించుకుని 27 ఏళ్ల ఫ్రిట్జ్ గట్టిగానే పోరాడాడు. మూడున్నర గంటల పాటు సాగిన ఈ మ్యాచ్లో తొలి సెట్లో జకోవిచ్దే ఆధిపత్యం. రెండో గేమ్లోనే బ్రేక్ సాధించి సెట్ను అతను తేలిగ్గానే దక్కించుకున్నాడు. రెండో సెట్లో ఇద్దరూ ఒక్కోసారి సర్వీస్ కోల్పోవడంతో 5–5తో స్కోరు సమమైంది. అయితే 12వ గేమ్లో బ్రేక్ పాయింట్ సాధించిన నొవాక్ 2–0తో పైచేయి సాధించాడు. కానీ మూడో సెట్లో అతడికి షాక్ తగిలింది. నాలుగో గేమ్లో జకోవిచ్ సర్వీస్ కోల్పోయాడు. టేలర్ తన సర్వీస్ను కాపాడుకుంటూ సెట్ను చేజిక్కించుకున్నాడు. ఈ ఉత్సాహంలో ఫ్రిట్జ్ నాలుగో సెట్లో బలంగానే నిలబడ్డాడు. కానీ పదో గేమ్లో జకోవిచ్ పట్టుదల ముందు అతను నిలవలేకపోయాడు. మ్యాచ్లో ఏస్లో 12–10తో, డబుల్ ఫాల్ట్లో 5–8తో టేలరే మెరుగైన స్థితిలో నిలవడం గమనార్హం. విజయానంతరం జకోవిచ్ ఆనందంతో చిందులు వేశాడు. మరో క్వార్టర్స్లో రెండో సీడ్ అల్కరాస్ (స్పెయిన్) 6–4, 6–2, 6–4తో లెహెకా (చెక్ రిపబ్లిక్)ను అలవోకగా ఓడించాడు.

సబలెంకా ముందుకు, వీనస్ ఇంటికి: మహిళల సింగిల్స్లో డిఫెండింగ్ ఛాంపియన్, బెలారస్ అరీనా సబలెంకా సెమీస్లోకి అడుగు పెట్టింది. ఆమె క్వార్టర్స్ ప్రత్యర్థి వొండ్రుసోవా (చెక్ రిపబ్లిక్) మోకాలి గాయం కారణంగా వాకోవర్ ఇచ్చింది. 1988 తర్వాత యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్లో ఒక మ్యాచ్ ఆరంభానికి ముందు ఇలా వాకోవర్ ఇవ్వడం ఇదే తొలిసారి కావడం విశేషం. అప్పుడు సెమీస్లో క్రిస్ ఎవర్ట్ తప్పుకోవడంతో స్టెఫీగ్రాఫ్ నేరుగా ఫైనల్కు వెళ్లింది. సెమీస్లో సబలెంకా.. జెస్సికా పెగులా (అమెరికా)ను ఢీకొంటుంది.

మహిళల డబుల్స్లో దిగ్గజ క్రీడాకారిణి, 45 ఏళ్ల వీనస్ విలియమ్స్ కథ ముగిసింది. వీనస్ (అమెరికా)–లేలా ఫెర్నాండెజ్ (కెనడా) జోడీ క్వార్టర్స్లో 1–6, 2–6తో టేలర్ టౌన్సెండ్ (అమెరికా)–కేథరినా సినియకోవా (చెక్ రిపబ్లిక్) జంట చేతిలో ఓడింది. ఏడాదిన్నర విరామం తర్వాత ఆటలోకి పునరాగమనం చేసిన వీనస్.. మిక్స్ డబుల్స్, సింగిల్స్లో తొలి రౌండ్లలోనే ఓడిపోయింది.“సెమీస్ పోరు సులభంగా ఉండదని నాకు తెలుసు. ఒక్కో రోజు లక్ష్యంగా సాగుతున్నా. నా శరీరాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నా. రెండు రోజుల విరామం ఉంది కాబట్టి సెమీస్కు నా దేహం సరైన స్థితిలోనే ఉంటుందని ఆశిస్తున్నా. అయిదు సెట్ల పోరుకు సిద్ధంగా ఉండాలి. దాన్ని నేను ఇష్టపడతా కూడా. పెద్ద మ్యాచ్లన్నా కూడా నాకు ఆసక్తి. సెమీస్లో చాలా పరుగెత్తాల్సి ఉంటుంది. పాయింట్లు సులువుగా రావు. నా ఉత్తమ ప్రదర్శన చేయడానికి ప్రయత్నిస్తా” భారత స్టార్ ఆటగాడు యుకి బాంబ్రి తన కెరీర్లో తొలిసారిగా ఒక గ్రాండ్స్లామ్ టోర్నీలో క్వార్టర్స్ చేరాడు. అతను మైకెల్ వీనస్తో కలిసి యుఎస్ ఓపెన్ పురుషుల డబుల్స్లో ప్రిక్వార్టర్స్ దాటాడు. 14వ సీడ్ భారత్–న్యూజిలాండ్ జోడీ 6–4, 6–4తో నాలుగో సీడ్ కెవిన్ క్రావీజ్–టిమ్ పీట్జ్ (జర్మనీ) ద్వయానికి షాకిచ్చింది. క్వార్టర్స్లో యుకి–మైకేల్ జంట.. నికోఆలా మెట్కిచ్ (క్రొయేషియా), రాజీవ్రామ్ (అమెరికా) జోడీని ఢీకొంటుంది. మరోవైపు జూనియర్ బాలికల్లో భారత యువ క్రీడాకారిణి మాయా రాజేశ్వరన్ రేవతి పోరాటానికి తెరపడింది. ఆమె సింగిల్స్ రెండో రౌండ్లో 6–7 (1–7), 6–4, 3–6తో రెండో సీడ్ హన్నా క్లుగ్మన్ (బ్రిటన్) చేతిలో పోరాడి ఓడింది. బాలికల డబుల్స్ తొలి రౌండ్లో మాయ–లియామా సినాలి జోడీ 2–6, 2–6తో లూనా వ్లాడ్సన్–జెలీన్ ద్వయం చేతిలో పరాజయం పాలైంది.

# భారత - ఆఫ్ఘనిస్తాన్ సిఎఎఫ్ఎ నేషన్స్ కప్ 2025



ఇండియా - ఏఎఫ్సీ లైవ్ స్ట్రీమింగ్: భారత పురుషుల ఫుట్బాల్ జట్టు బ్లూ టైగర్స్, సిఎఎఫ్ఎ నేషన్స్ కప్ 2025లో తమ చివరి గ్రూప్ బీ మ్యాచ్లో ఆఫ్ఘనిస్తాన్తో కీలకమె ైన మ్యాచ్కు సిద్ధమవుతోంది. గురువారం జరగనున్న ఈ మ్యాచ్కు భారతదేశం టోర్నమెంట్ ఫైనల్లో స్థానం కోసం ప్రయత్నిస్తున్నందున చాలా ప్రాముఖ్యత ఉంది.మార్చి 2024లో గౌహతిలో జరిగిన ఎఫ్ఐఎఫ్ఎ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్లో ఆఫ్ఘనిస్తాన్తో జరిగిన 1–2 తేడాతో ఘోర పరాజయం పాలైన తర్వాత భారత్ జట్టు విముక్తి కోసం ప్రయత్నిస్తున్నందున, ఈ టై భావోద్వేగ స్వరాన్ని కూడా కలిగి ఉంది, దీని ఫలితంగా ఆటగాళ్లు మరియు అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆ మ్యాచ్ మాజీ కోచ్ ఇగోర్ స్టిమాక్ ఆధ్వర్యం లో జరిగింది, కానీ కొత్త ప్రధాన కోచ్ ఖలీద్ జమిల్ ఆధ్వర్యంలో, ఈసారి వేరే కథను రూపొందించాలని జట్టు నిశ్చయించుకుంది.భారతదేశం ప్రస్తుతం గ్రూప్ బీలో మూడు పాయింట్లతో ఉంది, సహ–ఆతిథ్య తజికిస్తాన్ మాదిరిగానే, కానీ మెరుగైన హెడ్–టు–హెడ్ రికార్డుతో ఉంది. బ్లూ టైగర్స్ తమ ప్రచారాన్ని అఖండ విజయంతో ప్రారంభించింది, తజికిస్తాన్ను 2–1 తేడాతో ఓడించింది, ఈ విజయం నవంబర్ 2023 నుండి పోటీ విజయం కోసం వారి దీర్ఘకాల నిరీక్షణకు కూడా ముగింపు పలికింది. అయితే, వారి తదుపరి మ్యాచ్లో ఇరాన్ చేతిలో 0–3 తేడాతో భారీ ఓటమితో ఊపు తగ్గింది. గ్రూప్లో అగ్రస్థానంలో ఉన్నవారు మాత్రమే నేరుగా ఫైనల్కు అర్హత సాధిస్తారు, అయితే రెండు గ్రూపుల నుండి రెండవ స్థానంలో ఉన్న జట్లు సెప్టెంబర్ 8న మూడవ స్థానం కోసం పోరాడతాయి. భారతదేశం కోసం, ఆఫ్ఘనిస్తాన్పై విజయం అర్హత సాధించడానికి స్పష్టమైన మార్గం, కానీ సమీకరణం సాయంత్రం తర్వాత ఇరాన్తో తజికిస్తాన్ ఫలితంపై కూడా ఆధారపడి ఉంటుంది. ఇరాన్ తజికిస్తాన్తో తమ ఆటను గెలిస్తే లేదా డ్రా చేసుకుంటే, డ్రా ఇప్పటికీ భారతదేశం ఆశలను సజీవంగా ఉంచుతుంది. కానీ ఓటమి వినాశకరమైనది, ఎందుకంటే ప్రతి జట్టు మూడు పాయింట్లతో టై అయిన సందర్భంలో, తజికిస్తాన్తో పోలిస్తే భారతదేశం యొక్క తక్కువ గోల్ తేడా వారి ప్రచారాన్ని ముగించింది.ప్రస్తుతం, ఇరాన్ రెండు మ్యాచ్లలో ఆరు పాయింట్లతో గ్రూప్ బీలో ముందంజలో ఉంది మరియు గ్రూప్ విజేతలుగా ముందుకు సాగడం దాదాపు ఖాయం. దీనితో భారతదేశం మరియు ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ నాకౌట్ పోటీగా మిగిలిపోయింది, ఇది జమిల్ జట్టు ట్రోఫీ కోసం పోటీ పడుతుందా లేదా ముందుగానే నిష్క్రమిస్తుందో నిర్ణయించగలదు. భారతదేశం ఆఫ్ఘనిస్తాన్ హెడ్–టు–హెడ్ ఎఫ్ఐఎఫ్ఎ ర్యాంకింగ్స్లో ప్రస్తుతం 133వ స్థానంలో ఉన్న భారతదేశం, 161వ స్థానంలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్పై స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది. రెండు జట్లు గతం లో 22 సార్లు తలపడ్డాయి, భారతదేశం 13 సార్లు విజయం సాధించింది. ఆఫ్ఘనిస్తాన్ కేవలం రెండు విజయాలు మాత్రమే సాధించింది, ఏడు మ్యాచ్లు డ్రాగా ముగిశాయి. బ్లూ టైగర్స్ ఆఫ్ఘనిస్తాన్పై ఇటీవలి విజయం 2022లో కోల్కతాలో జరిగింది, ఎఎఫ్సి ఆసియా కప్ క్వాలిఫయర్స్లో వారు 2–1 తేడాతో విజ యం సాధించారు.

## ఆసియా కప్ విజేతకు చరిత్రలోనే అత్యధిక ప్రైజ్ మనీ!



ఆసియాలోనే అతి పెద్ద క్రికెట్ పండగకు సమయం అసన్నమవుతోంది. ఆసియా కప్–2025 సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడనున్నాయి. గ్రూప్–‘ఏ’లో భారత్, పాకిస్తాన్, యూఏఈ, ఒమన్ ఉండగా, గ్రూప్ ‘బి’లో శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ జట్లు ఉన్నాయి. ప్రతీ గ్రూపు నుంచి టాప్–2 టీమ్స్ సూపర్ ఫోర్ స్టేజికి చేరుకుంటాయి. ఈ ఖండాంతర టోర్నీలో టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్గా బరిలోకి దిగనుంది. ఆసియాకప్–2023ను భారత్ సొంత చేసుకుంది. కానీ అది వన్డే ఎడిషన్ కావడం గమనార్హం. చివరగా 2022లో జరిగిన ఆసియాకప్ టీ20 టోర్నీ టైటిల్ను శ్రీలంక సొంతం చేసుకుంది. అయితే గత ఎడిషన్ కంటే ఈసారి ప్రైజ్ మనీని భారీగా పెంచేందుకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ సిద్దమైనట్లు తెలుస్తోంది. ఆసియాకప్

**విజేతకు ప్రైజ్ మనీ ఎంతంతంటే?**

ఆసియాకప్–2022(టీ20 ఫార్మాట్) ఛాంపియన్గా నిలిచిన శ్రీలంకకు దాదాపు 200,000 డాలర్ల( సుమారు రూ. 1.6 కోట్లు) ప్రైజ్మనీ లభించింది. అయితే ప్రస్తుత సమాచారం ప్రకారం.. ఈ ఏడాది ఆసియా విజేతగా నిలిచే జట్టుకు 300,000 డాలర్లు (దాదాపు రూ. 2.6 కోట్లు) నగదు బహుమతి ఏసీసీ అందజేయనున్నట్లు తెలుస్తోంది. గత ఎడిషన్తో పోలిస్తే ఇది 50 శాతం అధికం కావడం గమనార్హం. అదేవిధంగా రన్నరప్గా నిలిచే జట్టు 150,000 డాలర్లు (సుమారు రూ. 1.3 కోట్లు) ప్రైజ్మనీ సొంతం చేసుకోనుంది. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లు వరుసగా రూ. 80, 60 లక్షలు దక్కించుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రైజ్మనీపై ఏసీసీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. కాగా ఈ ఈవెంట్లో భారత తొలి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఈఏతో ఆడనుంది.

## దులీప్ ట్రోఫీలో సెంచరీతో మెరిసిన రుతురాజ్ గైక్వాడ్



వెస్టిండీస్తో టెస్టు సిరీస్కు ముందు టీమిండియా యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ జాతీయ సెలక్టర్లకు సవాలు విసిరాడు. బెంగళూరు వేదికగా సెంట్రల్ జోన్తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీ–ఫైనల్ 2లో వెస్ట్జోన్కు ప్రాతినిథ్యం వహిస్తున్న రుతురాజ్.. అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. శ్రేయస్ అయ్యర్, యశస్వి జైశ్వాల్ వంటి స్టార్ ప్లేయర్లు విఫలమైన చోట రుతురాజ్ సత్తాచాటాడు. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయిన కష్టాల్లో పడిన తమ జట్టును రుతురాజ్ తన ఒంటరి పోరాటంతో ఆదుకున్నాడు. ఈ క్రమంలో సీఎస్కే కెప్టెన్ 131 బంతుల్లో 13 ఫోర్లతో తన సెంచరీ మార్క్ను అందుకున్నాడు. ఈ మహారాష్ట్ర ఆటగాడు 157 బంతుల్లో 120 పరుగులతో తన బ్యా టి ం గ ్న కొనసాగిస్తున్నాడు. 58 ఓవర్లు ముగిసే సరికి వెస్ట్ జోన్ 5 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసింది. క్రీజులో రుతుతో పాటు తనీష్ కొటియన్(26) ఉన్నాడు.

**గైక్వాడ్ టెస్టుల్లో ఎంట్రీ ఇస్తాడా?**

టీమిండియా తరపున వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేసిన రుతురాజ్ గైక్వాడ్ .. టెస్టు డెబ్యూ కోసం ఎదురు చూస్తున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో మంచి ట్రాక్ రికార్డు ఉన్నప్పటికి గైక్వాడ్కు ఒక్కసారి కూడా భారత టెస్టు జట్టులో చోటు దక్కలేదు. ఇప్పటిలో గైక్వాడ్ టెస్టుల్లో ఆడే సూచనలు కన్పించడం లేదు. ఎందుకంటే ఓపెనర్లగా కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్ తమ స్థానాలను సుస్థిరం చేసుకోగా.. మూడు, నాలుగు స్థానాలు ప్రస్తుతానికి ఖాళీ లేవు. మూడో స్థానంలో సాయిసుదర్శన్ వస్తుండగా.. నాలుగో ప్లేస్లో కెప్టెన్ శుబ్మన్ గిల్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్లో మూడో స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన సాయిసుదర్శన్, కరుణ్ నాయర్ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. ఒకవేళ ఆ స్థానాన్ని మరో ఆటగాడికి ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తే రుతురాజ్కు భారత టెస్టు జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితులు బట్టి సెలక్టర్లు ఎటువంటి అనుహ్య నిర్ణయాలు తీసుకోవోవచ్చు. కాగా వెస్టిండీస్–భారత్ మధ్య రెండు మ్యాచ్ల టెస్టు సిరీస్ అక్టోబర్ 2 నుంచి ప్రారంభం కానుంది.

# అభిమానులపై భారం!

### జీఎస్టీలో మార్పులు ఐపీఎల్ టికెట్లపై 40% పన్ను




జీఎస్టీలో కీలక సంస్కరణలకు కేంద్రం పూనుకుంది. అందులోభాగంగా నాలుగు స్లాబ్లను రెండు స్లాబ్లకు కుదించింది. ఇప్పటివరకు ఉన్న 12 శాతం, 28 శాతం స్లాబులు ఇకపై ఉండవు. లగ్జరీకి చెందినవన్నీ 40 శాతం స్లాబులోకి ప్రతిపాదించింది. రేస్ క్లబ్బులు, లీజింగ్ / రెంటల్ సేవలు, క్యాసినోలు, జూదం, గుర్రపు పందేలు, లాటరీ, ఆన్లైన్ మనీ గేమింగ్పై 40% పన్ను పడుతుంది. ఈ జాబితాలోకి ప్రీమియం క్రికెట్ సహా ఇతర స్పోర్టివ్ ఈవెంట్ల టికెట్ ధరలు చేరాయి. ఇకనుంచి ఐపీఎల్ వంటి టోర్నీల టికెట్ల రేట్లు భారీగా పెరగనున్నాయి. ఇప్పటివరకు ఇవన్నీ 28 శాతం పన్ను పరిధిలో ఉండేవి. ఇకపై అదనంగా మరో 12 శాతం చెల్లించాల్సిన పరిస్థితి. దీంతో ఐపీఎల్ అభిమానులపై భారం పడే అవకాశం ఉంది. మరి ఒక్కో టికెట్ మీద ఎంత పెరిగే అవకాశం ఉందో చూద్దాం. ఇంతకుముందు ఐపీఎల్ మ్యాచ్ టికెట్ ధర రూ.1000 ఉందనుకుందాం. దాని మీద 28 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంది. అంటే టికెట్కు మొత్తం రూ.1,280 చెల్లించాలి. ఇప్పుడు కొత్త విధానం ప్రకారం ఆ మొత్తం పెరగనుంది. ఈనెల 22 నుంచి అమల్లోకి రానున్న జీఎస్టీ ప్రకారం.. 40 శాతం పన్ను చెల్లించాలి. అంటే రూ. 1000తోపాటు రూ.400 మొత్తం రూ. 1400 చెల్లించాలి. అంటే గతంతో పోలిస్తే రూ.120 వరకూ పెరగనుంది. టికెట్ల ధరలు మారుతూ ఉంటే.. ఆ భారంలోనూ హెచ్చుతగ్గులు ఉంటాయి. కొత్త జీఎస్టీ విధానంలో కమర్షియల్ టోర్నమెంట్ విషయంలో అదనంగా పన్నులు విధించిన కేంద్రం.. క్షేత్రస్థాయి క్రీడలకు ఊతమిచ్చేలా నిర్ణయం తీసుకుంది. ఐపీఎల్ లేదా ఇతర ప్రీమియం లీగులకు మాత్రమే 40 శాతం పెంపుదల ఉంది. మిగతా స్థాయిలో ఎప్పటిలానే 18 శాతం పన్నును కొనసాగించింది. దీంతో ఐపీఎల్ మ్యాచులపై ప్రేక్షకుల ఆదరణ ఎలా ఉంటుందోనని విశ్లేషకులు అంచనాలు వేయడం మొదలుపెట్టారు. టికెట్ పెరుగుదల నేపథ్యంలో తప్పకుండా ప్రభావం పడుతుందని.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## 'మిరాయ్'లో చాలా పవర్ ఫుల్ క్యారెక్టర్ చేశాను

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రాకింగ్ స్టార్ మనోజ్ మంచు విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

మిరాయ్ ప్రాజెక్ట్ అప్రోచ్ ఎలా జరిగింది?

నాకు కార్తిక్ గారు ఎప్పటినుంచో తెలుసు. అలాగే తేజ చిన్నప్పటి నుంచి తెలుసు. తను చాలా క్యూట్ గా ఉంటాడు. ఎక్కడ కనిపించినా బుగ్గలు గిల్లేసేవాడిని(నవ్వుతూ). తను ఒక ఈవెంట్ కలిసినప్పుడు 'మంచి స్క్రిప్ట్ వుంటే కలిసి సినిమా చేద్దాం తమ్ముడు'అని చెప్పాను. 'నిజమా అన్నా'అన్నాడు. ఓ రోజు మా గేమింగ్ స్టూడియోలో వున్నప్పుడు తేజ వచ్చి మిరాయ్ గురించి చెప్పాడు. కథ, మా ఇద్దరి పాత్రల గురించి ఇప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. కార్తిక్ గారు చెప్పిన కథ చాలా నచ్చింది.



శ్రీరాముల వారి నేపథ్యం, తొమ్మిది పుస్తకాల బ్యాక్ డ్రాప్, ఇతిహాసల కోణం చాలా అద్భుతంగా వుంటుంది. ఇందులో నా క్యారెక్టర్ చాలా పవర్ ఫుల్ గా వుంటుంది. లేజీగా వుండేవాడు బ్రతకకూడదనే క్యారెక్టర్. కార్తిక్ గారు చాలా అద్భుతంగా డిజైన్ చేశారు. చాలా స్పెషల్ కేర్ తీసుకున్నాం.

ఇందులో మీ క్యారెక్టర్ మోడరన్ రావణ అనుకోవచ్చా?

అనుకోవచ్చు. కానీ ఆడవారి జోలికి వెళ్లడు. (నవ్వుతూ)

ఈ సినిమా కోసం ఎలాంటి హోమ్ వర్క్ చేశారు?

దాదాపు ఈ సినిమా మూడేళ్ళు పెట్టాం. డైరెక్టర్ ప్రతి విషయంలో చాలా డిటెయిల్ గా వున్నారు. ప్రతి డీటెయిల్ ని ఆయన మోనిటర్ చేసుకుంటారు. ఈ విషయంలో మొత్తం క్రెడిట్ డైరెక్టర్ గారికి ఇవ్వాలి.

రజినీకాంత్ గారిని కలిసారు కదా..

రజినీకాంత్ గారిని కూలికి ముందు కలిసాను. మిరాయ్ ట్రైలర్ చూపించాను. ఆయనకు చాలా నచ్చింది. ఇలాగే కంటిన్యూ చెయ్, గ్యాప్ లేకుండా సినిమాలు చేయమని చెప్పారు. చాలా ఎంకరేజ్ చేశారు. మంచి ఎనర్జీ ఇచ్చారు.

ఈ సినిమా కోసం ప్రత్యేకంగా యాక్షన్ శిక్షణ తీసుకున్నారా?

మిరాయ్ యాక్షన్ కోసం ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నాను. అలాగే నాకు చిన్నప్పటి నుంచి మార్షల్ ఆర్ట్స్ అలవాటు. హైదరాబాదులో జాక్సన్ మాస్టర్ దగ్గర ప్రత్యేకంగా శిక్షణ తీసుకున్నాను. దాదాపు 8 నెలల ప్రాక్టీస్ చేశాను. మిరాయ్ నా కంబ్యాక్ ఫిల్మ్ అవుతుంది. తేజ ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాడు. యాక్షన్ ఇంటెన్స్‌గా ప్రాక్టీస్ చేశాడు. సినిమా చూస్తున్నప్పుడు తన హార్డ్ వర్క్ మీకు కనిపిస్తుంది.

## "లిటిల్ హార్ట్స్" హిలేరియస్ రోమ్ కామ్

90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90S మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్‌గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా ఈ నెల 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరో మౌళి తనుజ్.



నేను రైటర్, డైరెక్టర్ అవుదామనే ఇండస్ట్రీకి వచ్చాను. చదువుకునే రోజుల్లో ఎడిటింగ్ నేర్చుకున్నా. బీటెక్ చదువుతూనే షార్ట్ ఫిలింస్ చేసేవాళ్లం. ఆ తర్వాత సోషల్ మీడియా కంటెంట్ చేస్తూ మా షార్ట్ ఫిలింస్ ను ప్రమోట్ చేసుకున్నాం. ఈ ప్రాసెస్‌లో స్క్రిప్ట్ మీద అవగాహన తెచ్చుకున్నాను. ఇండస్ట్రీకి వచ్చాక నటుడిగా అవకాశం వచ్చింది. అలా "90S మిడిల్ క్లాస్ బయోపిక్"తో మీ అందరిలో గుర్తింపు తెచ్చుకున్నా.

"లిటిల్ హార్ట్స్" కథ విన్నప్పుడే ఇది థియేట్రికల్‌గా బాగుంటుందని నిర్ణయించుకున్నాం. ఈటీవీ విన్ వాళ్లు కూడా మా నిర్ణయాన్ని సపోర్ట్ చేశారు. వంశీ నందిపాటి, బన్నీ వాస్ గారు జాయిన్ కావడంతో మా మూవీకి గ్రాండ్ రిలీజ్ దొరికింది. ఇప్పుడు మా ప్రయత్నమంతా థియేటర్స్ కు ప్రేక్షకుల్ని రప్పించాలి. మా ప్రమోషనల్ కంటెంట్ తో "లిటిల్ హార్ట్స్" బాగుంటుందనే అభిప్రాయం ప్రేక్షకుల్లో కలిగింది. ఈ బ్యాచ్ మనల్ని థియేటర్స్ లో నవ్విస్తారు అనే నమ్మకం ప్రేక్షకుల్లో కలుగుతోంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం.

ప్రమోషనల్ యాక్టివిటీస్ కోసం స్క్రిప్ట్ సైడ్ నేనే వర్క్ చేశా. కొత్తగా ఉండేలా ప్లాన్ చేశా. మనం సినిమాలో అయినా, సోషల్ మీడియాలో అయినా కంటెంట్ తో క్రెడిబిలిటీ సంపాదించుకుంటే ప్రేక్షకుల్లో మనపై నమ్మకం ఏర్పడుతుంది. ఆ ప్రయత్నం చేస్తున్నాం. ఆరేళ్ల నుంచి అరవై ఏళ్ల వరకు అన్ని ఏజ్ గ్రూప్ ఆడియెన్స్ ను ఆకట్టుకునేలా "లిటిల్ హార్ట్స్" ఉంటుంది. ఒక్క యూత్ కోసమే చేసిన సినిమా కాదు. థియేటర్స్ లో సినిమా సస్టెయిన్ అవ్వాలంటే యూత్ తో పాటు మిగతా అందరు ఆడియెన్స్ కు కనెక్ట్ అయ్యేలా ఉండాలి. "లిటిల్ హార్ట్స్"లో అలాంటి కంటెంట్ ఉంది.

## అక్టోబర్ 2న 'ది గేమ్: యు నెవర్ ప్లే అలోన్'

శ్రద్ధా శ్రీనాథ్ లీడ్ రోల్ లో నెట్‌ఫ్లిక్స్, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ కలసి చేస్తున్న న్యూ థ్రిల్లర్ "ది గేమ్: యూ నెవర్ ప్లే అలోన్" అక్టోబర్ 2న నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది. బ్లాక్ వారంట్ తర్వాత నెట్‌ఫ్లిక్స్, అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ కలయికలో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ని రాజేష్ ఎం. సెల్వా డైరెక్ట్ చేస్తున్నారు.




లీడ్ రోల్‌లో శ్రద్ధా శ్రీనాథ్ నటిస్తుండగా, సంతోష్ ప్రతాప్, చందినీ, శ్యామ హరిని, బాల హసన్, సుబాష్ సెల్వం, వివియా సంతోష్, ధీరజ్, హెమా ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. స్ట్రాంగ్ స్టోరీటెల్లింగ్‌తో పాటు టైమ్‌లి థీమ్స్‌ని మిక్స్ చేస్తూ ఆడియన్స్ కి డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది

నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనికా షెర్గిల్ మాట్లాడుతూ.. "ది గేమ్ మా ఈ ఏడాది ఫస్ట్ తమిళ సిరీస్. సరి కొత్త స్టోరీని తీసుకొస్తున్నాం. ఒక ఫీమేల్ గేమ్ డెవలపర్‌పై జరిగే కోఆర్డినేటెడ్ అటాక్ వెనక వాళ్లను ట్రాక్ చేసే ఆమె జర్నీని ఈ థ్రిల్లర్ గా ప్రజెంట్ చేస్తునాం. అప్లాజ్ తో మా కలయికలో ఇప్పటికే బ్లాక్ వారంట్ వచ్చింది. ఇప్పుడు ఈ సిరీస్ కూడా చాలా రెలివెంట్‌గా ఉంటుంది. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎండీ సమీర్ నాయర్ మాట్లాడుతూ.. "ది గేమ్ అనేది డిజిటల్ యుగం రియాలి టీలను చూపించే టైమ్‌లి స్టోరీ. రాజేష్ సెల్వా స్టైల్‌తో స్ట్రాంగ్ స్టోరీటెల్లింగ్ తో ఆడియన్స్‌కి చాలా కనెక్ట్ అవుతుంది.

## 'ఘాటి' యాక్షన్ రైడ్ రిలీజ్ గ్లింప్స్



క్వీన్ అనుష్క శెట్టి, విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా' ఘాటి' మరికొన్ని గంటల్లో తెరపైకి రానుంది. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించిన ఈ చిత్రాన్ని యు.వి. క్రియేషన్స్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా ప్రతి ప్రమోషనల్ కంటెంట్ అంచనాలని పెంచింది. విడుదలకు ఒక రోజు ముందు రెబెల్ స్టార్ ప్రభాస్ ఘాటీ రిలీజ్ గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. అనుష్క శెట్టి శీలావతి పాత్రలో అదరగొట్టారు. ఘాటీ సమాజం ఎదురుకుంటున్న పరిస్థితులకు ఎదురుతిరి ఆమె చేసిన పోరాటం గూజ్బంప్స్ తెప్పించింది. దర్శకుడు క్రిష్ ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ఇంటెన్స్, ఎమో షన్ రెండింటిని అద్భుతంగా బ్యాలెన్స్ చేసి అడ్రినలిన్ రష్ ఇచ్చేలా తీర్చి దిద్దారు. విద్యాసాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ నెక్స్ట్ లెవల్‌లో వుంది. రామ్ కృష్ణ డిజైన్ చేసిన యాక్షన్ సీక్వెన్సులు రియలిస్టిక్‌గా అదిరిపోయాయి. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ కూడా ఘాట్ల, రివల్యూషన్ గ్రాండియర్ రెండింటినీ అద్భుతంగా చూపించింది. అనుష్క పెర్ఫార్మెన్స్ ప్రతి ఫ్రేమ్‌లో అద్భుతంగా వుంది. ఇంటెన్స్, రిజిలియన్స్‌తో కూడిన ఆమె నటనలో ఒక్క డైలాగ్‌తోనే గ్లింప్స్ ఇంపాక్ట్ వచ్చేసింది. విక్రమ్ ప్రభు కూడా ఇంటెన్స్ క్యారెక్టర్‌లో ఆకట్టుకున్నారు. తోట తరణి ఆర్ట్ డైరెక్షన్, సాయి మాధవ్ బుర్ర డైలాగ్స్, ఎడిటర్స్ చాణక్య రెడ్డి తూరుపు వెంకట్ ఎన్. స్వామి వర్క్ కూడా హైలైట్‌గా నిలిచింది. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్,యు.వి. క్రియేషన్స్ హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో తెరకెక్కిన ఘాటీ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. థియేటర్స్‌లో రేపట్నుంచే ఈ ఇంటెన్స్ యాక్షన్ రైడ్‌కు గెట్ రెడీ.

## బాక్సాఫీస్ యొక్క నిజమైన 'ఓజీ' తిరిగి వచ్చాడు

ఇంకా ట్రైలర్ కూడా విడుదల కాకముందే, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నూతన చిత్రం 'ఓజీ' ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తూ, తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రీమియర్ ప్రీ-సేల్స్‌లో 1 మిలియన్ డాలర్లను రాబట్టి, ఈ సంచలనాత్మక ఘనతను అత్యంత వేగంగా సాధించిన



చిత్రంగా నిలిచింది. పవన్ కళ్యాణ్ స్టార్ డమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తన అసాధారణ క్రేజ్‌తో ఎన్నో రికార్డు లను ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు 'ఓజీ' తుఫానుతో మరోసారి బాక్సాఫీస్ లెక్కలు సరి చేస్తున్నారు. అభిమానులతో పాటు, ట్రేడ్ వర్గాలు సైతం పవన్ కళ్యాణ్ సృష్టిస్తున్న సరికొత్త రికార్డుల పట్ల ఆసక్తిగా ఉన్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు మూడు వారాల ముందే.. ఓజీగా ఆయన బాక్సాఫీస్‌ను శాసిస్తున్నారు.

## 'ఆంధ్రా కింగ్ తాలూకా' సెకండ్ సింగిల్

ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్, యూనిక్ ఎంటర్‌టైనర్ ఆంధ్రా కింగ్ తాలూక. మహేష్ బాబు పి దర్శకత్వంలో, ప్రముఖ బ్యానర్ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. మేకర్స్ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు.



అద్భుతమైన టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ విడుదలైనప్పటి నుంచి ఈ చిత్రం హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్ పోతినేని స్వయంగా రాసిన, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ పాడిన ఫస్ట్ సింగిల్ వైరల్ అయ్యింది. ప్రస్తుతం మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉంది. ఇప్పుడు, సెకెండ్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. వివేక్ మెర్విన్ సంగీతం అందించిన ఫన్నీ నంబర్ పప్పీ షేమ్ ఆగస్టు 8న విడుదల కానుంది. పోస్టర్‌లో రామ్ ఎనర్జిటిక్‌గా కనిపించారు. భారీగా జనం వున్న థియేటర్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షో జరుపుకుంటున్నట్లు ప్రజెంట్ చేయడం ఆసక్తికరంగా వుంది. ఆంధ్రా కింగ్ తాలూకా లో రామ్ డై-హార్డ్ సినిమా ఫ్యాన్ గా అలరించబోతున్నారు, ఇది ఒక అభిమాని బియోపిక్‌గా ఉండబోతోంది. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే నటించగా, ఉపేంద్ర సూపర్ స్టార్ పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ కూడా కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.

## K-ర్యాంప్ నుంచి మ్యాజికల్ లవ్ మెలోడీ సాంగ్

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "K-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి



పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. "K-ర్యాంప్" సినిమా నుంచి మ్యాజికల్ లవ్ సాంగ్ 'కలలే కలలే' రిలీజ్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 9న ఈ లిరికల్ సాంగ్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పాట అనౌన్స్ మెంట్ సందర్భంగా హీరో కిరణ్ అబ్బవరం స్పందిస్తూ - 'లవ్‌లో ఉన్నవాళ్లు ఫీల్ అవ్వండి, లేని వాళ్లు ఊహించుకోండి, మ్యాజికల్ మెలోడీ వస్తోంది..' అంటూ ట్వీట్ చేశారు.

## 'మదరాసి' క్రేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్- శివకార్తికేయన్

శివకార్తికేయన్ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మదరాసి'. ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక వెంచర్ ఇప్పటికే టీజర్, ట్రైలర్, రెండు చార్ట్‌బస్టర్ సింగిల్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం సెప్టెంబర్ 5న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో శివకార్తికేయన్ సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఫస్ట్ టైం ఎ.ఆర్. మురుగదాస్ తో వర్క్ చేయడం ఎలా అనిపిం చింది ?**

మెగాస్టార్ చిరంజీవి గారు, సూపర్ స్టార్ మహేష్ బాబు గారు లాంటి పెద్ద స్టార్స్ ని డైరెక్ట్ చేసిన డైరెక్టర్ మురుగదాస్ గారు. చాలా కూల్ గా ఉంటారు. చాలా క్లారిటీ ఉంటుంది. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమా షూటింగ్ అంతా చాలా పాజిటివ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చింది. ఆయనతో కలిసి వర్క్ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. సాలిడ్ ఫిల్మ్ ఇచ్చారు.



**ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ పాత్ర ఎలా వుంటుంది?**

ఈ సినిమాలో లవ్, యాక్షన్ రెండు పిల్లర్స్. అందులో లవ్ పోర్షన్ అద్భుతంగా రావడానికి కారణం రుక్మిణి. ఈ సినిమాలో తన పాత్ర చాలా కీలకం. కథకి ఎమోషన్ యాడ్ చేసే రోల్ అది. తన పెర్ఫార్మెన్స్ సినిమాకి బిగ్ ఎసెట్.

**మదరాసి సినిమా ఎలా ఉండబోతోంది?**

మదరాసి కథ చాలా కొత్తగా వుంటుంది. హై వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ ఉన్నాయి. ఎమోషన్, యాక్షన్, కాన్వాస్ పరంగా బిగ్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది.

ఈ సినిమాలో యాక్షన్ బ్లాక్స్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేస్తాయి. యాక్షన్ లో మ్యాడ్ నెస్ వుంటుంది. అది ఆడియన్స్ కి చాలా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. బిగ్ స్క్రీన్ పై సినిమా సెలబ్రేట్ చేసుకునేలా వుంటుంది.

## యాక్షన్ థ్రిల్లర్ 'టన్నెల్' ట్రైలర్ విడుదల

అథర్వా మురళీ క్రైమ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్నాడ బ్లాక్ బస్టర్ పక్కా అన్నట్టే. ప్రస్తుతం అథర్వా యాక్షన్-ప్యాక్డ్ థ్రిల్లర్ జానర్‌లో 'టన్నెల్' అనే మూవీని చేశారు. రవీంద్ర మాధవ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కథానాయికగా నటించారు. అశ్విన్ కాకుమాను విలన్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 12న థియేటర్లలోకి రానుంది. ఈ మూవీని తెలుగులోకి ఎ.రాజు నాయక్ లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా విడుదల చేస్తున్నారు. తాజాగా ట్రైలర్ విడుదల



చేసి అంచనాలు పెంచేశారు. 'యూనిఫామ్ వేసుకున్న తరు వాత అందరూ ఫ్యామిలీనే' అని ట్రైలర్ లో హీరో చెప్పిన డైలాగ్ చూస్తే టన్నెల్ సినిమా ఎలా ఉంటుందో అర్థం అవుతుంది. ఇక ఇందులో సస్పెన్స్ థ్రిల్లర్ యాక్షన్ కి ఎంత ఇంపార్టెన్స్ ఉందో లవ్ ట్రాక్‌కి కూడా అంతే ప్రాధా న్యం ఉందని తెలుస్తోంది. లావణ్య త్రిపాఠి, అధర్వ కాంబో అందరినీ అలరించేలా ఉంది. గ్రిప్పింగ్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లతో ట్రైలర్‌ను కట్ చేశారు.






PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044